# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

LGTV

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

**విలేకరులు కావలెను**

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.

ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094



ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,168 | పేజీలు -12 | శుక్రవారం - 17 - ఏప్రిల్ - 2026 | వెల రూ.2/-


## కీలక వాణిజ్య చర్చలకు ముందు, అమెరికా ప్రతినిధితో భారత రాయబారి భేటీ



- ఇండియా హౌస్‌లో జేమీసన్ గ్రీర్‌తో వినయ్ మోహన్ క్వాత్రా సమావేశం
- సమావేశంలో పాల్గొన్న అమెరికా జాతీయ భద్రతా మాజీ సలహాదారు
- ట్రేడ్ డీల్ కోసం వచ్చే వారం అమెరికా వెళ్లనున్న భారత బృందం



## డీలిమిటేషన్ లో తెలంగాణకు అన్యాయం జరగకుండా చూడాలి

- రాష్ట్ర ప్రయోజనాల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు
- దక్షిణాది రాష్ట్రాలను డీలిమిటేషన్ పేరుతో శిక్షించడం సరికాదు
- తెలంగాణ గొంతు నొక్కే ప్రయత్నం చేస్తే ప్రజలు రోడ్లపైకి వస్తారు: కవిత

హైదరాబాద్: తెలంగాణ ప్రాతినిధ్యాన్ని దెబ్బతీసేలా కేంద్రం అడుగులు వేస్తే చూస్తూ ఊరుకోబోమని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు

# మండుతున్న ఎండలు..

## తెలంగాణలో పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్

- ఏప్రిల్ నుంచి జూన్ వరకు ఎండ ప్రచండమే... వడగాలులతో జాగ్రత్త..
- ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 1.5 నుంచి 4.5 డిగ్రీలు పెరిగే అవకాశం
- ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, ఖమ్మంలో మరో వారంపాటు జాగ్రత్తగా ఉండాలి
- వృద్ధులు, వ్యవసాయ, శానిటరీ, నిర్మాణ రంగ కార్మికులూ అప్రమత్తంగా ఉండాలి
- చలివేంద్రాలను ప్రోత్సహించండి... పీహెచ్‌సీల్లో ప్రాథమిక చికిత్స కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉంచండి
- జిల్లాల కలెక్టర్లకు సర్క్యూలర్ పంపిన విపత్తుల నిర్వహణ శాఖ




హైదరాబాద్: రోజురోజుకూ పెరుగుతున్న ఎండల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం సూచించింది. ఈ వేసవి గతం కంటే భిన్నంగా ఉండే అవకాశం ఉందని, భారీ స్థాయిలో ఉష్ణోగ్రతలు పెరగొచ్చని, ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ చర్యలు తీసుకోవాలని జిల్లాల కలెక్టర్లను కోరింది. ఈ మేరకు రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.దానకిశోర్ అన్ని జిల్లాల కలెక్టర్లకు సర్క్యులర్ పంపారు. ఏప్రిల్ నుంచి జూన్ వరకు రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు పెరుగుతాయని, మిగతా..2లో



## రాష్ట్రంలో 56.36 శాతంతో బీసీలదే అగ్రస్థానం

- తెలంగాణ కుల సర్వే అధికారిక గణంకాలను విడుదల చేసిన ప్రభుత్వం
- తెలంగాణలో టాప్ 3 కులాలు ఇవే... నివేదిక విడుదల చేసిన ప్రభుత్వం
- జనాభా పరంగా మాదిగ, షేక్ ముస్లిం, ముదిరాజ్ తొలి మూడు స్థానాల్లో
- ఓసీల్లో రెడ్డి, ఎస్టీల్లో లంబాడీల జనాభా అత్యధికం

తెలంగాణ: తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ, కుల సర్వేకు సంబంధించిన మిగతా..2లో

## మహిళా బిల్లుతో దేశ రాజకీయాల దిశ, దశ మారతాయి

### లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం

- బిల్లుపై మూజువాణి ఓటింగ్‌ను వ్యతిరేకించి డివిజన్‌కు పట్టుబట్టిన విపక్షాలు
- ఓటింగ్‌లో బిల్లుకు అనుకూలంగా 251, వ్యతిరేకంగా 185 ఓట్లు
- బిల్లును రాజకీయ కోణంలో చూడవద్దని పార్టీలకు ప్రధాని విజ్ఞప్తి



ఢిల్లీ: మహిళా రిజర్వేషన్ బిల్లు దేశ రాజకీయాల దిశ, దశను మార్చేస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. దేశ జనాభాలో సగభాగమైన మహిళలు నిర్ణయాధికార ప్రక్రియలో పాలుపంచుకోవడం ద్వారా దేశానికి కొత్త దిశానిర్దేశం మిగతా..2లో



## తిరుమల శ్రీవారి దర్శనానికి 8 గంటల సమయం

- తిరుమల కొండపై ఓ మోస్తరు రద్దీ
- భక్తులతో నిండిన 18 కంపార్ట్‌మెంట్లు
- శ్రీవారిని దర్శించుకున్న 77,077 మంది భక్తులు
- హుండీ ద్వారా రూ.3.47 కోట్ల ఆదాయం



## ప్రపంచ శాంతికి ఎదురయ్యే సవాళ్ల పరిష్కారానికి కృషి చేయాలి

ప్రధాని మోదీ పిలుపు

- అంతర్జాతీయ సంస్థలకు ప్రధాని మోదీ సూచన
- పశ్చిమాసియా, ఉక్రెయిన్‌లలో సుస్థిర, సుదీర్ఘ శాంతి కొనసాగాలన్న మోదీ
- ఆస్ట్రియా ఛాన్సెలర్‌తో కలిసి ప్రెస్ మీట్‌లో పాల్గొన్న మోదీ

## మహిళా బిల్లుపై పార్లమెంట్ లో చర్చ..

### అమిత్ షా, అఖిలేశ్ ల మధ్య మాటల యుద్ధం

- 'ఉప-కోటా ' కోసం అఖిలేశ్ డిమాండ్.. కుదరదని తేల్చిచెప్పిన అమిత్ షా
- ఓబీసీ, ముస్లిం మహిళలకు సబ్-కోటా ఇవ్వాలని అఖిలేశ్ డిమాండ్
- మత ప్రాతిపదికన రిజర్వేషన్లు కుదరవన్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా

ఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ బిల్లుపై (నారీ శక్తి వందన్ అధినియం) పార్లమెంటులో వాడివేడి చర్చ జరిగింది. ఈ బిల్లులో ఓబీసీ, ముస్లిం మహిళలకు ప్రత్యేక కోటా కల్పించాలన్న డిమాండ్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా, సమాజ్‌వాదీ పార్టీ నేత అఖిలేశ్ యాదవ్ మధ్య తీవ్ర వాదోపవాదాలు చోటుచేసుకున్నాయి. ఈ చర్చలో అఖిలేశ్ యాదవ్ మాట్లాడుతూ.. మహిళలకు మిగతా..2లో



# నారీశక్తి అనేది నినాదం కాదు మన నాగరికతకు బలం

## నారీ శక్తి చట్టం చరిత్రాత్మకం: డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

- మహిళా రిజర్వేషన్ బిల్లు చరిత్రాత్మక ముందడుగు అని కొనియాడిన పవన్
- మహిళా సాధికారతకు జనసేన పార్టీ కట్టుబడి ఉందని స్పష్టీకరణ
- వివిధ రంగాల్లో రాణిస్తున్న భారత మహిళల విజయాలను ప్రస్తావించిన పవన్
- రాజ్యాంగ రూపకల్పనలో మహిళల పాత్రను గుర్తు చేసుకున్న జనసేనాని



అమరావతి: ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో తీసుకువచ్చిన 'నారీ శక్తి వందన్ అధినియం సవరణ బిల్లు' ఒక చరిత్రాత్మక ముందడుగు అని ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించడం ద్వారా పాలనలో వారికి సముచిత స్థానం దక్కుతుందని ఆయన ఒక ప్రకటనలో మిగతా..2లో




## కాకినాడ సెజ్‌కు మరో భారీ పరిశ్రమ.. రూ.700 కోట్ల పెట్టుబడితో ప్లాంట్

- రూ.700 కోట్ల పెట్టుబడితో చెన్నై చెన్నైకి చెందిన గ్రీన్ కోక్ ఎనర్జీ ప్లాంట్
- ప్రత్యక్షంగా, పరోక్షంగా 2000 మందికి ఉపాధి అవకాశం
- స్టీల్ ఉత్పత్తిలో వాడే మెటలర్జికల్ కోక్‌ను తయారు చేయనున్న కంపెనీ

అమరావతి: ఏపీలో పారిశ్రామిక పెట్టుబడుల ఆకర్షణకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు సత్ఫలితాలనిస్తున్నాయి.



## రాష్ట్రానికి కంపెనీలు వస్తుంటే తరిమేస్తామనడం రాక్షస మనస్తత్వం

- ఇదేం రాక్షస మనస్తత్వం?: జగన్‌పై మంత్రి లోకేశ్ ఫైర్
- వైసీపీ, జగన్‌పై మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో విమర్శలు
- మత్స్యకారుల పిల్లలకు వెయ్యికి పైగా ఉద్యోగాలు వస్తుంటే అడ్డుకుంటారా అని ప్రశ్న
- తల్లిని, చెల్లిని గెంటేశారంటూ పరోక్షంగా ఘాటు వ్యాఖ్యలు

అమరావతి: రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్, ప్రతిపక్ష వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డిని ఉద్దేశిస్తూ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. మిగతా..2లో

## ఆధిపత్యం కోసం చూస్తే క్షిపణితో దాడి చేస్తాం

### అమెరికాకు ఇరాన్ హెచ్చరిక



- హర్మూజ్ జలసంధిపై ఆధిపత్యం కోసం అమెరికా ప్రయత్నిస్తోందన్న ఇరాన్
- మేం క్షిపణి దాడి చేస్తే అమెరికా నౌకలు ధ్వంసమవుతాయని హెచ్చరిక
- మేం దాడి చేస్తే అమెరికా బలగాల ప్రాణాలు కూడా పోవచ్చని వ్యాఖ్య

## అమెరికా స్థావరాలపై ఇరాన్ నిఘా.. సాయం చేసిన చైనా శాటిలైట్!



- గతేడాది రహస్యంగా శాటిలైట్‌ను సమకూర్చుకున్న ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్
- సౌదీ, జోర్డాన్, ఇరాక్‌లోని యూఎస్ బేస్‌ల కదలికలను ట్రాక్ చేసిన వైనం
- చైనా ప్రభుత్వ అనుమతితోనే ఇది జరిగిందంటున్న నిపుణులు

# నగర పరిశుభ్రతపై కమిషనర్ దృష్టి -- డివిజన్లలో పారిశుద్ధ్య కార్యక్రమాల తనిఖీ.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 16. (లోకల్ గైడ్)నల్గొండ నగరపాలక సంస్థ కమిషనర్ పారిశుధ్య కార్యక్రమాల పరిశీలనలో భాగంగా నగరంలోని 04వ, 05వ , 21వ డివిజన్లలో పర్యటించారు.ఈ సందర్భంగా ఆయా డివిజన్లలో జరుగుతున్న ఇంటింటి చెత్త సేకరణ కార్యక్రమం, వార్డులలో స్వీపింగ్ పనులు మరియు డ్రైన్లలో సిల్ట్ తొలగింపు పనులను సమగ్రంగా పరిశీలించారు. ప్రతి ఇంటి నుండి తప్పనిసరిగా చెత్త సేకరణ జరిగేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు. అలాగే, ప్రజలు తడి చెత్త , పొడి చెత్త ను వేర్వేరుగా ఇవ్వడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని సూచించారు. ఇందుకు సంబంధించి ప్రజల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. నగర పరిశుభ్రతను మెరుగుపర్చడానికి ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని, చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని కమిషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జి. శ్రీనివాస్ ,ప్రదీప్ రెడ్డి సంబంధిత శానిటరీ జవాన్లు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.



# నోయిడా కార్మికుల పోరాటాలకు మద్దతు.

మీకేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నిరసన--సీఐటీయూ.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 16. ( లోకల్ గైడ్).నోయిడా, గ్రేటర్ నోయిడా, గురుగ్రామ్ మొత్తం జాతీయ రాజధాని ప్రాంతం (ఎన్సీఆర్)లో కార్మికులు చేస్తున్న పోరాటాలపై ఉత్తరప్రదేశ్ మరియు హర్యానాలోని బిజెపి ప్రభుత్వాలు క్రూరంగా అణిచివేయడాన్ని సిఐటియు తీవ్రంగా ఖండిస్తోందని ఆ సంఘం జిల్లా కార్యదర్శి ఎండి సలీం అన్నారు.గురువారం సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నోయిడా కార్మికుల పోరాటానికి మద్దతుగా కేంద్ర ప్రభుత్వ, గుజరాత్, హర్యానా రాష్ట్రాల బిజెపి ప్రభుత్వ కార్పోరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా నల్లగొండ పట్టణం ఇక్బాల్ మీనార్ వలస కార్మికుల అడ్డా దగ్గర సిఐటియు పట్టణ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ నోయిడాలో ప్రాంతంలో పనిచేస్తున్న కార్మికులు రోజుకు 10 నుండి 13 గంటలు పనిచేస్తే కేవలం రూ. 10,000/-ల నుండి రూ.12,000/-లు మాత్రమే చెల్లిస్తున్నారని, డబుల్ ఓటి ఇవ్వడం లేదని, ఈఎస్ఐ, పిఎఫ్, బోనస్ మరియు ఉద్యోగ భద్రత వంటి సౌకర్యాలు పరిశ్రమల యాజమాన్యాలు కల్పించకపోవడంతో కార్మికులు రూ.26,000/-ల కనీస వేతనం, 8 గంటల పని విధానం, ఓటి, కాంట్రాక్ట్ కార్మికులను క్రమబద్ధీకరణ చేయాలని నోయిడాలోని 50 వేల మంది కార్మికులు న్యాయంగా పోరాటం చేస్తున్నారని అన్నారు. కానీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి, వారి హక్కులను కాపాడాల్సిన ప్రభుత్వాలు కార్మికుల పోరాటాన్ని అణిచివేస్తూ 400 మందికి పైగా కార్మికులను అరెస్ట్ చేశారని ఆరోపించారు. అనేకమంది సిఐటియు నాయకులను అక్రమంగా నిర్బంధించారని, మహిళా కార్మికులపై భౌతిక దాడులు జరిపారని అన్నారు. ప్రభుత్వం కార్పొరేట్ ప్రయోజనాలను కాపాడటానికి పోలీసు, ప్రభుత్వ యంత్రాంగాన్ని ఉపయోగించి కార్మికుల పోరాటాన్ని దుర్మార్గంగా అణిచివేస్తుందని విమర్శించారు.పెరుగుతున్న దాడులు, అణచివేతకు నిరసనగా సమ్మెలో ఉన్న కార్మికులకు అండగా సిఐటియు దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. ఏప్రిల్ ఒకటి నుండి కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దుచేసి తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ ల ప్రభావమే ఈ నిర్బంధమని అన్నారు. వెంటనే నాలుగు లేబర్ కోడ్ లను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దండంపల్లి సత్తయ్య జిల్లా సహాయ కార్యదర్శి అవుట రవీందర్ కాంట్రాక్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి బాణాల పరిపూర్ణాచారి అల్తాఫ్ మిథిలేష్ లతీఫ్ దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# జగిని టెక్స్ టైల్స్, జగిని దంత వైద్యశాల సంయుక్త గా " చలివేంద్రం " ఏర్పాటు





నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 16. (లోకల్ గైడ్). 12 వ బె టాలియన్ అన్నెపర్తి ప్రాంగణం నందు వేసవి కాలం సందర్బంగా పాదాచా రుల దప్పిక తీర్చటానికి జగిని టెక్స్ టైల్స్ మరియు జగిని దంత వైద్య శాల వారిచే చలివేంద్రం ఏర్పాటు చే సారు.గత పదకొండు సంవత్స రాలనుండి ఇక్కడ చలివేంద్రం పెట్ట నైనది ప్రతీ ఒకరు వినియోగించు కోవాలని బె టాలియన్ కమాండెంట్ వీరయ్య తెలిపారు జగిని వెంకన్న మాట్లాడుతూ ప్రతి సంవత్సరము లాగే ఈ సమ్మర్ కూడా చలివేంద్రం లు ఏర్పాటు చేయటం మాకు చాలా సంతృప్తి, ఆనందదాయకం అని తెలిపారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ జగిని ఆదిత్య, జగిని వెంకన్న, కమండెంట్ వీరయ్య, అడిషనల్ నాగేశ్వర్రావు డి ఎస్ పి లు, సి . ఐ .లు, ఎస్ ఐ లు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీ గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో జన జాగరణ పోస్టర్ ఆవిష్కరణ



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) ఏప్రిల్ 16:సిద్దిపేట జిల్లాలో మాస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి ప్రభురాజ్ ఆధ్వర్యంలో గంగపుత్ర సంఘం మరియు వివిధ కుల సంఘాల సభ్యులు కలిసి మన ఆలోచన సాధన సమితి (బీసీ) ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా బీసీ సంఘాల నాయకులు చిన్నకోడూరు మండల కేంద్రంలో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్లో ఈ నెల 19న జరగనున్న బీసీ జన జాగరణ జాతరకు సంబంధించిన ఆహ్వాన పత్రిక, గోడపత్రికలను విడుదల చేశారు.ఈ కార్యక్రమానికి మన ఆలోచన సాధన సమితి అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు మార్గదర్శకత్వంలో వివిధ బీసీ సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు. చిన్నకోడూరు మండలం నుండి అన్ని బీసీ కులాల ప్రజలు పెద్ద ఎత్తున జాతరలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.గంగపుత్ర సంఘం అధ్యక్షుడు గుడిసె లక్ష్మయ్య మాట్లాడుతూ, జాతరను విజయవంతం చేసేందుకు భారీగా పాల్గొంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంపరి కనకయ్య, గుండు వెంకటేష్, బత్తిని గణేష్, చెరుకు నారాయణ, శ్రీనివాస్, రమేష్, స్వామి తదితర బీసీ బహుజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# చిన్నపిల్లల అభివృద్ధికి సరైన పోషకాహారం కీలకం

జిల్లా సంక్షేమ అధికారి కె.వి.కృష్ణవేణి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 16. (లోకల్ గైడ్). చిన్నపిల్లల అభివృద్ధికి సరైన పోషకాహారం కీలకమని జిల్లా సంక్షేమ అధికారి కె.వి.కృష్ణవేణి తెలిపారు. '8వ పోషణ పక్వాడ' కార్యక్రమాన్ని చర్లపల్లి సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. ఈ నెల 9 నుంచి 23 వరకు జరిగే ఈ కార్యక్రమంలో తల్లి-శిశు పోషణ, ఆరోగ్య అవగాహనపై కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారూ.మాట, కదలికలు, స్పందన ప్రతి పిల్లలో వయస్సు ప్రకారం గమనిస్తూ వాటిని అభివృద్ధి చేయాలన్నారు. ఆరు నెలలలో చిన్నారులు చిరునవ్వు, తిరగడం, సంవత్సరం లోపు పిల్లలు నడవడానికి ప్రయత్నం చేయడం, రెండు సంవత్సరాలలో వాళ్ళు చిన్న చిన్న మాటలు మాట్లాడటం ఎప్పటికప్పుడు వెంటనే గుర్తించాలన్నారు. ఈ లక్షణాలు లేకపోతే వెంటనే తల్లిదండ్రులకు తెలియజేసి ఆ దిశగా ప్రయత్నాలు చేయాలన్నారు.తల్లిదండ్రులకు పిల్లలతో ఎక్కువగా మాట్లాడడం,ఆటలు ఆడించడాం, ప్రేమగా చూసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. టీవీ / మొబైల్ ఎక్కువగా చూపించకుండా ఆటలు వాడేలా అక్షరాలు గుర్తుపట్టేలా వారికి నేర్పించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ సిడిపిఓ తూముల నిర్మల సూపర్వైజర్ పార్వతి అంగన్వాడీ టీచర్లు చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ఈ నెల 18న జాబ్ మేళా నిర్వహణ ....

# జిల్లా ఉపాధి అధికారిణి

ఖమ్మం, ఏప్రిల్ -16:లోకల్ గైడ్ :ఖమ్మం జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగం ఖమ్మం కేర్ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీలో ఉద్యోగాలు కల్పించుటకు ఏప్రిల్ 18న (శనివారం) ఉదయం 10 గంటలకు ఖమ్మం మోడల్ కెరీర్ సెంటర్ ( ప్రభుత్వ ఐటిఐ., టేకులపల్లి, ఖమ్మం) నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.బ్రాంచ్ మేనేజర్, సేల్స్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగాలకి డిగ్రీ అర్హత గల వారు అర్హులని, ఎంపికైన వారికి వేతనం 15 వేల నుండి 50 వేల వరకు ఉంటుందని తెలిపారు.మొత్తం 20 ఉద్యోగ ఖాళీల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, ఇట్టి ఉద్యోగ ఖాళీలు ఖమ్మం, కొత్తగూడెం ప్రాంతాల్లో ఉంటాయని, ఆసక్తి, అర్హత గల 20 నుండి 40 సంవత్సరాల వయస్సు గల నిరుద్యోగ యువతీ, యువకులు తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని, మరిన్ని వివరాలకు హెచ్ఆర్ నవీన్ కుమార్ సెల్ నెంబర్ 9848182135 నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సామాజిక ఆర్థిక వ్యవసాయ వ్యాస సంపుటి ఆవిష్కరణ!

ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి......వెల్లడి



ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్16(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ సుబేదారిలో ఉన్న కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జర్నలిజం విభాగంలో ఒప్పంద అధ్యాపకుడిగా పనిచేస్తున్న డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి రచించిన సామాజిక, ఆర్థిక, వ్యవసాయ అంశాలపై వ్యాస సంపుటి ఆవిష్కరించబడింది. ఈ గ్రంథాన్ని కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కర్నాటి ప్రతాపరెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆచార్య ప్రతాపరెడ్డి అధ్యాపకులు పరిశోధన, రచనా రంగాలలో చురుకుగా ఉండాలని సూచించారు. విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఈ గ్రంథం సమాజ చైతన్యానికి ఉపయోగకరమని పేర్కొన్నారు.ఓఎస్డీ ఆచార్య వెంకటరామిరెడ్డి, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ రెహమాన్ తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. రచయిత డాక్టర్ ఆదిరెడ్డి ఈ వ్యాసాల ద్వారా సమకాలీన సమస్యలపై అవగాహన కల్పించడమే లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీధర్ కుమార్, డాక్టర్ ఆశీర్వాదం, డాక్టర్ సుచరిత, డాక్టర్ స్వర్ణలత, డాక్టర్ జితేందర్, హరికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలను పాటించండి

# రోడ్డు ప్రమాదలను ఆరికట్టండి

-ఖమ్మం టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ ఉదయ్ కుమార్




ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్,ఏప్రిల్ 16 : రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని, అవగాహనతో ప్రమాదాలకు అడ్డుకట్ట వేయొచ్చని ఖమ్మం టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ ఉదయ్ కుమార్ అన్నారు. ఖమ్మం జిల్లా కారేపల్లి మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో గురువారం అరైవ్- అలైవ్ రోడ్‌సేఫ్టీ అవగాహన కార్యక్రమాన్ని స్థానిక ఎస్ఐ బైరు గోపితో కలిసి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాలకు గురై ఎన్నో కుటుంబాలు మనోవేదనకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో ప్రతి ఏట రోడ్డు ప్రమాదాలతో అనేకమంది దుర్మరణం చెందడం బాధాకరమన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు డిఫెన్సివ్ డ్రైవింగ్ తారకమంత్రమని, పరిసరాలను గమనిస్తూ డ్రైవింగ్ చేయడం వల్ల రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకే " అరైవ్- అలైవ్ " కార్యక్రమాన్ని ప్రభుత్వం గ్రామ స్థాయిలోకి తీసుకువెళ్తుందన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణను సామాజిక బాధ్యతగా తీసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ ఉల్లంఘనులపై కఠినంగా వ్యవహరించాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఈ కార్యక్రమ సందేశాన్ని ప్రతిఒక్కరూ ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. యువత సినిమాల్లో హీరోల్లాగా వాహనాలను నడుపవద్దని, వాహనాలను నడిపేటప్పుడు తమ భార్యపిల్లలు, తల్లిదండ్రులను గుర్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు. రోడ్డు ప్రమాదాలు అందరి కుటుంబాల్లోనూ విషాదాన్ని నింపాయని,ప్రతిఒక్కరూ విధిగా ట్రాఫిక్ రూల్స్‌ను పాటించాలని సూచించారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



మిడ్జిల్ ఏప్రిల్ 16:(లోకల్ గైడ్ ):మిడ్జిల్ మండలంలోని వేముల గ్రామానికి చెందిన ఉర్కొండ లక్ష్మయ్య (38) గ్రామ పంచాయతీ వాటర్ మాన్, అనారోగ్యంతో మృతి చెందాడు . మృతి పట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సంతాపం తెలిపి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.అనంతరం అంత్యక్రియలకు 11.500 రూపాయలు ఆర్థిక సహాయం మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారుఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కక్కునూరి రఘుపతి రెడ్డి మాజీ సర్పంచ్ మంద జంగయ్య ఉపసర్పంచ్ మమత జగదీశ్వర్ రెడ్డి సీనియర్ నాయకులు రాసమల్ల మైసయ్య మాజీ ఎంపీటీసీ రాస మల్ల చెన్నయ్య బండారి ప్రకాష్ గౌడ్ వార్డు సభ్యులు కావలి రవి యాట శివలీల ప్రేమ్ రాజ్ యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు రాసమల్ల వెంకటేష్ మదనపల్లి శ్రీకాంత్ కోడిగంటి ఆంజనేయులు లింగమూర్తి యాట ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ అవగాహన...

# కంటి పరీక్షలు నిర్వహణ

'అరైవ్ అలైవ్' కార్యక్రమం నాలుగో రోజు చర్యలు

గంగారం, బీహెచ్ఈఎల్ ప్రాంతాల్లో నియమాలపై దృష్టి

30 మంది డ్రైవర్లకు కంటి పరీక్షలు




సైబరాబాద్, ఏప్రిల్ 17(లోకల్ గైడ్):రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించేందుకు 'అరైవ్ అలైవ్' కార్యక్రమం నాలుగో రోజు భాగంగా ఆర్సీ పూరం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో గంగారం, బీహెచ్ఈఎల్ ప్రాంతాల్లో ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రైవర్లు తప్పనిసరిగా యూనిఫాం ధరించాలి, వాహనాల్లో సైడ్ వ్యూ అద్దాలు కలిగి ఉండాలి, డ్రైవింగ్‌కు సంబంధించిన చెల్లుబాటు అయ్యే పత్రాలు ఎల్లప్పుడూ వెంట ఉంచుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని వివరించారు.కార్యక్రమంలో భాగంగా సుమారు 30 మంది ఆటో డ్రైవర్లను గంగారం ప్రాంతంలోని వాసన్ ఐ కేర్ కేంద్రానికి తీసుకెళ్లి, వైద్య బృందం సమన్వయంతో కంటి పరీక్షలు నిర్వహించారు. డ్రైవర్ల ఆరోగ్య పరిరక్షణ కూడా రోడ్డు భద్రతలో కీలకమని అధికారులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమాన్ని ఆర్సీ పూరం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ పర్యవేక్షణలో నిర్వహించారు.

# సంక్షేమ, అభివృద్ధి పథకాలపై అవగాహనకు మండల స్థాయి సమావేశాలు

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకోవాలి

రోడ్డు ప్రమాదాల నివారణకు గ్రామాలలో రోడ్ సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేయాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్16(లోకల్ గైడ్ న్యూస్):వచ్చే ఏడాది నాటికి సంపూర్ణ క్షయ రహిత జిల్లాగా చేద్దాం.గ్రామాల్లో గంజాయి నియంత్రణకు చర్యలు చేపట్టి అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలి,హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ఎస్ఎంఆర్ ఫంక్షన్ హాలులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మండల స్థాయి సమావేశం- పాల్గొన్న జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడానికి గ్రామ, మండల స్థాయి సమావేశాలను నిర్వహిస్తున్నామని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



తెలిపారు.గురువారం ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ఎస్ఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన "ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా మండల స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో వైద్య ఆరోగ్య శాఖ పథకాలపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, మహిళలకు అందిస్తున్న సేవలపై జిల్లా సంక్షేమ అధికారి విశ్వజ వివరించారు. ఇతర శాఖల అధికారులు తమ తమ విభాగాలకు సంబంధించిన కార్యక్రమాలను వివరించారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు.రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతోందని, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నిర్మాణ దశల ప్రకారం ప్రతి వారం బిల్లులు సమయానికి చెల్లిస్తున్నామని చెప్పారు. ఎక్కడా బిల్లులు పెండింగ్ లేకుండా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు.ఎల్కతుర్తి మండలంలోని చింతలపల్లి, ఇందిరానగర్, గుంటూరుపల్లి గ్రామాలు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో 100% ప్రగతి సాధించాయని అభినందించారు. మిగతా గ్రామాలు కూడా అదే విధంగా ముందుకు సాగాలని సూచించారు.బ్యాంకు లింకేజీ ద్వారా రుణాలు అందించి ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకునేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న చిన్న సమస్యలను సర్పంచులు పరిష్కరించాలని, పంచాయతీల ద్వారా సౌకర్యాలను మెరుగుపరచాలని సూచించారు.అంగన్వాడీ కేంద్రాల్లో 100% విద్యుత్ సౌకర్యం కల్పించాలని, అవసరమైతే ఖాళీ గదులు ఉన్న పాఠశాలలకు తరలించాలని అన్నారు.విలేజ్ న్యూట్రిషన్ డే సందర్భంగా గర్భిణీలు, చిన్నారులు, రక్తహీనత సమస్యలు, పోషకాహార లోపం వంటి అంశాలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆశా, ఏఎన్ఎం సిబ్బంది కృషితో జిల్లాలో టిబి కేసులు తగ్గుముఖం పట్టాయని తెలిపారు. ఎల్కతుర్తిని టిబి రహిత మండలంగా కొనసాగిస్తూ, వచ్చే సంవత్సరం జిల్లాను టిబి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకోవాలని పిలుపునిచ్చారు.

ప్రస్తుతం "అరైవ్ అలైవ్" కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు గ్రామాల్లో రోడ్డు సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అవగాహన కల్పించాలని అన్నారు.

గంజాయి వ్యాప్తి గ్రామాల వరకూ చేరిందని ఆందోళన వ్యక్తం చేస్తూ, సమష్టిగా దాన్ని నిర్మూలించాల్సిన అవసరం ఉందన్నారు. యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, ఎక్కడైనా గంజాయి విక్రయాలు జరిగితే వెంటనే నియంత్రణ చర్యలు తీసుకోవాలని సూచించారు.సమావేశం అనంతరం అంగన్వాడీ కేంద్రాలకు చెందిన చిన్నారులకు దుస్తులను కలెక్టర్ పంపిణీ చేశారు. అంగన్వాడీ టీచర్లు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించి, వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ సుకినే సంతాజీ, సర్పంచ్ లావణ్య, జడ్పీ సీఈవో శేషాద్రి, డిప్యూటీ సీఈవో శ్రీనివాసరావు, డీపీవో లక్ష్మీ రమాకాంత్, డీఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య, గృహ నిర్మాణ శాఖ పీడీ సిద్ధార్థ నాయక్, డీఈవో గిరిరాజ్ గౌడ్, జిల్లా సంక్షేమ అధికారి విశ్వజ, ఏడీఏ ఆదిరెడ్డి, ఎంపీడీవో విజయ్ కుమార్, తహసీల్దార్ ప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి పకడ్బందీ చర్యలు... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

భూ భారతి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

కూసుమంచి మండలంలో ఇంటిగ్రేటెడ్ భూ భారతి పైలట్ పోర్టల్ ప్రాజెక్ట్ అమలు పై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, ఏప్రిల్ – 16:లోకల్ గైడ్ :ప్రజలకు పారదర్శకంగా సులభతరమైన సేవలు అందించడానికి, భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.గురువారం కూసుమంచి మండల కేంద్రంలోని తహసీల్దారు కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ భూ భారతి పైలట్ పోర్టల్ ప్రాజెక్ట్ అమలు పై రెవెన్యూ, సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ భూ సమస్యలకు పరిష్కారం కోసం రెవెన్యూ, ల్యాండ్ సర్వే, రిజిస్ట్రేషన్ విభాగాలను ఒకే గొడుగు క్రిందకు తెస్తూ ఇంటిగ్రేటెడ్ భూ భారతి పోర్టల్ ను ప్రభుత్వం పైలట్ ప్రాజెక్ట్ క్రింద ఖమ్మం జిల్లాలోని కూసుమంచి మండలంలో ప్రవేశపెట్టిందని అన్నారు. తహసిల్దార్ కార్యాలయం వద్ద భూములు రిజిస్ట్రేషన్ చేసే సమయంలో సర్వే మ్యాప్ లు అందించే దిశగా ఇంటిగ్రేటెడ్ భూ భారతి పోర్టల్ రూపొందించామని అన్నారు.రైతులు ఇంటి వద్ద నుంచి కూడా స్లాట్ బుకింగ్ చేసుకునేలా పోర్టల్ తయారు చేశామని, రైతులు లాగిన్ కాగానే భూమి వివరాలు కనిపిస్తాయని, ఎన్ని ఎకరాలకు సర్వే కావాలో కోరితే అందుకు సంబంధించిన ఫీజు చెల్లించిన తర్వాత గ్రామంలోని లైసెన్స్ సర్వేయర్ లాగిన్ కు వెళ్తాయని, రెండు రోజుల్లో ఆ రైతు భూమికి సరిహద్దు ఉన్న రైతులకు నోటీసులు జారీ చేసి ఏడు రోజుల లోపు సర్వే పూర్తి చేస్తారని, ఈ వివరాలను సర్వేయర్ సిస్టంలో నమోదు చేశాక దరఖాస్తుదారుడైన రైతు సర్వే మ్యాప్ నకు యూనిక్, భూధార్ నెంబర్లు కేటాయిస్తారని భూభారతి పోర్టల్ లో కూడా వివరాలు నిక్షిప్తమవుతాయని అన్నారు. సర్వే పూర్తయిన తర్వాత సర్వే మ్యాప్ జనరేట్ చేసి పోర్టల్ లో అప్లోడ్ చేస్తారని ఈ ప్రక్రియలు దరఖాస్తు రిజిస్ట్రేషన్ ప్రారంభమైనప్పటి నుంచి పూర్తి వరకు ప్రతి దశలో పౌరుల రిజిస్టర్ మొబైల్ నెంబర్ కు మెసేజ్ వస్తాయని తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు క్రింద ముందుగా కూసుమంచి మండలంలో ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్ అమలు చేస్తున్నట్లు తెలిపారు. భూ సంబంధిత సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని, భూ భారతి కింద ఉన్న దరఖాస్తులన్నింటిని త్వరితగతిన పరిష్కారించేందుకు అధికారులు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో పాలేరు నియోజకవర్గ స్పెషల్ అధికారి రమేష్, కూసుమంచి మండల తహసీల్దారు సైదులు, కలెక్టరేట్ భూ భారతి సూపరింటెండెంట్ నాగేశ్వరరావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి..ఏఐఎఫ్ డిఎస్ డిమాండ్




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (ఏఐఎఫ్ డిఎస్) ఆధ్వర్యంలో ముజాఫర్ అహ్మద్ నగర్‌లోని తాంద్ర రామచంద్రయ్య భవన్‌లో కామ్రేడ్ ఎం.శ్రీకాంత్ అధ్యక్షతన విద్యార్థులతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సంఘ రాష్ట్ర అధ్యక్షులు పల్లె మురళి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వం సకాలంలో ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయకపోవడం తో అనేక మంది విద్యార్థులు డిగ్రీలు పూర్తి చేసినప్పటికీ సర్టిఫికెట్లు పొందలేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది విద్యార్థులు జీవనోపాధి కోసం స్విగ్గీ, జొమాటో డెలివరీ బాయ్స్‌గా పనిచేయాల్సిన పరిస్థితి నెలకొనిందన్నారు. వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం గ్రేటర్ హైదరాబాద్ నూతన కమిటీని ప్రకటించారు. గ్రేటర్ హైదరాబాద్ నూతన కమిటీ:కార్యదర్శి ముత్తన్నగారి శ్రీకాంత్అధ్యక్షులు: జి.అరుణ్ కుమార్ కార్యనిర్వాహణ అధ్యక్షులు: సాయి యాదవ్, ఉపాధ్యక్షులు: ప్రశాంత్, సహాయ కార్యదర్శి: ఎస్. ఈశ్వర్ రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్: నవీన్ యాదవ్, కోశాధికారి: జె.డి. గణేష్, కమిటీ సభ్యులు, ప్రవీణ్, బి. రిషిక్, ఎస్. శ్రీరామ్, ఏ. వివేక్, పి.సాయి, జాస్మిన్ రాజ్, దుర్గాప్రసాద్, ఈ సందర్భంగా యువజన రాష్ట్ర కార్యదర్శి వనం సుధాకర్ మాట్లాడుతూ.. విద్యలో జరుగుతున్న దోపిడీపై పోరాటాలు నిర్వహించాలని, ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తున్న విధానాలను ప్రశ్నించాలని, ప్రభుత్వ విద్య బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇస్లావత్ దశరథ్ నాయక్, తదితరులు హాజరయ్యారు.

## సిద్దిపేట జిల్లా సమావేశానికి డా. మొగుళ్ల భద్రయ్యకు ఆహ్వానం -- ఎన్‌హెచ్ఆర్‌సి కార్యకలాపాలకు మద్దతు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ)ఏప్రిల్ 16: జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్‌హెచ్ఆర్‌సి) ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లాలో నిర్వహించనున్న విస్తృత సమావేశానికి జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మొగుళ్ల భద్రయ్యను జిల్లా నాయకులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా జమ్మికుంట పట్టణంలో ఆయనను లాంఛనంగా కలిసి ఆహ్వానం అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజా సమస్యలను చట్టపరమైన విధానాల ద్వారా పరిష్కరించడంలో ఎన్‌హెచ్ఆర్‌సి కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న కమిటీ సేవలను సిద్దిపేట జిల్లా ప్రజలు స్వాగతిస్తున్నారని పేర్కొన్నారు.డాక్టర్ మొగుళ్ల భద్రయ్య మాట్లాడుతూ, భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రజలు వినియోగించుకోవాలంటే చట్టాలపై అవగాహన అవసరమని అన్నారు. ప్రజలు తమ సమస్యలను చట్టబద్ధంగా అధికారుల దృష్టికి తీసుకెళితే పరిష్కారం సాధ్యమవుతుందని తెలిపారు. అవినీతి రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి రవిగౌడ్, ఇంచార్జి కార్తీక్ రెడ్డి, నాయకులు నెమలి సుభాష్, ప్రభురాజ్, శంకర్, చందు, కరీంనగర్ జిల్లా ప్రతినిధి ఇటిక్యాల స్వరూప, జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు వాసం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## సాదాసీదాగా మున్సిపల్ సమావేశం కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక వాయిదా



నారాయణపేట ఏప్రిల్ 16(లోకల్ గైడ్ తెలంగాణ):నారాయణపేట మున్సిపాలిటీ సాధారణ కౌన్సిల్ సమావేశం గురువారం సాదాసీదాగా జరిగింది.మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేత సత్యయాదవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో బిల్లులకు సంబంధించి పలు ప్రతిపాదనలను కౌన్సిల్ ఆమోదించింది.కాగా ఈ సమావేశంలో కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక జరగాల్సి ఉండగా కొన్ని కారణాల వల్ల వాయిదా వేశారు.మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి మీడియాకు అనుమతించాలి కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ల నిరసన మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి మీడియా సభ్యులను అనుమతించా లని కాంగ్రెస్ కౌన్సిలర్ లు సమావేశంలో నిరసన తెలిపారు.నిరసన తెలిపిన వారిలో కాంగ్రెస్ కౌన్సిలర్లు మహేష్, శ్వేత వెంకటేష్ గౌడ్, బండి రాజేశ్వరి,గొల్ల రవితేజ, రాజేష్ ఘూట్, అరుణ,భాగ్యవతి ఉన్నారు.సమావేశంలో కమిషనర్ నర్సయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలతో రూ.1000 కోట్లకు పైగా ఖర్చు --

ప్రజాపాలనలో ప్రజల భాగస్వామ్యం

పెంపు: కలెక్టర్ హైమావతి




సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ)ఏప్రిల్ 16: రాష్ట్ర ప్రభుత్వం జిల్లా ప్రజలు, రైతుల అభివృద్ధి మరియు సంక్షేమం కోసం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీ పథకాల కింద రూ.1000 కోట్లకు పైగా వ్యయం చేసినట్లు జిల్లా కలెక్టర్ కె. హైమావతి తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గురువారం జిల్లావ్యాప్తంగా మండల స్థాయి సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొమరవెల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో జరిగిన సభలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడిన కలెక్టర్, ప్రజలను ప్రభుత్వ కార్యక్రమాల్లో భాగస్వాములను చేయడం లక్ష్యంగా 99 రోజుల ప్రణాళికను అమలు చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే గ్రామసభలు నిర్వహించగా, ప్రస్తుతం మండల స్థాయి సమావేశాలు జరుగుతున్నాయని, మే నెలలో నియోజకవర్గ, జిల్లా స్థాయి సమావేశాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ప్రతి వారం ఒక విభాగం అంశంగా తీసుకుని కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, హెల్త్ వీక్, పరిశుభ్రత, పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్ అనంతరం ప్రస్తుతం 'అరైవ్ అలైవ్' కార్యక్రమంతో రహదారి భద్రతపై అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు.జిల్లాలో సంక్షేమ కార్యక్రమాల అమలు వివరాలను వెల్లడిస్తూ, కొత్తగా 25 వేల రేషన్ కార్డులు మంజూరు చేసి, పాత కార్డుల్లో 37 వేల మందిని చేర్చినట్లు తెలిపారు. ప్రతి నెల 6580 మెట్రిక్ టన్నుల సన్నబియ్యం ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. 11,241 ఇందిరమ్మ ఇళ్లలో 9,954 ఇళ్ల గ్రౌండింగ్ పూర్తై రూ.204 కోట్ల బిల్లులు చెల్లించినట్లు, ప్రతి నియోజకవర్గానికి మరో 3,500 ఇళ్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు.అదేవిధంగా గ్యాస్ సబ్సిడీ కింద రూ.22.83 కోట్లు, గృహజ్యోతి పథకం ద్వారా రూ.152 కోట్ల విలువైన ఉచిత విద్యుత్, రైతు భరోసా కింద 3.11 లక్షల మంది రైతులకు రూ.392 కోట్లు జమ చేసినట్లు చెప్పారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి రూ.330 కోట్లు వెచ్చించినట్లు వెల్లడించారు.విద్యా రంగంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ వ్యవస్థను ప్రవేశపెట్టి, మర్కుక్ మండలంలో ఈ విద్యా సంవత్సరం నుంచే తరగతులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. కొండపాకలో రూ.200 కోట్లతో పబ్లిక్ స్కూల్ ఏర్పాటు, కోహెడ మండలం తంగళ్లపల్లిలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు.జూన్ 2 నుంచి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలు చేసి ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా కల్పించనున్నట్లు తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పాఠశాలలు, ఇంటర్మీడియట్ కాలేజీలలో మధ్యాహ్న భోజనం, అల్పాహారం పథకాలు అమలు చేయనున్నట్లు వెల్లడించారు.కార్యక్రమంలో పోలీస్ శాఖ రహదారి భద్రతపై, మహిళా శిశు సంక్షేమ శాఖ పౌష్టికాహారంపై ప్రతిజ్ఞ చేయించగా, ఏర్పాటు చేసిన పౌష్టికాహార ప్రదర్శనను కలెక్టర్ పరిశీలించారు. కార్యక్రమంలో మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## రేలకాయపల్లి ఏకలవ్య రెసిడెన్సియల్ సీ బి ఎస్ ఈ ఫలితాల్లో విజయకేతనం




ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఏప్రిల్ 16 : కారేపల్లి మండలంలోని రేలకాయపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ఏకలవ్య పాఠశాల్లో సీ బి ఎస్ ఈ 10 వ తరగతి ఫలితల్లో విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబర్చి 100% ఉత్తీర్ణత సాధించడం జరిగింది. మొత్తం 55 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా అందరు పాస్ కావడం పాఠశాలకు గర్వకారణం. ఈ ఫలితల్లో విద్యార్థిని శ్రీహిత 68% మార్కులతో మొదటి స్థానాన్ని సాధించగా, ఎం. శివ 67% మార్కులతో ద్వితీయ స్థానంలో నిల్వడం పాఠశాలకు గర్వకారణం. అలాగే మిగతా విద్యార్థులు కూడా మంచి మర్క్స్ సాధించడం పాఠశాలకు మంచి పేరు తెచ్చిపెట్టినారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ప్రశాంత్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ హరీష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదల , ఉపాధ్యాయుల కృషి ఇంతటి విజయానికి కారణం అనీ తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు , వార్డెన్ కిలోత్ శ్రీనివాస్ విద్యార్థులను అభినందించడం జరిగింది.

## విద్యార్థులు,అధ్యాపకులను అభినందించిన కలెక్టర్



నారాయణపేట ఏప్రిల్ 16:(లోకల్ గైడ్ తెలంగాణ)ప్రభుత్వం కల్పించే వసతి సదుపాయాలతో మైనారిటీ గురుకుల కళాశాల విద్యార్థిని, విద్యార్థులు వంద శాతం ఫలితాలు సాధించడం పట్ల జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ విద్యార్థినీ, విద్యార్థులు, కళాశాల అధ్యాపక బృందం, సిబ్బందిని అభినందించారు. గురువారం కలెక్టర్ చాంబర్లో నారాయణపేట, మరియు మక్తల్ మైనారిటీ రెసిడె న్షియల్ కళాశాలలో ఇంట ర్మీడియట్ సెకండ్ ఇయర్ ఫలితాలలో 100 శాతం ఫలితాలు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వం బాలికల విద్యకు ప్రోత్సాహం అందిస్తున్నదని దానిని అంది పుచ్చుకుని ప్రతి ఒక్కరు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. నారాయణపేట బాయ్స్ రెసిడెన్షియల్ కాలేజీలో ఇంటర్ సెకండ్ ఇయర్ లో 95 శాతం పలితాలు సాధించడం పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డిఎం డబ్ల్యూ ఓ రషీద్, విజిలెన్స్ అధికారులు జమీర్ ఖాన్, మసూద్, జహీర్, నారాయణపేట ప్రిన్సిపాల్ జగదీష్, మక్తల్ బాలికల ప్రిన్సిపల్ ఎలిజబెత్ రాణి ,స్టాఫ్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కోస్గి పట్టణ సమగ్రాభివృద్ధి పనులను పరిశీలించిన కలెక్టర్




నారాయణపేట ఏప్రిల్ 16:(లోకల్ గైడ్ తెలంగాణ )నారాయణపేట జిల్లాలోని కోస్గి మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి నిర్మాణ పనులను కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముందుగా పట్టణంలో నిర్మిస్తున్న సైన్స్ మ్యూజియం పనులను చూశారు. పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. పక్కనే ఉన్న మున్సిపల్ పార్కును పరిశీలించారు. బస్టాండ్ మలుపు దారి వద్ద జంక్షన్ ఏర్పాటు కోసం అధికారులకు సూచనలు చేశారు. అలాగే రూ.10.50 కోట్లతో కోస్గి పట్టణ డంపింగ్ యార్డ్ కు సీసీ రోడ్ల నిర్మాణ పనులు, ప్రహరీ నిర్మాణ పనులను డంపింగ్ యార్డుకు వెళ్లి పరిశీలించారు. డంపింగ్ యార్డులో చెత్తాచెదారానికి నిప్పు ఎందుకు పెట్టారని మున్సిపల్ అధికారులను ప్రశ్నించారు. యార్డులో మిగిలిన ఇతర పనుల ఆలస్యంపై సంబంధిత అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. కోస్గి పట్టణంలో చేపట్టే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ( మురుగునీటి వ్యవస్థ) పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, పూర్తిస్థాయిలో పనులు కొనసాగడం లేదని, అసలు పట్టణంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయనే ఆనవాళ్లే కనిపించడం లేదని కలెక్టర్ పబ్లిక్ హెల్త్, అర్ అండ్ బీ, మున్సిపల్ కమిషనర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాన్ని మూడు జోన్లుగా విభజించి చేపడుతున్నట్లు పబ్లిక్ హెల్త్ ఈ ఈ విజయ్ భాస్కర్ గూగుల్ మ్యాప్ తో కోస్గి పట్టణ స్వరూపం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (తుపాను నీటి పారుదల నెట్ వర్క్) మూడు జోన్ల నిర్మాణం గురించి చిత్ర పటం ద్వారా కలెక్టర్ కు క్లుప్తంగా వివరించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ద్వారా వచ్చే మురుగు నీటి నిల్వ కోసం పట్టణ శివారులోని ప్రభుత్వ భూమిని కలెక్టర్ పరిశీలించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పట్టణంలో మందకొడిగా సాగుతున్నాయని, నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ కాంట్రాక్టర్ ను ఆదేశించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయానికి వెళ్ళి కోస్గి పట్టణ సమగ్ర అభివృద్ధికి రూ.305 కోట్లు మంజూరు కాగా ఆ నిధులతో పట్టణంలో సీసీ రోడ్లు, వీధి దీపాలు, హై మాస్ట్ లైట్లు, జంక్షన్ల నిర్మాణం, పార్కుల అభివృద్ధి, అప్రోచ్ రోడ్లు, మేజర్ లింక్ రోడ్స్, సీసీ, డ్రైనేజీల నిర్మాణాలు, చెరువుల సుందరీకరణ తదితర అభివృద్ధి పనుల ప్రస్తుత పరిస్థితి గురించి ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, విద్యుత్ శాఖ అధికారులతో కలెక్టర్ గంటన్నర పాటు చర్చించారు. అయితే కాంట్రాక్టర్ అభివృద్ధి నిర్మాణ పనులను కూలీలు లేరని, పండగలు ఉన్నాయనే కారణాలతో నిర్మాణ పనులను నెలల తరబడి నిలిపి వేస్తున్నాడని కోస్గి మున్సిపల్ చైర్మన్ ఎన్. నరేందర్, పలువురు కౌన్సిలర్లు కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. స్పందించిన కలెక్టర్ అభివృద్ధి పనులు ఎక్కడా ఆగిపోకుండా త్వరితగతిన పూర్తి చేయాలని, నిర్మాణంలో ఉన్న మిగతా పనులను నిర్ణీత గడువు లోపే పూర్తి చేయించేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, విద్యుత్ శాఖ అధికారులు సమన్వయంతో పనులు ముందుకు సాగుతాయని, ఆయా శాఖల అధికారులు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కడ పరిధిలో కొనసాగుతున్న నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో మరోసారి పరిశీలిస్తానని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ ఫణీంద్ర రెడ్డి, జిల్లా గ్రంథాల సంస్థల చైర్మన్ వార్ల విజయకుమార్, విద్యుత్ శాఖ ఎస్.ఈ. నవీన్, డి ఆర్ డి ఓ మొగులప్ప, పంచాయతీరాజ్ ఈ.ఈ. అశోక్, ఆర్ అండ్ బి అధికారి శ్రీహరి, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, తహసిల్దార్ బక్క శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ సరిత, మున్సిపల్ ఇంజనీర్, మేనేజర్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

### పట్టణ సభలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక లో భాగంగా గురువారం కోస్గి పట్టణంలోని 7వ వార్డులో ఏర్పాటు చేసిన పట్టణ సభకు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కలెక్టర్ తో పాటు కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ ఫణీంద్ర రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ వార్ల విజయకుమార్, మున్సిపల్ చైర్మన్ ఎన్ నరేందర్, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు పట్టణ సభ లో పాల్గొన్నారు. సభను జయ జయయే తెలంగాణ జననీ జయ కేతనం పాటతో ప్రాంభించారు. మున్సిపల్ కమిషనర్ నాగరాజు సభలో సీఎం రేవంత్ రెడ్డి సందేశాన్ని చదివి వినిపించారు. కోస్గి మున్సిపాలిటీ సమగ్ర స్వరూపాన్ని, ఇంతవరకు మంజూరైన నిధులు చేసిన అభివృద్ధి పనులు, పట్టణంలో అర్హులైన ప్రజలందరికీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల వివరాలను కమిషనర్ వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత బస్సు ప్రయాణం 290 కోట్ల మంది మహిళలు ఉపయోగించుకున్నారని, అందుకుగాను 10 వేల కోట్లకు పైగా మహిళలకు ఆదా అయిందని తెలిపారు. అలాగే అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులను అందజేయనున్నట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. ఒక్కో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులు ఆగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## 'అరైవ్ అలైవ్'తో భద్రతపై చైతన్య షోరూమ్‌లు, బంక్‌లలో పోలీస్ కమిషనరేట్ ప్రత్యేక ప్రచారం




సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) ఏప్రిల్ 16:రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో 'అరైవ్ అలైవ్' కార్యక్రమం కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వాహన షోరూమ్‌లు, పెట్రోల్ బంక్‌లతో సమన్వయం చేసుకుంటూ ప్రత్యేక భద్రతా ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఈ ప్రచారం కింద ప్రతి షోరూమ్ ప్రాంగణం మరియు పెట్రోల్ బంక్‌లలో రోడ్డు భద్రతా నియమాలను వివరించే బ్యానర్లను ఏర్పాటు చేస్తున్నారు. కొత్త వాహనాలను కొనుగోలు చేసే వినియోగదారులకు డ్రైవింగ్ నిబంధనలపై ప్రాథమిక అవగాహన కల్పించడం ప్రధాన లక్ష్యంగా ఈ కార్యక్రమం కొనసాగుతోంది. ఈ సందర్భంగా సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ మాట్లాడుతూ వాహనదారులు కేవలం నిబంధనలు కోసమే కాకుండా తమ కుటుంబ సభ్యుల భద్రత కోసం ట్రాఫిక్ నియమాలను పాటించాలని సూచించారు. ప్రతి ప్రయాణం సురక్షితంగా సాగాలన్నదే పోలీస్ శాఖ ఆకాంక్ష అని తెలిపారు. ప్రజలు పోలీసులకు సహకరించి రోడ్డు భద్రతను సామాజిక బాధ్యతగా తీసుకోవాలని, అందరూ కలిసి ప్రమాదాలను తగ్గించడంలో భాగస్వామ్యం కావాలని కోరారు. మీ భద్రతే మా ప్రాధాన్యత అని పోలీసులు పేర్కొన్నారు.

## సగర భగీరథ మహర్షి జయంతి వాల్ పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): 23వ తేదీన తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించనున్న శ్రీశ్రీశ్రీ సగర భగీరథ మహర్షి జయంతి ఉత్సవాల వాల్ పోస్టర్‌ను రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు. గురువారం హైదరాబాద్‌లోని మంత్రుల నివాస సముదాయంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..సర్వజీవులకు ప్రాణాధారమైన గంగ (నీరు)ను కఠోర తపస్సుతో భూమిపైకి తీసుకువచ్చిన మహర్షి భగీరథుడు గొప్ప మహనీయుడని పేర్కొన్నారు. ఆయన జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 23వ తేదీన హైదరాబాద్‌లోని రవీంద్రభారతి లో జరగనున్న జయంతి ఉత్సవాలకు అన్ని వర్గాల ప్రజలు హాజరై విజయవంతం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఉప్పరి శేఖర్ సగర ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవాధ్యక్షులు ముత్యాల హరికిషన్ సగర, ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగర, రాష్ట్ర ఉపాధ్యక్షులు మోడల ఆంజనేయులు సగర, గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం అధ్యక్షులు మోడల రవి సగర, గ్రేటర్ యువజన సంఘం అధ్యక్షులు ఎర్రంశెట్టి సీతారాం సగర, అంజయ్య నగర్ సగర సంఘం అధ్యక్షులు దిండి చెన్నయ్య సగర, ఉపాధ్యక్షులు దిండి తిరుపతయ్య సగర, హఫీజ్ పేట సంఘం గౌరవాధ్యక్షులు సాయిబాబా సగరతో పాటు సంఘం నాయకులు విద్యాసాగర్, కిషోర్ సగర, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి, సాంస్కృతిక వారసత్వానికి ప్రత..గవర్నర్ శివప్రతాప్ శుక్లా

–లోక్‌భవన్‌లో ఘనంగా హిమాచల్ ప్రదేశ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): ప్రకృతి సౌందర్యం, గొప్ప సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వానికి హిమాచల్ ప్రదేశ్ ప్రతీకగా నిలుస్తుందని రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా పేర్కొన్నారు. లోక్‌భవన్‌లో 'ఏక్ భారత్–8శ్రేష్ఠ భారత్' కార్యక్రమంలో భాగంగా హిమాచల్ ప్రదేశ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. హిమాచల్ ప్రదేశ్ దేశవ్యాప్తంగా తన ప్రత్యేక గుర్తింపు, శౌర్య సంప్రదాయాలు, జానపద సంస్కృతితో ప్రసిద్ధి చెందిందని గవర్నర్ తెలిపారు. రాష్ట్ర ప్రజల కష్టపడి పనిచేసే స్వభావం అభివృద్ధికి దోహదమైందని, రోడ్లు, విద్యుత్, నీరు, విద్య, ఆరోగ్య రంగాలలో పురోగతి సాధించిందని పేర్కొన్నారు. 'ఏక్ భారత్–శ్రేష్ఠ భారత్' ఐక్యత, సమగ్రతను బలోపేతం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ సతీమణి జానకి శుక్లా, గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం. దాన కిషోర్, బ్రిగేడియర్ డెక్స్టర్ నీగెల్, కల్నల్ అలోక్ బడోని పాల్గొన్నారు.

## సుచిత్ర చౌరస్తాలో చలివేంద్రం ప్రారంభించిన కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్

మండుతున్న ఎండలు ప్రజల దాహాన్ని తీరుస్తున్న జాలిగం రాకేష్ సుచిత్ర చౌరస్తా లో చలివేంద్రం ఏర్పాటు చేసిన జాలిగం రాకేష్





కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 16 (లోకల్ గైడ్ ప్రతినిధి)ఎండలు మండిపోతున్న సమయంలో ప్రజల దాహం తీరుస్తున్న మన కుత్బుల్లాపూర్ బిఆర్ఎస్ నాయకులు జాలిగం రాకేష్ ఆధ్వర్యంలో ఈరోజు సుచిత్ర చౌరస్తాలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. చలివేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులు ఎమ్మెల్యే వివేకానంద్ గౌడ్ ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు ఏ సి పి పెట్ బషీరాబాద్ వెంకట్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు,పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు ఈ సందర్భంగా జాలిగం రాకేష్ మాట్లాడుతూ సుచిత్ర చౌరస్తా లో చలివేంద్రం ఏర్పాటు చేయటం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు ఇలాంటి సేవా కార్యక్రమం చేయటం నాకు చాలా ఆనందం ఇస్తుందని చాలా సంతృప్తి ఇస్తుందని వారు హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయటానికి ప్రజలు కార్యకర్తలు నాకు మీ ఆశీస్సులు అందించాలని కోరుకుంటున్నాను అన్నారు సదా మీ సేవలో ఎప్పటికీ ఉంటాను జాలిగం రాకేష్ఉద్యమకారులు/బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కుత్బుల్లాపూర్

## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికపై సమీక్షా సమావేశం



ఖమ్మం జిల్లా , కారేపల్లి: లోకల్ గైడ్ ,: ఏప్రిల్ 16 : ఖమ్మం జిల్లా కారేపల్లి మండల కేంద్రంలో గల వైఎస్ఎన్ గార్డెన్ లో గురువారం 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' మండల స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి కె.చందనకుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రభుత్వం



ప్రకటించిన 99 రోజుల కార్యాచరణ, సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి పనుల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులు సమగ్రంగా చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో తాసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వరరావు, ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఎంపీఓ మల్లెల రవీంద్ర ప్రసాద్, సూపరింటెండెంట్ మల్లెల రమేశ్, వ్యవసాయాధికారి బట్టు అశోక్ కుమార్, విద్యాశాఖ అధికారి జయరాజు, వైద్యాధికారి సురేష్, ఐకేపీ ఏపీఎం పిడమర్తి వెంకటేశ్వర్లు, ఐసీడీఎస్ సీడీపిఓ దయామణి, ఇతర ప్రభుత్వ శాఖ అధికారులు, సర్పంచులు, ఉప సర్పంచులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లో చేరిన బి ఆర్ ఎస్ సర్పంచ్



నారాయణపేట ఏప్రిల్ 16:లోకల్ గైడ్ ,: నారాయణపేట మండలం వందర్ గుట్ట తాండ గ్రామ సర్పంచ్ రేణుక బాలు నాయక్ 20 మంది నాయకు లు మాజీ డీసీసీ అధ్యక్షుడు కుంభం శివకుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి చూసి పార్టీలో చేరామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్, మండల అధ్యక్షుడు శివారెడ్డి, గౌస్, జనార్దన్ యాదయ్య మరియు నాయకులు పాల్గొన్నారు.

## డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం

డిఫెన్స్ డ్రైవింగ్ చేస్తే రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చు. ఎస్పీ వినీత్



నారాయణపేట ఏప్రిల్ 16:లోకల్ గైడ్ ,: 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్ర మంలో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం గా చేపట్టిన అరయవ్ అలైవ్ కార్యక్రమం కింద గురువారం జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యం లో ఆటో,




టాక్సీ, టిప్పర్, ట్రాక్టర్ డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ డ్రైవర్లకు నిర్వహిస్తున్న కంటి పరీక్ష లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రోడ్డు ప్రమాదాల నివారణలో డ్రైవర్ల పాత్ర అత్యంత కీలకమని పేర్కొ న్నారు. ముఖ్యంగా వయస్సు పెరుగుతున్న కొద్దీ కంటి చూపు మందగించడం, కలర్ బ్లైండ్ వంటి సమస్యలు రావచ్చని, అందువల్ల డ్రైవర్లు తరచూ కంటి పరీక్షలు చేయించుకోవడం అవసర మని సూచించారు. కంటి చూపు స్పష్టంగా ఉంటే ట్రాఫిక్ సిగ్నల్స్, రహదారి సూచనలు సరిగా గుర్తించి సురక్షితంగా వాహనాలు నడపగలరని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా డ్రైవర్లకు కంటి వైద్య పరీక్షలు అందిం చాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. గతంలో కంటి పరీక్షలు చేసు కున్న కొంతమందికి కళ్లద్దాలు అందించారు. ప్రస్తుతం కంటి వైద్య పరీక్షలు చేసుకున్న వారికి ఉచితంగా కళ్లద్దాలు అందించడంతో పాటు తగిన చికిత్సలు కూడా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అందించబడ తాయని చెప్పారు. ఈ సంద ర్భంగా డ్రైవర్లకు రోడ్డు భద్రతపై పలు సూచనలు చేశారు. డ్రైవర్లు తప్పనిసరి గా డిఫెన్స్ డ్రైవింగ్ పాటిం చాలని, వేగ పరిమితులను మించకుండా వాహనాలు నడపాలని సూచించారు. ట్రాఫిక్ సిగ్నల్స్, రహదారి సూచనలను పాటించాలి, మద్యం సేవించి వాహనం నడపకూడదు, కారులో సీట్ బెల్ట్, ద్విచక్ర వాహనంపై హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి అని పేర్కొన్నారు. డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ వినియోగించరాదు, అలసట లేదా నిద్రలేమి ఉన్నప్పుడు వాహనం నడపవద్దని హెచ్చరించారు. అలాగే వాహనాలకు సంబం ధించిన లైసెన్స్, ఇన్సూరెన్స్, ప్యూసీ, రిజిస్ట్రేషన్ పత్రాలు చెల్లుబాటు అయ్యేలా చూసు కోవాలని, బ్రేకులు, లైట్లు, టైర్లు సరిగా ఉన్నాయో లేదో నిరంతరం పరిశీలించాలని సూచించారు. ఈ శిబిరం ద్వారా 100 మందికి పైగా డ్రైవర్లకు ఉచిత కంటి పరీ క్షలు నిర్వహించబడినట్లు తెలిపారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్న జాగ్రత్త ప్రాణాలను కాపాడ గలదని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నల్లపు లింగయ్య, ఆర్డీవో రామ్ చందర్, డీఎంహెచ్ఓ జయ చంద్ర మోహన్, ఆర్టీఓ మేఘా గాంధీ, ఆర్టీఓ మెంబర్ పోశాల్ రాజేష్, సీఐ శివశంకర్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు హరి నారాయణ బట్టడ్, కంటి వైద్య నిపుణులు డాక్టర్లు సునీల్, మల్లిక, సాయి ఆదిత్య, ఎస్సైలు వెంకటేశ్వర్లు, రాజు, ట్రాఫిక్ ఎస్సై కృష్ణ చైతన్య, సిబ్బంది మరియు డ్రైవర్లు పాల్గొన్నారు.

## గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలి..సిఎంసి కమిషనర్ జి.శ్రీజన




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): జోన్ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, ప్రజా సమస్యల పరిష్కారంపై సిఎంసి కమిషనర్ జి.శ్రీజన బుధవారం జోనల్ కార్యాలయంలో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే తో పాటు ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, యూబీడీ, యూసీడీ విభాగాల అధికారులు పాల్గొన్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న అన్ని పనులను '99 రోజుల ప్రోగ్రాం'లో భాగంగా 2026 జూన్ 2 నాటికి పూర్తి చేయాలని కమిషనర్ ఆదేశించారు. ఈ గడువులోగా ప్రతి కనీసం 190 పనులను పూర్తిచేయాలని లక్ష్యంగా నిర్ణయించారు. జోన్‌లోని అన్ని రోడ్లకు ఎండ్–టు–ఎండ్ కార్పెటింగ్ చేయాలని, ఎక్కడా గుంతలు లేకుండా మరమ్మతులు పూర్తి చేయాలని సూచించారు. రోడ్లపై ఉన్న ఆక్రమణలను తక్షణమే తొలగించాలని ఆదేశించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని వీధి దీపాల సమస్యలను అసిస్టెంట్ ఇంజనీర్లు వెంటనే పరిష్కరించాలని సూచించారు. క్రీడా ప్రాంగణాలు, పార్కులు, కమ్యూనిటీ హాళ్లు వంటి ప్రభుత్వ ఆస్తుల పూర్తి వివరాలను సేకరించాలని, ఖాళీ స్థలాలకు 10 రోజులలోపు హద్దులు ఏర్పాటు చేయాలని కమిషనర్ తెలిపారు. చేరు గుర్రపుడెక్క తొలగింపు మే నెలాఖరులోగా పూర్తి చేయాలని, దోమల నివారణ కోసం ప్రతి 10 రోజులకు ఒకసారి ఫాగింగ్, స్ప్రేయింగ్ నిర్వహించేలా ప్రత్యేక షెడ్యూల్ రూపొందించాలని ఆదేశించారు. జంక్షన్ల సుందరీకరణకు కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) నిధులను వినియోగించాలని సూచించారు. విభాగాల మధ్య సమన్వయంతో పని చేసి, విధుల పట్ల నిర్లక్ష్యం లేకుండా లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని కమిషనర్ అధికారులకు సూచించారు. పనుల పురోగతిని పర్యవేక్షించేందుకు ప్రతి వారం సమీక్షా సమావేశాలు నిర్వహిస్తామని వెల్లడించారు.

## రైతు క్షేమమే ప్రభుత్వ ధ్యేయం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనంద్ గౌడ్ ..



నారాయణ పేట ఏప్రిల్ 16(లోకల్ గైడ్ :రైతు క్షేమమే ధ్యేయంగా కాంగ్రె స్ ప్రభుత్వం పని చేస్తుందని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ అన్నారు, గురువారం పిఎసిఎస్ ఆధ్వ ర్యంలో మాగనూరు మండల కేంద్రంలో కృష్ణ మండలం గుడేబల్లూరు గ్రామంలో మంత్రి వాకిటి శ్రీహరి ఆదే శాల మేరకువరి కొనుగోలు కేంద్రాలు మాగనూర్ కృష్ణ మండలాల అధ్యక్షులు ఆనంద్ గౌడ్ రాజప్ప గౌడ లుప్రారంభించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవా లని కోరారు,ఈ కార్యక్ర మంలో మాగనూరు మండల పిఎసిఎస్ స్పెషలాఫీసర్ రఫీ దిన్ , సిఈఓ గోవర్ధన్ రెడ్డి, ఆంజనేయులు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు జినరసింహారెడ్డి, శివరామిరెడ్డి ,గూడే బల్లూరు. నాగప్ప , విజయ్ గౌడ్ ,కృష్ణ మూర్తి, సర్పంచ్ లు రవీం దర్ ,రఘు,లక్ష్మప్ప, వర్కూరూ తిప్పయ్య, మండల తహసి ల్దార్ పుష్పలత. అగ్రికల్చర్ ఆఫీసర్ సుదర్శన్ గౌడ్, ఉప సర్పంచ్ రవి. శంకర్, కృష్ణ మహాదేవ్ పి ఏసిఎస్ సిబ్బంది వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో తాగు నీటి కోసం ఇబ్బంది పడొద్దు బోర్ డ్రిల్ చేసి ప్రారంభించిన ఆనంద్ గౌడ్



నారాయణపేట ఏప్రిల్ 16:(లోకల్ గైడ్ :ఈ వేసవిలో త్రాగునీటి కోసం ఇబ్బంది లేకుండా చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనంద్ గౌడ్ అన్నారు, గురువారంమాగనూర్ మండలం లోని తలంకేరి గ్రామంలో ఎస్ డి ఎఫ్ (స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్) విధులనుంచి తాగునీటి కోసం నూతనంగా బోర్ వేయడానికి పూజ చేసి ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీ మతి పోలమ్మ నర్సింలు శివరాం రెడ్డి ,కృష్ణమూర్తి, మొగులప్ప , వార్డ్ మెంబర్స్ బసవరాజ్, తయప్ప, కావాలి తాయప్ప, రామకృష్ణ, శివకుమార్, శీను, మారెప్ప , గ్రామస్తులు పాల్గొన్నారు.

## కోటకొండలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం క్రీడలతో ఆరోగ్యం..మానసిక ఉల్లాసం

### ఎస్సై సతీష్ రెడ్డి

నారాయణపేట ఏప్రిల్ 16:లోకల్ గైడ్ ,: క్రీడలతో మనిషి ఆరోగ్య దృఢత్వం, మానసిక ఉల్లాసం పొందుతాడని నారాయణపేట రూరల్ ఎస్సై సతీష్ కుమార్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ప్రతి ఒక్కరూ శారీరక దారుఢ్యం కలిగి ఉండాలని సూచించా రు. ఆటలు మనిషి బుద్ధిని పెంచుతాయన్నారు. గురువా రం నారాయణపేట మండ లంలోని కోటకొండలో పగడాకుల తిరుపతమ్మ జ్ఞాపకార్థం క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. "కోటకొండ ప్రీమియర్ లీగ్" సీజన్ వన్ అనే పేరుతో కమిటీ కుర్రాళ్ళు యువజన సంఘం నాయకులు టోర్నమెంట్ ను ఆర్గనైజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడు తూ పరీక్షల సమయంలో మానసికంగా అలసిపోయిన విద్యార్థులు ఇలాంటి ఆటల పోటీల ద్వారా సేద తీరుతార న్నారు. యువకులు , విద్యార్థులు కేవలం సెల్ఫో న్లలో గేములు ఆడుతూ కాలక్షేపం చేయడం కన్నా , మైదానంలో శారీరకంగా ఆటలు ఆడటం మానసిక ఉల్లాసాన్నికలిగిస్తాయన్నారు. బిజెపి రాష్ట్ర నాయకులు పగుడాకుల శ్రీనివాసులు మాట్లాడుతూ యువకులు మత్తు పదార్థాలు వీడి శారీ రక శ్రమ చేయాలన్నారు. డ్రగ్స్ కు బానిసలైన యువ కులు జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ శారీరకంగా, మానసి కంగా ఉల్లాసంగా ఉండాల న్నారు. బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వేపూరు రాము లు మాట్లాడుతూ కోటకొండ యువకులు క్రమశిక్షణ , నైపుణ్యం గల వ్యక్తులు అని కొనియాడారు. కలిసికట్టుగా క్రీడా పోటీలు నిర్వహిస్తూ స్నేహభావాన్ని పెంపొందిం చడం అభినందనీయమని కొనియాడారు. విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర నాయకులు పగుడాకుల బాలస్వామి మాట్లాడుతూ క్రీడా నిర్వాహ కులను అభినందించారు.



యువకులు సమాజ సేవలో ముందు ఉండటం ఆదర్శం అన్నారు. యువత కదిలితేనే సమాజంలో మార్పులు సాధ్యమని చెప్పారు. తమ తల్లి తిరుపతమ్మ జ్ఞాపకార్థం కోటకొండ ప్రీమియర్ లీగ్ నిర్వహిస్తున్నందుకు కమిటీ కుర్రాళ్లకు ధన్యవాదాలు తెలియజేశారు. గ్రామ యువత కోసం తన వంతు సహకారం అందిస్తానని చెప్పారు. సర్పంచ్ వెంకట రాములు గౌడ్, ఉప సర్పంచ్ చన్నప్ప యాదవ్ మాట్లాడు తూ క్రీడాకారులకు శుభాకాం క్షలు తెలియజేశారు. అనంతరం జాతీయ గీతం పాడి, పూజా కార్యక్రమం నిర్వహిం చి క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించారు. క్రీడాకారులను ఉత్సాహపరిచేందుకు ఎస్సై, సర్పంచ్ , నాయకులు బ్యాటింగ్ ఆడి బౌలింగ్ చేసి అలరించారు. అభంగాపూర్, తిరుమలపూర్, బొమ్మను పాడు నుంచి క్రీడాకారులు భారీగా తరలివచ్చారు. గ్రామంలోని ఎంపిక చేసిన



దాదాపు పది టీములు టోర్నీలో తలపడనున్నాయి. కార్యక్రమంలో టోర్నీ నిర్వా హకులు బొల్లు రాజేష్,మూగి రవి , అంజి , బబ్లు ,వెంకటేష్, రాజు, నవ యువత నాయ కులు పగుడాకుల రవి, బొక్కి సాయిలు, ఎంగలి సిద్దు కోస్గి బాలప్ప, ఎంగలి నవీన్, ఎంగలి సురేందర్, చుక్క రాజు, చర్లపల్లి అంజి , చెవుల కృష్ణ, బొమ్మల పాడు శేఖర్ ,బీడీల రాజు, ఎడ్ల కురుమయ్య, దుబాయ్ రమేష్, పేట చంద్రప్ప, గుండెగారి కాశీనాథ్, గుండెగారి లక్ష్మయ్య, కే కృష్ణయ్య, తీగలి రాజు, చెవుల రవి , వేపూరు కాంతు రెడ్డి ,కంచె కుమార్ , బీడీల లక్ష్మణ్, బోడెం బాలు, రాము నాయక్ ,చుక్కఆశప్ప ,బొల్లు నరసింహులు, మంగలి యాదయ్య, చుక్క జనార్ధన్, వరుణ్ నాయక్, పగుడాకుల కుర్మయ్య, ,నక్క విజయ్, నక్క నరసింహులు, కోయిల కొండ ఆంజనేయులు, బీడీలు అశోక్, మంగలి సత్తి, బిజెపి, బిఆర్ఎస్ వార్డు సభ్యులు గాజుల భగవాన్ శంకర్, కమ్మరి మహేష్ ,కావ లినరసింహులు, ఈగలి వెంకటేష్ ,సాకలి రామ కృష్ణ ,సాఖ బాలస్వామి, కోసిగి లక్ష్మప్ప ,దాసరి రాము లు, పేందు చందులాల్, చామకూరనారాయణ ,చెవుల మల్లేష్ , భారతీయ జన తా పార్టీ, బిఆర్ఎస్ నాయ కులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

లోకల్ గైడ్ www.localguidenews.com
తెలంగాణ



## పట్టభద్రులవుతున్న ఎన్‌సీసీ క్యాడెట్లకు ఘన వీడ్కోలు

## లెఫ్టినెంట్ హోదా పొందిన ఏఎన్‌వో అజయ్ కుమార్‌కు సత్కారం



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): హైదరాబాదు లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో పట్టభద్రులవుతున్న ఎన్‌సీసీ క్యాడెట్లకు గురువారం ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా క్యాడెట్ల అంకితభావం, క్రమశిక్షణ, దేశసేవ పట్ల వారి నిబద్ధతను గుర్తుచేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు క్యాడెట్లను అభినందిస్తూ, ఎన్‌సీసీ శిక్షణ జీవన నైపుణ్యాలను పెంపొందిస్తుందని అన్నారు. కార్యక్రమంలో క్యాడెట్ల అనుభవాలు, ఆడియో- విజువల్ ప్రజెంటేషన్, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. చివరగా జ్ఞాపికల ప్రదానం, వందన సమర్పణ, గ్రూప్ ఫోటోతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్, అసోసియేట్ ఎన్‌సీసీ ఆఫీసర్ లెఫ్టినెంట్ ఎస్.అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నార.

## మాదారం సర్పంచ్ చొరవతో మంచినీటి సమస్యకు పరిష్కారం

-సర్పంచ్ ఉమా నరేష్

ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్ , ఏప్రిల్ 16 : కారేపల్లి మండలం మాదారం గ్రామ పంచాయతీలో నాలుగో , ఐదో వార్డులలో 30 సంవత్సరాల క్రితం వేసిన పైప్ లైన్ ల వలన గ్రామ పంచాయతీ ప్రజలు నీటి సమస్య తో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు . అలాగే పైపులలో పేరుకుపోయిన తెల్ల శుద్ధ వలనా నీటి సరఫరా లో తీవ్ర అంతరాయం గమనించిన సర్పంచ్ ఉమా నరేష్ . తక్షణమే కారేపల్లి మండల అధికారి మల్లెల రవీందర్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. వెంటనే స్పందించిన అధికారి మాదారం గ్రామంలోని పైపు లైనళ్లను క్షుణంగా పర్శిలించి మరమ్మాతులకు గ్రీన్ సిగ్నల్ ఇంచ్చినారు . అలాగే గ్రామంలోని ఇతరత్ర సమస్యలను మండల అధికారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది అనీ సర్పంచ్ వివరించడం జరిగింది .ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ప్రజలు , పాలకవర్గం సభ్యులు ఎం పీ డీ వో కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బానోత్ లాలు మంగ , వార్డ్ మెంబర్లు అజ్మీర బాలాజీ , అజ్మీర్ రజిని , వి. భారతి , అజ్మీర శారద భాను , బానోత్ సౌందర్య నాగేష్ , పంపు ఆపరేటర్ నాగేశ్వరరావు , మల్టీపర్పస్ సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

## అమర్ నాథ్ యాత్ర-2026 కు వెళ్లే యాత్రికులు తప్పనిసరి ఫిట్నెస్ సర్టిఫికెట్ పొందాలి.....

### జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నరేందర్

ఖమ్మం, ఏప్రిల్ -16:లోకల్ గైడ్ :తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు శ్రీ అమర్ నాథ్ యాత్ర-2026కు వెళ్లే యాత్రికులు తప్పనిసరి ఆరోగ్య ఫిట్నెస్ సర్టిఫికెట్ పొందాలని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నరేందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి యాత్రికునికి తమ ఆరోగ్య పరిస్థితి, వయస్సు, శారీరక సామర్థ్యాన్ని పరిశీలించుకొని, సంబంధిత వైద్యుల ద్వారా ఫిట్నెస్ సర్టిఫికేట్ పొందాలని, ఫిట్నెస్ సర్టిఫికెట్లు జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి, ఖమ్మం లోని రూమ్ నెం. 105-లా, ఫస్ట్ ఫ్లోర్ ఆరోగ్యశ్రీ రూమ్ లో జారీ చేస్తున్నట్లు తెలిపారు.ఫిట్నెస్ సర్టిఫికెట్ కొరకు యాత్రికులు తమతో పాటు ఆధార్ కార్డు/గుర్తింపు పత్రం, పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, అవసరమైన వైద్య వివరాలు తీసుకురావాలని, ఇతర వివరాల కొరకు ఫోన్ నెంబర్: 8555862801 నందు సంప్రదించాలని మెడికల్ సూపరింటెండెంట్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## నిన్న సూర్యాపేట సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన'






లోకల్ గైడ్ ఖమ్మం,' ఖమ్మం నగర కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు మహ్మద్ జావేద్ గారి పార్థివ దేహానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారు నివాళి అర్పించారు. ఖమ్మం పట్టణం రెడ్ హిల్స్ లోని మహ్మద్ జావేద్ గారి స్వగృహానికి వెళ్లిన మంత్రి గారు కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా జావేద్ గారు కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తు చేసుకోని మంత్రి గారు భావోద్వేగానికి లోనయ్యారు

## కల్లూరు మున్సిపాలిటీలో సుడిగాలి పర్యటన చేసిన....

సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్

.. ... ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల్లో మున్సిపాలిటీలో పాల్గొన్న.. ఎమ్మెల్యేరాగమయి దయానంద్ . ఎమ్మెల్యే రాగమయి దయానంద్ పర్యటన వివరాలు



కల్లూరు:లోకల్ గైడ్ : కల్లూరు మున్సిపాలిటీలో - సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి దయానంద్ ఆదేశాలు మేరకు కల్లూరు మున్సిపల్ చైర్మన్ మోహన్ నాయక్ ఆధ్వర్యంలో కల్లూరు మున్సిపాలిటీ కార్మికులకు నిత్యవసర సరుకులు, హ్యాండ్ బ్లౌజులు, సేఫ్టీ డ్రెస్సులు పంపిణీ చేసిన.,రాగమయి దయానం కల్లూరు మున్సిపాలిటీ 2 వార్డులో కప్పల బంధం రోడ్లో కోట తేజ, మల్లయ్య ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న .,రాగమయి దయానంద్ కల్లూరు పట్టణం, అంబేద్కర్ రోడ్ లో స్ఫూర్తి ఫౌండేషన్ ద్వారా పేద విద్యార్థిని,విద్యార్థులకు వారి చదువులు నిమిత్తం సహాయం కోసం 51,33,550 రూపాయలు స్కాలర్షిప్ చెక్కులను .,రాగమయి దయానంద్ ద్వారా అందించటం జరిగింది...... స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ శ్రీ వ్యాలీ గారిని, ప్రతినిధి రామారావు గారిని, ఫౌండేషన్ కమిటీని అభినందించారు. కల్లూరు పట్టణం - రైతు వేదిక లో " ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా " మండల స్థాయి సమావేశ కార్యక్రమంలో పాల్గొని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన 99 రోజుల ప్రణాళికలు ప్రతి గ్రామంలో పట్టణంలో, ప్రభుత్వ అధికారులు, సర్పంచులు మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కలిసి అభివృద్ధి కోసం ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారని తెలియజేశారు రాగమయి దయానంద్ స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కల్లూరు మండలం, రఘునాథ బంజర్ గ్రామం లో ప్రభుత్వ పాఠశాలకు 14 డబుల్ డెస్క్ బెంచీలను,రాగమయి దయానంద్ ద్వారా పాఠశాల కు అందించటం జరిగింది... స్ఫూర్తి ఫౌండేషన్ నిర్వహిస్తున్న పలు సేవా కార్యక్రమాలకు వారిని ప్రత్యేకంగా అభినంధించిన. రాగమయి దయానంద్ . రఘునాద బంజార్ గ్రామ అభివృద్ధికి పూర్తి సహాయ, సహకారాలు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుంది అని తెలియజేసిన.రాగమయి దయానంద్ కల్లూరు మండలం -- బోడేమల్లె గ్రామం లో కీ " శే " లు కునుసోతూ సోమ్లా నాయక్ గారి దశ దీన కర్మ కార్యక్రమం లో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించిన ...సత్తుపల్లి నియోజకవర్గం శాసన సభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్



ఈ కార్యక్రమం లో కల్లూరు మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవో, ఎమ్మార్వో ప్రభుత్వ అధికారులు, కల్లూరు మున్సిపల్ చైర్మన్ మోహన్ నాయక్, కల్లూరు చైర్మన్ భాగం నీరజ చౌదరి, మున్సిపల్ వైస్ చైర్మన్ కోటేశ్వరి, సీనియర్ నాయకులు పసుమర్తి చంద్రరావు, కల్లూరు మున్సిపల్ కౌన్సిలర్స్, కల్లూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉస్మాన్, రఘునదా బంజార్ సర్పంచ్ సుధా రాణి రానా,కల్లూరు పట్టణం మరియు కల్లూరు మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా,, యూత్, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు ...

## 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికతో సమగ్ర మార్పు తీసుకురావాలి.. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

గ్రామ, మండల స్థాయిలో ప్రజాపాలన కార్యక్రమాలు విజయవంతంగా అమలు

స్థానిక నాయకత్వాన్ని సమన్వయం చేసి సమస్యల పరిష్కారం వేగవంతం చేయాలి

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలి

సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేయాలి

కూసుమంచి మండల కేంద్రంలో విజయ రామ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన మండల స్థాయి ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్




కూసుమంచి,

ఏప్రిల్ -16:లోకల్ గైడ్ :జిల్లాలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యచరణతో గ్రామాలలో సమగ్ర మార్పు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.గురువారం కూసుమంచి మండల కేంద్రంలోని విజయరామ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన మండల స్థాయి ప్రజాపాలన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం మార్చి 6 నుండి ప్రతిష్టాత్మకంగా 99 రోజుల "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలోని ప్రతి అంశాన్ని ఖమ్మం జిల్లాలో ఇప్పటి వరకు విజయవంతంగా అమలు చేస్తున్నామని అన్నారు.ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఏప్రిల్ 2న గ్రామ స్థాయి కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించామని, అదే విధంగా మండల కేంద్రాల్లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికపై అవగాహన కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ఇటీవల గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలకు కొత్తగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు ఉత్సాహంతో ఉన్నారని, వారిని సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వ లక్ష్యాలను సాధించాలని ముఖ్యమంత్రి సూచించారని తెలిపారు.గ్రామాలు, మున్సిపల్ వార్డుల్లో ఉన్న సమస్యలను స్థానిక నాయకత్వంతోనే పరిష్కరించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం పెండింగ్ నిధులను విడుదల చేసిందని తెలిపారు. ప్రతి గ్రామంలో ఉన్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో గుర్తించి పరిష్కరించాలని, ముఖ్యంగా శానిటేషన్, వీధి దీపాల నిర్వహణ, మల్టీ పర్పస్ వర్కర్లకు సమయానికి వేతనాల చెల్లింపు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం క్రింద ప్రతి నియోజక వర్గానికి 3500 ఇళ్లు మంజూరు చేయగా, ఖమ్మం జిల్లాకు సుమారు 16 వేల 500 ఇళ్లు మంజూరయ్యాయని తెలిపారు. వీటిలో 2800 ఇళ్లు పూర్తయ్యాయని, 8200 ఇళ్లకు స్లాబ్ పనులు పూర్తయ్యాయని, తొందరలోనే సుమారు 10 వేల ఇళ్లు ప్రారంభోత్సవానికి సిద్ధమవుతాయని చెప్పారు. కూసుమంచి మండలంలో 690 ఇళ్లు మంజూరు కాగా, ఇంకా ప్రారంభం కాని 43 ఇళ్ల నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించేలా సర్పంచులు, స్థానిక నాయకులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి సోమవారం లబ్ధిదారులకు నిధులు విడుదల చేస్తున్నామని తెలిపారు.కూసుమంచి మండలంలో కొత్త జూనియర్ కాలేజీ, 100 పడకల ఆసుపత్రి నిర్మాణాలకు పునాది పడిందని, అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. అదే విధంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం, కొత్త రేషన్ కార్డులు, 500 గ్యాస్ సిలిండర్, వడ్డీ లేని రుణాలు,



క్వింటాల్‌కు 500 బోనస్, కల్యాణ లక్ష్మి వంటి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.కూసుమంచి మండలాన్ని ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ పథకాల అమలులో ఆదర్శంగా నిలపాలని జిల్లా కలెక్టర్ అన్నారు.ఈ సమావేశంలో పాలేరు నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ రమేష్, కూసుమంచి మండల ఇన్చార్జి ఎంపీడీవో రాజారావు, తహసీల్దార్ సైదులు, అగ్రికల్చర్ ఆఫీసర్ వాణి, హెచ్ ఓ అపర్ణ, ఎంఈఓ వీరస్వామి, ఐసిడిఎస్ ఉమా, వైద్యాధికారి డాక్టర్ సాయి, వెటర్నరీ డాక్టర్ నీలకంఠం, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## త్రివేణి లో హెచ్ పి వి వ్యాక్సిన్ అవగాహన సదస్సు - పాల్గొన్న డీఎంహెచ్ఓ




లోకల్ గైడ్' ఖమ్మం:త్రివేణి పాఠశాల లో హెచ్పీవీ వ్యాక్సిన్ అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ 15 సంవత్సరాల బాలికలందరూ కూడా తెలంగాణ ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఈ హెచ్ పి వి వ్యాక్సిన్ తీసుకొని గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ ను నిరోధించవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డి ఎం హెచ్ ఓ డాక్టర్ రామారావు మాట్లాడుతూ 14 15 సంవత్సరాల వయసులో బాలికలకు రోగనిరోధక శక్తి బలంగా ఉంటుంది ఆ సమయం లో ఈ వ్యాక్సిన్ తీసుకున్నట్లయితే భవిష్యత్తులో ఈ సర్వైకల్ క్యాన్సర్ నివారించవచ్చని, ఈ వ్యాక్సిన్ మూడు డోసులు గా తీసుకోవాలని వైద్యుల పర్యవేక్షణలో పూర్తి కోర్సు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే మన ఖమ్మం జిల్లాలో ఎక్కువ మంది బాలికలు ఈ వ్యాక్సిన్ తీసుకొని మన జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని తెలియజేశారు. ఈ వ్యాక్సిన్ పూర్తిగా గవర్నమెంట్ హాస్పిటల్ లో ఉచితంగా అందజేస్తారని, ప్రతి ఒక్క బాలిక ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ గవర్నమెంట్ బాలికల యొక్క సంరక్షణకై ఈ వ్యాక్సిన్ ని పూర్తి ఉచితంగా అందజేస్తున్నదని,తమ పాఠశాలలో ఇప్పటికే సుమారు 50 మంది బాలికలు ఈ వ్యాక్సిన్ వేయించుకున్నారని ఈ సందర్భంగా డిఎంహెచ్వో రామారావు పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ వారిని అభినందించారు. తదనంతరం పాఠశాల యాజమాన్యం డీఎంహెచ్ ఓ రామారావు ను శాలువా తో సత్కరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, వైస్ ప్రిన్సిపల్ ముస్తఫా స్వప్న క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థినులు పాల్గొన్నారు

## నిర్ణీత గడువు లోపు అభివృద్ధి పనులు పూర్తి చేయాలి.. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

కూసుమంచి లో 100 పడకల ఏరియా ఆసుపత్రి నిర్మాణానికి చర్యలు చేపట్టాలి

ఏదులాపురం మున్సిపాలిటీ లో చేపట్టిని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కాలేజ్, కూసుమంచి వంద పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, ఏప్రిల్ - 16:లోకల్ గైడ్ :పాలేరు నియోజకవర్గంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను వేగవంతంగా నియమిత గడువు లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.గురువారం పాలేరు నియోజకవర్గం పరిధిలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. ముందుగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మండల స్థాయి సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం కూసుమంచి మండల కేంద్రంలో 5 ఎకరాల విస్తీర్ణంలో 45 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న 100 పడకల ఏరియా ఆసుపత్రి నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో 108 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బాయ్స్, గర్ల్స్ హాస్టల్ భవనాలు, ప్రధాన భవన నిర్మాణాల పనుల నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు. పనులను నిర్ణీత సమయంలోపు పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రభుత్వం విద్య, వైద్య రంగాల అభివృద్ధిని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని ముందుకు సాగుతున్నదని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన ఉన్నత విద్య, మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని అన్నారు.జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణం పూర్తయితే స్థానిక యువతకు సాంకేతిక విద్య అందుబాటులోకి వచ్చి, వారి భవిష్యత్తుకు బలమైన పునాది ఏర్పడుతుందని అన్నారు. అదే విధంగా కూసుమంచిలో నిర్మిస్తున్న 100 పడకల ఏరియా ఆసుపత్రి పూర్తి కావడంతో పరిసర ప్రాంతాల ప్రజలకు తక్షణ, మెరుగైన వైద్య సేవలు అందుతాయని తెలిపారు.పనుల నాణ్యతపై ఎటువంటి రాజీ ఉండకూడదని, ప్రతి దశలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణాలు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో ఆలస్యం లేకుండా ముందస్తు ప్రణాళికతో అవసరమైన వనరులు సమకూర్చుకుని, నిర్ణీత గడువులోపే పూర్తి చేయాలని సూచించారు.అలాగే ప్రజలకు ఉపయోగపడే ఈ అభివృద్ధి పనులు త్వరగా పూర్తి అయితే ప్రభుత్వంపై ప్రజల విశ్వాసం మరింత పెరుగుతుందని, అందుకుగాను సంబంధిత శాఖల అధికారులు, కాంట్రాక్టర్లు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పారదర్శకతతో, బాధ్యతతో పనులు నిర్వహించడం ద్వారా జిల్లాను అభివృద్ధిలో ఆదర్శంగా నిలపాలని జిల్లా కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్ గౌడ్, పాలేరు నియోజకవర్గ స్పెషల్ అధికారి రమేష్, కూసుమంచి మండల తహసీల్దార్ సైదులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్న అభివృద్ధి శూన్యం



లోకల్ గైడ్' ఖమ్మం: పేదల ఇల్లు కూలగొట్టటమే కాంగ్రెస్ పతనానికి నాంది.. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ఈనెల 19న ఖమ్మంలో జరిగే బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి.. వైరా టౌన్.. పేమెంట్ కోటలో సీఎం అయిన రేవంత్ రెడ్డి నేను అందరినీ తొక్కుకుంటా వచ్చానని ప్రగల్బాలు పలుకుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లో వచ్చిన తరువాత చేసిన అభివృద్ధి పనులను చూపెట్టాలని తెలంగాణ రాష్ట్రంలో 10 సంవత్సరాలు బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన అప్పు కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర సంవత్సరంలో చేసిందని విమర్శించారు బుధవారం వైరాలోని స్థానిక కట్టా నరసింహారావు స్వగృహంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ అభివృద్ధి శూన్యమని పేదలు కట్టుకున్న ఇళ్లను కూల్చి దోచుకోవడమే వారి పరమ విధిగా మారిందని ఎద్దేవా చేశారు టిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల్లో చేసిన అభివృద్ధి గురించి ప్రజలే మాట్లాడుకుంటున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండున్నర సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రానికి చేసిన ప్రాజెక్టులు అభివృద్ధి పనులు వివరాలు తెలియజేయాలని అన్నారు ఖమ్మంలో వెలుగుమటలో భూదాన్ భూముల్లో ఇల్లు నిర్మించుకున్న 8 20 మందికి కేవలం 310 ఇల్లు మాత్రమే కేటాయించారని బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం అందరికీ ఇల్లు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు 33% మహిళా బిల్లు ప్రవేశపెడితే జిల్లాలో 15 నియోజకవర్గాలు ఏర్పడే అవకాశం ఉందని టిఆర్ఎస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తామని అన్నారు దేశంలో రాష్ట్రంలో త్వరలో పెను మార్పులు చోటుచేసుకుంటాయని పార్లమెంటు స్థానాలు అసెంబ్లీ స్థానాలు పెరుగుతాయి వాటి కనుగుణంగా టిఆర్ఎస్ పార్టీ పటిష్టంగా అడుగులు వేస్తుందని అన్నారు జిల్లాలో ముగ్గురు మంత్రులు స్వలాభం కోసం ధనార్జిననే ధ్యేయంగా పనిచేస్తున్నారని అన్నారు రెవెన్యూ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడే ధోరణి పూర్తిగా వ్యతిరేకంగా ఉందని కోటి రూపాయలు ఖర్చుపెట్టి వేలకోట్ల రూపాయలు టిఆర్ఎస్ ప్రభుత్వంలో నువ్వు తీసుకున్న మాట వాస్తవమా కాదా అని సూటిగా ప్రశ్నించారు సీతారామ ప్రాజెక్టు అంచనా పెంచి 19 వేల కోట్ల రూపాయలు ప్రజాదనాన్ని దోచుకోవడానికి సిద్ధమైంది కాంగ్రెస్ ప్రభుత్వం అని దీనిని అడ్డుకునేందుకు దశలవారీగా ఉద్యమాలు చేపడతామని అన్నారు ఈనెల 19న ఖమ్మంలో జరిగే ఆత్మీయ సమ్మేళనానికి ప్రతి కార్యకర్త హాజరుకావాలని ముఖ్యఅతిథిగా రాష్ట్ర మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు హాజరవుతున్నారని సకాలంలో టిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు హాజరుకావాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,ఖమ్మం బీఆర్ఎస్ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు నాయకులు కట్టా కృష్ణార్జునరావ్ వనమా విశ్వేశ్వరరావు బీఆర్ఎస్ మండల పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు,అప్పం సురేష్,కొణిజర్ల మండలం అధ్యక్షులు పోట్ల శ్రీనివాసరావు,వార్డు కౌన్సిలర్లు కట్టా స్వరూప రాణి,మాదినేని సునీత, దుర్గాప్రసాద్, దొంతబోయిన వెంకటేశ్వరరావు, కామినేని శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## వైరా పోలీస్ స్టేషన్ ఖమ్మం...



లోకల్ గైడ్' ఖమ్మం:రోడ్డు భద్రతను జీవనశైలిలో భాగం చేసుకోవాలని వైరా ఏసీపీ సారంగపాణి అన్నారు. గురువారం జరిగిన 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా, వైరా పోలీసుల ఆధ్వర్యంలో స్థానిక ప్రజలకు, ప్రభుత్వ ఉద్యోగులకు ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మితిమీరిన వేగం, నిర్లక్ష్యం, రోడ్డు భద్రతా నియమాలు పాటించకపోవడం వల్ల రోడ్డు ప్రమాదల్లో మరణాలు సంభవిస్తున్నాయని అన్నారు. హెల్మెట్లు, సీట్ బెల్టులు వాడటం యొక్క ప్రాముఖ్యతపై ఈ సందర్భంగా వివరించారు. కార్యక్రమంలో సిఐ వెంకటప్రసాద్, ఎస్సై రామారావు పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యం వల్ల పారిశుద్ధ్య కార్మికుడు ప్రమాదం




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి మున్సిపల్ సర్కిల్ పరిధిలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఓ పారిశుద్ధ్య కార్మికుడు తీవ్రంగా గాయపడిన ఘటన వెలుగులోకి వచ్చింది. తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కే యేసురత్నం, రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ వనంపల్లి జైపాల్ రెడ్డి గురువారం సనత్ నగర్ ఈఎస్ఐ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కార్మికుడు ఎం. రాజశేఖర్‌ను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..శేరిలింగంపల్లి పరిధిలో పారిశుద్ధ్య కార్మికునిగా గత 11 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఎం.రాజశేఖర్ (32), లింగంపల్లి పాపిరెడ్డి కాలనీ నివాసి అని తెలిపారు. ఆయనకు భార్యతో పాటు మూడు సంవత్సరాల చిన్నారి కుమార్తె ఉన్నారు. ఏప్రిల్ 12, 2026 ఆదివారం ఉదయం విధులకు హాజరైన రాజశేఖర్‌ను పాపిరెడ్డి కాలనీ కమాన్ వద్ద ఉన్న ఫ్లెక్సీలను తొలగించాలని శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్ (ఎస్ ఎఫ్ ఏ) వినయ్ ఆదేశించినట్లు పేర్కొన్నారు. అయితే ఫ్లెక్సీలు తొలగించడం అనేది ఎన్ఫోర్స్మెంట్ వాహన సిబ్బంది బాధ్యత అయినప్పటికీ, భద్రతా పరికరాలు లేకుండా రాజశేఖర్‌తో ఆ పని చేయించడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. సుమారు 20 అడుగుల ఎత్తులో ఉన్న కమాన్‌పై ఫ్లెక్సీలు తొలగించే సమయంలో సమీపంలో ఉన్న విద్యుత్ వైర్లకు తగిలి రాజశేఖర్‌కు కరెంట్ షాక్ తగిలింది. దీంతో ఆయన ఎత్తు నుండి కిందపడిపోయి తీవ్రంగా గాయపడి, కుడి కాలు విరిగింది. ఈ ఘటనపై ఇప్పటివరకు మున్సిపల్ అధికారులు బాధ్యత తీసుకోకపోవడం అన్యాయమని యూనియన్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. భద్రతా చర్యలు పాటించకుండా పనికి ఆదేశించిన ఆర్.ఎస్.పీ బాలరాజును తక్షణమే సస్పెండ్ చేయాలని, బాధిత కార్మికుడి కుటుంబానికి తగిన ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. లేదంటే కార్మికులతో కలిసి తీవ్ర స్థాయిలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# ప్రతిపక్ష కౌన్సిలర్ల గొంతునొక్కే ప్రయత్నం చేయడం సరికాదు...

......బీజేపీ సీనియర్ నాయకులు, కౌన్సిలర్లు.




నిర్మల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 16 (లోకల్ గైడ్):నిర్మల్ పట్టణ అభివృద్ధికి మంజూరైన పాత టెండర్లను రద్దు చేయడాన్ని నిరసిస్తూ మున్సిపల్ కార్యాలయం ఎదుట బీజేపీ కౌన్సిలర్ లు గురువారం ఆందోళన చేపట్టారు. మున్సిపల్ కమిషనర్, డీఈ, మున్సిపల్ చైర్ పర్సన్ సర్వసభ్య సమావేశానికి హాజరు కాకపోయినా వైస్ చైర్మన్ సమావేశాన్ని నిర్వహించి టెండర్లను రద్దు చేస్తున్నట్లు ప్రకటించడం ఏంటని ప్రశ్నించారు. మైనార్టీ వార్డుల్లో అధిక నిధులు పెంచి, బీజేపీ కౌన్సిలర్ వార్డులో నిధులు తగ్గించడం సరికాదని పేర్కొన్నారు. పట్టణ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు విన్నవిస్తే నిర్మల్ మున్సిపాలిటీకి రూ. 15 కోట్లు మంజూరు చేశారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, కౌన్సిలర్లు సాధాం స్వప్న అరవింద్, గంజి విజయ్ కుమార్ (రాజు), శ్రీరామోజీ నరేష్, కూన శశాంక్, హేమలత ముత్యం, ధర్మాజీ గారి రమ్య ఈశ్వర్, విఠల్, అయిండ్ల విజయలక్ష్మి (సాత్విక్), జింక సురేందర్, ఖమ్మం సురేందర్, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# చిన్న నిర్లక్ష్యం నిండు ప్రాణానికి ముప్పు రోడ్డు భద్రతపై ఎస్పీ రోహిత్ రాజు హెచ్చరిక

ఇల్లందులో ఘనంగా ఎరైవ్ ఎలైవ్ అవగాహన సదస్సు

500 మందికి పైగా వాహనదారులకు ఉచిత కంటి పరీక్షలు



భద్రాద్రికొత్తగూడెం, లోకల్ గైడ్ :మనం చేసే చిన్న చిన్న పొరపాట్లు, క్షణిక కాల నిర్లక్ష్యం మన కుటుంబాల్లో తీరని చీకట్లను నింపుతాయి. రోడ్డు భద్రత అనేది కేవలం నియమం కాదు, అది ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పిలుపునిచ్చారు. ?ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా పోలీస్ యంత్రాంగం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎరైవ్ ఎలైవ్ అవగాహన కార్యక్రమం జిల్లాలో ఉత్సాహంగా కొనసాగుతోంది. ఇందులో భాగంగా గురువారం ఇల్లందు సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో అయిత ఫంక్షన్ హాల్ నందు భారీ అవగాహన సదస్సు మరియు వాహనదారులకు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్పీ రోహిత్ రాజు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ?జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయంగా నాలుగవ రోజుకు చేరుకున్న ఈ కార్యక్రమంలో ఎస్పీ పలు కీలక అంశాలను ప్రస్తావించారు. గ్రామీణ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ప్రతి డ్రైవర్ డిఫెన్సివ్ డ్రైవింగ్ (రక్షణాత్మక డ్రైవింగ్) సంస్కృతిని అలవర్చుకోవాలని ఆయన కోరారు. అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, డ్రైవింగ్ చేస్తూ మొబైల్ ఫోన్ వాడటం వంటి అలవాట్లు మృత్యువుకు దారితీస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ప్రయాణించే లారీ, బస్సు డ్రైవర్లకు స్పష్టమైన చూపు ఉండటం అత్యంత ఆవశ్యకమని, చూపు మందగిస్తే సిగ్నల్స్ మరియు రోడ్డు మలుపులు గుర్తించలేక ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు. ప్రమాదం ఎప్పుడు, ఎలా జరుగుతుందో ఊహించలేం. అందుకే నివారణ ఒక్కటే మార్గం. డ్రైవర్లు తమ ఆరోగ్యాన్ని, ముఖ్యంగా కంటి చూపును నిర్లక్ష్యం చేయవద్దని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. ?ఈ శిబిరంలో సుమారు 500 మందికి పైగా స్థానికులు, వాహనదారులు పాల్గొన్నారు. అనుభవజ్ఞులైన వైద్య బృందం ఆధునిక పరికరాలతో పరీక్షలు నిర్వహించి, దృష్టి లోపం ఉన్నవారికి ఉచితంగా కళ్లద్దాలు మరియు మందులను పంపిణీ చేశారు. పోలీసుల చొరవతో తమకు కంటి పరీక్షలు నిర్వహించడం పట్ల వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు. ?ఈ కార్యక్రమంలో ఇల్లందు సబ్ డివిజన్ పోలీసు అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు మరియు పెద్ద సంఖ్యలో వాహనదారులు పాల్గొన్నారు.

# విశ్వనాథ్ పూర్ గ్రామ ప్రజల త్రాగునీటి సమస్యకు పరిష్కారం

సొంత నిధులతో బోర్ వేయించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



లోకల్ గైడ్ న్యూస్ కొందుర్గు: కొందుర్గు మండలంలో విశ్వనాథ్ పూర్ గ్రామపంచాయతీలో మంచి నీటి సమస్య ఉందని గ్రామ సర్పంచ్ సుందు శ్రీలత రాములు మరియు గ్రామ ప్రజలు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి దృష్టికి గ్రామంలోని నీటి సమస్యను వివరించడంతో స్పందించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి గ్రామంలోని ప్రజలకు ఎలాంటి నీటి యిబ్బంది రావొద్దనె మంచి మనసాసుతో ప్రభుత్వం నుండి నిధులు రాకున్నా తన సొంత నిధులతొ బోర్ వేయిస్తాని మాటిచ్చారు.దానికి అనుగుణంగా ఈ రోజు గురువారం విశ్వనాథ్ పూర్ గ్రామంలో బోర్ పనులు మొదలు పెట్టడంతో గ్రామ ప్రజలు నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ.. మా గ్రామం నీటి సమస్య కు బోర్ వేయడం పట్ల నవీన్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నాము అని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శ్రీలత రాములు,మాజీ జడ్పీటీసీ తనయుడు రామకృష్ణ, కొందుర్గు గ్రామ సర్పంచ్ చౌడపూర్ ప్రభాకర్,ఉమెంతల్ సర్పంచ్ జ్యోతి శ్రీనివాస్ రెడ్డి,మహాదేవ్ పూర్ గ్రామ సర్పంచ్ అనూష రవీందర్ రెడ్డి,ముష్టిపల్లి సర్పంచ్ కన్న జంగయ్య,ఎదిర సర్పంచ్ విజయ లక్ష్మి దామోదర్ రెడ్డి,మల్కాపహాడ్ సర్పంచ్ రవి నాయక్,ఉప సర్పంచులు చంద్ర శేఖర్,రాజకీయ నాయకులు వార్డు మెంబెర్స్ నర్సింహా రెడ్డి,వార్డు సభ్యులు పి. రమేష్, పి.శ్యామలమ్మ, మల్లయ్య, సునీత రాజు, అనురాధ, శ్రీను ,కొందుర్గు వార్డు సభ్యులు బొజ్జు గారి వసూరి, గణేష్,ఖాబీర్ దాస్,మండల మాజీ సర్పంచ్ అయోధ్య పూర్ గోపాల్ నాయక్, మాజీ ఉప సర్పంచ్ రవీందర్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు యాదయ్య,కొందుర్గు మండల బీసీ సెల్ అధ్యక్షులు కుమ్మరి బాలరాజ్, రాములు, జిల్లేడు చౌదరి గూడ మండల మాజీ సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు మీదిగడ్డ బాబురావు,మాజీ సర్పంచ్ హరినాయక్,మాజీ ఎంపీటీసీ రమేష్,మాజీ దీ=హా పార్టీ అధ్యక్షులు కోనేరు నర్సింగ్ రావు, చింటూ నాయక్, పేరుమల్ రెడ్డి, మురళిదర్ రెడ్డి,సుండు నర్సింలు, కృష్ణ య్య గౌడ్,పుట్ట రాంచంద్రి, కుమ్మరి శ్రీనివాస్, ధర్మ, కృష్ణ య్య, పవన్ కుమార్ గౌడ్, వెంకన్న, కృష్ణ, కుర్వ లక్ష్మయ్య, లతీఫ్, రాంచేందర్, తదితరులు పాల్గొన్నారు..

# ప్రతి పంచాయతీని మోడల్ గ్రామం గా తీర్చిదిద్దాలి అధికారులు క్షేత్రస్థాయిలో బాధ్యతగా పనిచేయాలి

అనంతారం ఫ్లోరైడ్ సమస్యపై కలెక్టర్ అంకిత్ సీరియస్

జూలూరుపాడులో ఘనంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మండల సభ



భద్రాద్రికొత్తగూడెం, లోకల్ గైడ్ : ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రతి గడపకూ చేరాలని, అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ప్రతి గ్రామపంచాయతీని ఆదర్శవంతమైన మోడల్ గ్రామంగా మార్చాలని జిల్లా కలెక్టర్ అంకిత్ పిలుపునిచ్చారు. గురువారం జూలూరుపాడు రైతు వేదికలో నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ మండల స్థాయి సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కార్యక్రమం ప్రారంభంలో రాష్ట్ర గీతాన్ని ఆలపించిన అనంతరం, ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించి సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల పనితీరును సమీక్షించిన కలెక్టర్, అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ?సభలో కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం రూపొందించిన 99 రోజుల ప్రణాళికలో భాగంగా ఇప్పటికే గ్రామసభలు, శిక్షణలు పూర్తి చేశామన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ మొదలవుతున్నందున, రైతులు ఇబ్బంది పడకుండా ముందస్తు బుకింగ్‌పై అవగాహన కల్పించాలని సూచించారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజన మెనూ కచ్చితంగా పాటించాలని, డ్రాపౌట్ విద్యార్థులను గుర్తించి తిరిగి బడిలో చేర్పించాలని ఆదేశించారు. వేసవి దృష్ట్యా ఆసుపత్రుల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని, చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా వినూత్న ఆలోచనలతో ప్రమాదాల నివారణకు కృషి చేయాలన్నారు. ?సభలో అనంతారం గ్రామ ప్రజాప్రతినిధులు భూగర్భ జలాల్లో ఫ్లోరైడ్ కారణంగా కిడ్నీ వ్యాధులు పెరుగుతున్నాయని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై తక్షణమే స్పందించిన కలెక్టర్, మిషన్ భగీరథ అధికారులను ఆదేశిస్తూ ఆ గ్రామానికి తక్షణమే సురక్షితమైన మంచినీటి సరఫరాను పునరుద్ధరించాలని, నిర్లక్ష్యం వహించకూడదని స్పష్టం చేశారు. ?గ్రామస్థాయిలో సర్పంచులు, కార్యదర్శులు కీలక పాత్ర పోషించాలని, ప్రభుత్వ నిధులను సద్వినియోగం చేస్తూ గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో తాళ్లూరి రవి, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# మిడ్జిల్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా ఎడ్ల శంకర్ ఏకగ్రీవ ఎన్నిక



మిడ్జిల్ఏప్రిల్ 16(లోకల్ గైడ్ ):మిడ్జిల్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా ఎడ్ల శంకర్ ముదిరాజ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన సర్పంచులు సమావేశమై, గ్రామాల సమస్యలను సమగ్రంగా చర్చించారు.ఈ సందర్భంగా గ్రామాల్లో ఉన్న సమస్యలను స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని సర్పంచులుఅభిప్రాయపడ్డారు. అనంతరం సంఘం కమిటీని కూడా ఏకగ్రీవంగా ఎంపిక చేశారు.సంఘ ఉపాధ్యక్షులుగా మహిన్ షేక్ జహంగర్, బొల్గం నాగరాజు; కోశాధికారులుగా సువర్ణమ్మ; ప్రధాన కార్యదర్శులుగా రాములు, శ్రీశైలం యాదవ్; కార్యదర్శి సభ్యులుగా రాజునాయక్, మణిశంకర్; గౌరవ సభ్యులుగా అంజన్ రెడ్డి, మాధురి మల్లేష్‌లను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు సుజాత, మంగమ్మ, వెంకట్ రాములు, శశికళ తదితరులు పాల్గొన్నారు.

# మాటేడు గ్రామాన్ని సందర్శించిన రిటైర్డ్ ఇండియన్ రెవెన్యూ సర్వీస్ అధికారి




తొర్రూరు,(లోకల్ గైడ్ )మాటేడు గ్రామానికి చెందిన కల్వకొలను బాలకిషన్ రాజు ఇండియన్ రెవెన్యూ సర్వీసు లో జీఎస్టీ కమీషనర్‌గా 33 సంవత్సరాల పాటు విశిష్ట సేవలందించి, పదవీ విరమణ అనంతరం తన స్వగ్రామమైన మాటేడును సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన తాను చదువుకున్న పాఠశాల, గ్రామ దేవాలయం, గవర్నమెంట్ సబ్ సెంటర్‌ను సందర్శించారు. పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని చిన్నారులతో మమేకమయ్యారు.తన చిన్ననాటి అనుభవాలను గుర్తు చేసుకుంటూ,ఏడవ తరగతి వరకు గ్రామంలో చదివి, 8వ తరగతి నుండి తొర్రూరు పాఠశాలకు నడుచుకుంటూ వెళ్లి చదివాను. కష్టపడి చదివి యూపీఎస్సీలో మంచి ర్యాంక్ సాధించి ఇండియన్ రెవెన్యూ సర్వీస్ లో చేరాన ని తెలిపారు.ఈ విజయానికి తన తల్లిదండ్రులు, గురువులే కారణమని కృతజ్ఞతతో గుర్తు చేసుకున్నారు.ఆ రోజుల్లో స్కూల్ బ్యాగులు కూడా లేని పరిస్థితులను గుర్తుచేసుకుంటూ, సుమారు లక్షరూపాయల విలువైన పాఠశాల బ్యాగులను విద్యార్థులందరికీ అందజేశారు.విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరాలని, అప్పుడు మాత్రమే తల్లిదండ్రులకు, గురువులకు, గ్రామానికి నిజమైన రుణం తీర్చుకున్నవారమవుతామని అన్నారు.తదుపరి ప్రైమరీ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి, వారికి లంచ్ బాక్సులు అందజేశారు. పాఠశాల అవసరాల కోసం ఎల్లప్పుడూ ముందుంటానని హామీ ఇచ్చారు.గ్రామంలోని గవర్నమెంట్ సబ్ సెంటర్‌ను సందర్శించి, అవసరమైన వైద్య పరికరాలను అందిస్తానని తెలిపారు.గ్రామ ప్రజలను కలుసుకుంటూ తన చిన్ననాటి జ్ఞాపకాలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎన్ సునీల్ కుమార్, జిల్లా సి డబ్ల్యూ సి చైర్‌పర్సన్ డాక్టర్ నాగవాణి, మాజీ సర్పంచ్ పినాకపాణి, రిటైర్డ్ హెడ్మాస్టర్లు నరసింహారెడ్డి, భాస్కరాచారి, జనార్ధన్ రాజు, లేగల వెంకటరెడ్డి, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఉప్పలయ్య, రిటైర్డ్ టీచర్ రాజగోపాలచారి, సూర హరికృష్ణ, బుర్ర సురేష్, ఉపాధ్యాయులు, గ్రామ ప్రముఖులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కొందుర్గు మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా టి. విక్రమ్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక



లోకల్ గైడ్ న్యూస్ కొందుర్గు : కొందుర్గు మండల సర్పంచుల సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొందుర్గు మండలంలోని గంగన్నగూడ గ్రామ సర్పంచ్ టి. విక్రమ్ రెడ్డిని మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా మండలంలోని సర్పంచులందరూ సమిష్టిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల నూతన కమిటీని కూడా ప్రకటించారు.నూతన కార్యవర్గ వివరాలు:మండల అభివృద్ధి మరియు సర్పంచుల సంక్షేమం ధ్యేయంగా ఈ క్రింది వారు బాధ్యతలు స్వీకరించారు: అధ్యక్షులు : టి. విక్రమ్ రెడ్డి (గంగన్నగూడ సర్పంచ్)ఉపాధ్యక్షులు: గోపాల్ నాయక్ప్రధాన కార్యదర్శి: బోయ అశోక్ (పర్వతాపూర్ సర్పంచ్)కార్యదర్శి: చర్లగూడ శారద నర్సింలు (లాలాపేట్ సర్పంచ్)కోశాధికారి: రాజు, పత్తి శ్రీశైలం, జ్యోతికార్యవర్గ సభ్యులు: పసుపుల అనుష అమరేందర్ రెడ్డి, బేగరి రమేష్, మల్లని యాదయ్య.సమస్యల పరిష్కారమే నా ధ్యేయం: విక్రమ్ రెడ్డిఈ సందర్భంగా నూతన అధ్యక్షులు విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు మండలంలోని సర్పంచులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి, అలాగే మండల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అందరినీ సమన్వయం చేసుకుంటూ సంఘం బలోపేతానికి పాటుపడతానని పేర్కొన్నారు.పాల్గొన్న ముఖ్య నాయకులు:ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దామోదర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, జాంగిర్, పద్మా రెడ్డి, టి. కృష్ణారెడ్డి, రవి, రమేష్, జ్యోతి, శ్రీనివాస్ రెడ్డి, జంగమ్మ, శేఖర్ రెడ్డి, యాదయ్య, యాదమ్మ తదితరులు పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు..

# వలసలు ఆగేనా.. ప్రాణాలు కాపాడేనా?

లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ సాధనకై ఏఐఎస్ఎఫ్ ఆకాష్ నాయక్ గళం



(లోకల్ గైడ్ షాద్ నగర్)జిల్లేడు చౌదరి గూడెం మా ప్రాంతం నుంచి వలసలు ఆగేది ఎప్పుడు?.. మా బిడ్డలు మృతదేహాలై తిరిగి రావడం ఆగేది ఎప్పుడు? అంటూ ఏఐఎస్ఎఫ్ నాయకుడు ఆకాష్ నాయక్ ప్రభుత్వాన్ని నిలదీశారు. ఉమ్మడి మహబూబ్నగర్ పెండింగ్ ప్రాజెక్టుల సంయుక్త కార్యాచరణ కమిటీ (జేఏసీ) బృందంతో కలిసి లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణ ప్రాంతాన్ని సందర్శించిన ఆయన, పాలకుల నిర్లక్ష్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.సాగునీరు లేకపోవడం, స్థానికంగా ఉపాధి అవకాశాలు లేకపోవడం వల్ల గిరిజన తండాల నుంచి వేలాది మంది యువకులు ముంబై, పుణే వంటి మహానగరాలకు వలస వెళ్తున్నారని ఆయన పేర్కొన్నారు. అక్కడ ప్రమాదాలకు గురై కొందరు ప్రాణాలు కోల్పోయి, మృతదేహాలుగా స్వగ్రామాలకు చేరుతున్న ఘటనలు హృదయ విదారకమని ఆవేదన వ్యక్తం చేశారు.లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ పూర్తయితేనే ఈ ప్రాంతానికి జీవం వస్తుందని, వలసలు తగ్గుతాయని ఆకాష్ నాయక్ స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ఈ ప్రాజెక్టును నిర్మిస్తామని చెప్పి ఆలస్యం చేయగా, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేకపోయిందని విమర్శించారు.బడ్జెట్‌లో నిధుల కేటాయింపులు లేకపోవడం, క్షేత్రస్థాయిలో పనులు ప్రారంభం కాకపోవడం వల్ల ఈ ప్రాజెక్టు కేవలం ప్రకటనలకే పరిమితమైందని ఎద్దేవా చేశారు. జిల్లేడ్ చౌదరిగూడ, ఫరూఖ్‌నగర్ మండలాల ప్రజల సమస్యలను పట్టించుకునే పరిస్థితి లేదని ఆరోపించారు.ప్రభుత్వం వెంటనే లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణానికి పరిపాలనా అనుమతులు (ప్రభుత్వ ఉత్తర్వులు) జారీ చేసి పనులు ప్రారంభించాలని, వలసలను నిరోధించేందుకు ప్రత్యేక ఉపాధి ప్రణాళికను ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రజాప్రతినిధులు తమ భేదాభిప్రాయాలను పక్కనపెట్టి ప్రాంత అభివృద్ధి కోసం ఐక్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు.లేకపోతే, ఉమ్మడి మహబూబ్నగర్ పెండింగ్ ప్రాజెక్టుల సంయుక్త కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో తండాల నుంచి 'జల పోరు'ను ఉధృతం చేస్తామని ఆకాష్ నాయక్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జేఏసీ సభ్యులు, స్థానిక గిరిజన యువత, రైతులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల పర్యవేక్షణకు ఏఎల్ఎంఎస్ కమిటీల చొరవ చూపాలి

ఐసీడీఎస్ సూపర్వైజర్ పుష్పావతి



ములుగు జిల్లా, కన్నాయిగూడెం, ఏప్రిల్ 16((లోకల్ గైడ్):ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక (99 రోజుల ప్రత్యేక కార్యాచరణ)లో భాగంగా గురువారం కన్నాయిగూడెం కేంద్రంలోని రైతువేదికలో మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల అభివృద్ధి అధికారి సాజిదా బేగం అధ్యక్షత వహించగా, మండల తహశీల్దార్ సర్వర్, వ్యవసాయ అధికారి మహేష్, విద్యా శాఖాధికారి సాంబశివరావు, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ పుష్పావతి మాట్లాడుతూ, ఐసీడీఎస్ ద్వారా అందిస్తున్న సేవలను వివరించారు. గ్రామస్థాయిలో అంగన్వాడీ స్థాయి మానిటరింగ్ కమిటీ (ఏఎల్ఎంఎస్) చైర్మన్గా సర్పంచులు అంగన్వాడీ కేంద్రాల పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అలాగే పోషకాహార లోపంతో బాధపడుతున్న ఎస్ఏఎం, ఎమ్ఏఎం పిల్లలను సాధారణ స్థితికి తీసుకురావడానికి ప్రత్యేక చర్యలు తీసుకొని, పోషకాహార లోపం లేని మండలంగా కన్నాయిగూడెంను తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా బాలల పరిరక్షణ విభాగం నుండి పరిరక్షణ అధికారి ఎన్. హరికృష్ణ మాట్లాడుతూ, గ్రామస్థాయిలో బాలల సమస్యల పరిష్కారానికి గ్రామ బాలల పరిరక్షణ కమిటీ (వీసీపీసీ) కీలకమని తెలిపారు. ఈ కమిటీలో సర్పంచ్ చైర్మన్గా, అంగన్వాడీ టీచర్ కన్వీనర్గా, వివిధ వర్గాల ప్రతినిధులు సభ్యులుగా ఉంటారని పేర్కొన్నారు. ప్రతి నెలా ఈ కమిటీ సమావేశాలు నిర్వహించి బాల్య వివాహాలు నివారించడం, బాలలపై వేధింపులు లేకుండా చూడడం, బాల కార్మిక వ్యవస్థను అరికట్టడం, ముఖ్యంగా పిల్లలు చదువు మానకుండా పాఠశాలలకు వెళ్లేలా చూడడం ద్వారా గ్రామాలను బాలలకు అనుకూలంగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల సిబ్బంది, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ప్రతినిధి బి. రాజు తదితరులు పాల్గొన్నారు.

# వాలీబాల్ టౌర్నమెంట్‌ను ప్రారంభించిన

బిజెపి సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి





( లోకల్ గైడ్ షాద్ నగర్)ప్రధాన మంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా షాద్ నగర్ పట్టణంలోనీ 7వ వార్డ్ ఈశ్వర్ కాలనీలో చెవుల బాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్‌ను బిజెపి సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి గారు ఘనంగా ప్రారంభించారు.విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి వ్యక్తి శారీరకంగా, దృడంగా ఉండాలంటే క్రీడలు ఎంతో అవసరం అని అన్నారు.యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రీడలపై ద్రుష్టి పెట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ వంశీ కృష్ణ,,శ్యామ్ సుందర్ రెడ్డి, మెడిగే పెంటయ్య,కుడుముల బాల్ రాజ్ మరియు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు..

# తెలంగాణ--ఏపీ విభజనపై వివాదాస్పద వ్యాఖ్యలు బీజేపీ ఎంపీపై బీఆర్ఎస్ ఆగ్రహం



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) ఏప్రిల్16:లోక్‌సభలోతెలంగాణ--ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజనను భారత్--పాకిస్థాన్ విభజనతో పోల్చినట్లు ఆరోపణల నేపథ్యంలో కర్ణాటక బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ పార్టీ సిద్దిపేట యువ నాయకులు తీవ్రంగా స్పందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇటువంటి వ్యాఖ్యలు తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని, రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలను అవమానించే విధంగా ఉన్నాయని అన్నారు. పార్లమెంట్‌లో ఆమోదించిన చట్టాలను తిరిగి అదే వేదికపై అవమానించడం సరైన పద్ధతి కాదని విమర్శించారు.అలాగే తెలంగాణ నుంచి ఎన్నికైన బీజేపీ ఎంపీలు ఈ విషయంపై స్పందించకపోవడం బాధాకరమని, ప్రజల భావోద్వేగాలను పట్టించుకోకుండా నిశ్శబ్దంగా ఉండటం తగదని పేర్కొన్నారు. ఇటువంటి వ్యాఖ్యలు ఒక్క వ్యక్తి అభిప్రాయం కాదని, కేంద్ర నాయకత్వ ధోరణినే ప్రతిబింబిస్తోందని ఆరోపించారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు రాజ్యాంగబద్ధంగా జరిగిందని, అప్పట్లో బీజేపీ కూడా మద్దతు ఇచ్చిందని గుర్తు చేశారు. ఇప్పుడు అదే అంశాన్ని వివాదాస్పదంగా ప్రస్తావించడం రాజకీయ ప్రయోజనాల కోసమేనని విమర్శించారు.ఈ సందర్భంగా తెలంగాణను భారత్--పాకిస్థాన్‌తో పోల్చడం దేశ సమగ్రతకు కూడా విరుద్ధమని పేర్కొంటూ, బీజేపీ నాయకులు ఇలాంటి వ్యాఖ్యలు చేయకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సిద్దిపేట నియోజకవర్గ అధ్యక్షులు నిమ్మ రజినీకాంత్ రెడ్డి, నరేందర్ రెడ్డి (సర్పంచ్)తో పాటు బోగారి చరణ్, సామలసాయి ప్రేమ్, బైరి వెంకట్, సతీష్, సాయి గౌడ్, నాగరాజు, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా బాంధవుడు, పేదల పక్షపాతి, ప్రముఖ సమాజ సేవకుడు పల్లా కిరణ్ పుట్టినరోజు సందర్భంగా పల్లా కిరణ్ సైన్యం ఆధ్వర్యంలో అనాధలకు, నిరుపేదలకు,

అభాగ్యులకు, వృద్ధులకు పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు వారి మధ్యలోనే పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం జరిగింది.



ఖమ్మం :లోకల్ గైడ్ :నగరంలో ప్రముఖ సమాజ సేవకుడు పల్లా కిరణ్ పుట్టినరోజు సందర్భంగా పల్లా కిరణ్ బాటలో నడుస్తూ.. పల్లా కిరణ్ సైన్యం ఆధ్వర్యంలో సెయింట్ మేరీస్, అనాధ బాలికల ఆశ్రమంలో అనాధ పిల్లల సమక్షంలో బర్త్డే కేక్ కట్ చేసి, పిల్లలకు రుచికరమైన అల్పాహారం ఏర్పాటు చేయడం జరిగింది. మిషన్ హాస్పిటల్ ప్రాంగణంలో అనాధ వృద్ధుల ఆశ్రమంలో వృద్ధులకు ఉచితంగా కాటన్ చీరలు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం గవర్నమెంట్ హాస్పిటల్లో క్షయ (టీబీ ) మరియు క్యాన్సర్ వ్యాధులతో బాధపడుతున్న నిరుపేద పేషెంట్స్ కు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా రోడ్డు పక్కన గుడిసెలు వేసుకొని నివసిస్తున్న ఎవరూ లేని నిరుపేద మహిళలకు బియ్యం, నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పల్లా కిరణ్ సైన్యం సభ్యులు 50 మంది వరకు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లా కిరణ్ సైన్యం సభ్యులను ప్రశంసలు కురిపిస్తూ, ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా పల్లా కిరణ్ మాట్లాడుతూ, గత 20 సంవత్సరాలుగా వివిధ వర్గాల ప్రజల కోసం అనేక సేవా కార్యక్రమాలు ఉదాహరణకు సంవత్సరానికి 2 రెండు సార్లు ఉచిత మోగా వైద్య శిబిరం నిర్వహించుట, కరోనా సమయంలో 3000 మందికి మామిడికాయ పచ్చడి పంపిణీ, ప్రైవేటు టీచర్స్ మరియు పేదలకు బియ్యం, నిత్యవసర సరుకులు పంపిణీ, వరదల సమయంలో నిత్యం అందుబాటులో ఉంటూ వరద బాధితులకు ఆహారం, నీరు, నిత్యవసర సరుకులు మరియు బట్టలు పంపిణి ఇలా అన్ని వర్గాల ప్రజలకు అనేక సందర్భాల్లో అన్న దానాలు, నిరుపేద విద్యార్థిని, విద్యార్థులకు ప్రాథమిక మరియు ఉన్నత విద్య కొరకు ఆర్థిక సహాయం. వృద్ధులకు, వికలాంగులకు, మహిళలకు, అనాధ బాలబాలికలకు మరియు యువతకు నిత్యం అనేక విధాలుగా అండగా ఉంటూ సహాయ సహకారాలు అందిస్తు అండగా ఉండడం సంతోషంగా ఉన్నదని వ్యక్తం చేశారు.

# మహిళలందరూ అక్షరాస్యులు గా అభివృద్ధి చెందాలి
# రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ దివ్య దేవరాజ్.

రంగారెడ్డి జిల్లా బ్యూరో, (లోకల్ గైడ్ ): మహిళలందరూ అక్షరాస్యులుగా అభివృద్ధి చెందాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ దివ్య దేవరాజ్ అన్నారు. 99 రోజుల ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం ఫరూక్ నగర్ మండలం కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి సమావేశంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ దివ్య దేవరాజ్, జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి, స్థానిక శాసన సభ్యులు వీర్లపల్లి శంకరయ్య తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి రాష్ట్ర గీతంతో మండల సభను ప్రారంభించారు. ఈ





సందర్భంగా ఎంపీడీవో ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. మండల సభ లో ఏర్పాటు చేసిన వివిధ శాఖల స్టాల్ లు పంచాయతీ రాజ్ కమిషనర్, కలెక్టర్, స్థానిక శాసన సభ్యులు సందర్శించారు. అనంతరం వివిధ శాఖల మండల అధికారులు వారి పరిధిలో అమలవుతున్న సంక్షేమ పథకాల అమలు తీరును క్షుణ్ణంగా వివరించారు. రైతు రుణ మాఫీ, రైతు బీమా, ఇందిరమ్మ ఇళు ్ల, స్వయం సహాయక సభ్యులకు మంజూరైన వడ్డీ లేని రుణాల వివరాలు, కొత్త రేషన్ కార్డులు, పాస్ బుక్కులు, సన్న బియ్యం పంపిణీ, వైద్య సేవలు, తదితర పథకాలకు సంబంధించి లబ్ధిదారుల పూర్తి వివరాలను మండల ప్రజలకు తెలియజేశారు. అదే విధంగా నూతన పథకాలైన ముఖ్యమంత్రి అల్పాహారం పథకం, ఇందిరమ్మ జీవిత కుటుంబ బీమా, మధ్యాహ్న భోజన పథకం - ఇంటర్మీడియట్ కు విస్తరణ, విభిన్న ప్రతిభావంతులైన ఇంటర్మీడియట్ విద్యార్థులకు మోటారు వాహనాలు, పంటల వైవిధ్యం, సహజ సేంద్రీయ వ్యవసాయం పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా దివ్య దేవరాజ్ మాట్లాడుతూ మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఇప్పటికి తెలంగాణలోని 558 మండలాలలో మహిళలను బస్సులకు యజమానులను చేసినట్లు వెల్లడించారు. కొత్త బస్సులను కొనుగోలు చేయాలన్న, కాంట్రాక్టు పద్ధతిలో బస్సులు తీసుకోవాలన్న ఖర్చుతో కూడుకున్న వ్యవహారం కాబట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ బాధ్యతలను మహిళలకు అప్పగించి ఉపాధి దిశగా వారిని ముందడుగు వేయించడమే కాకుండా బస్సుల కొరత కూడా తీర్చే ప్రయత్నం చేస్తున్నారని వెల్లడించారు. కేవలం బస్సులు మాత్రమే కాకుండా సోలార్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులను కూడా మహిళలకు అందిస్తున్నామని వెల్లడించారు. మహిళా సంఘాల భవనాలను కూడా ప్రభుత్వం పెద్ద ఎత్తున నిర్మాణం తలపెట్టిందని. ఇందులో భాగంగా మూడు నెలల్లో 8000 భవనాలను నిర్మించేందుకు శ్రీకారం జరిగిందని అన్నారు. పలు గ్రామాలలో గ్రామపంచాయతీ ద్వారా మహిళా సంఘానికి స్థలాన్ని మహిళలు తమ హక్కుగా తీసుకున్నరని, మహిళలలో అక్షరాస్యతను పెంచే కార్యక్రమాలను కూడా పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు ఆమె వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల ప్రగతిలో సర్పంచ్ ల పాత్ర చాలా కీలకమని, 15వ ఆర్థిక సంఘం నిధులను ఉపయోగించుకొని సర్పంచులు గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా పని చేయాలని అన్నారు. ఇటీవల వాహనాలు విపరీతంగా పెరిగి, ట్రాఫిక్ సమస్యల కారణంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, వీటిని నివారించే దిశగా ప్రజలు, అధికారులు, పోలీసులు అప్రమత్తంగా ఉండాలని, హెల్మెట్, సీటు బెల్ట్ ప్రతి ఒక్కరు విధిగా పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చునని, ప్రతి ఒక్కరు హెల్మెట్ వాడకం ద్వారా ప్రమాదాల నివారణకు సహకరించాలని, కోరారు. అదేవిధంగా మద్యం తాగి వాహనాలు నడపడం, అతివేగంగా వెళ్లడం వంటివి నివారించుకోవాలని అన్నారు. ఇలాంటివి చోటు చేసుకోకుండా పోలీసులు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణ కార్యక్రమం యుద్ధప్రాతిపదికన కొనసాగుతుందని, వర్షాకాలం వస్తే ఇబ్బందులు ఎదురవుతాయని ఉద్దేశంతో వేసవిలోనే అన్ని ఇండ్లను పూర్తిచేసే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు వివరించారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించేలా అధికారులు పని చేయాలని సూచించారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కొరకు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరాలని ఆ దిశగా అందరూ పని చేయాలని అన్నారు. జిల్లాలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యచరణ పక్కాగా అమలు చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు చాలా వరకు ఇప్పటికే పూర్తి కాగా మిగిలినవి చివరి దశలో ఉన్నాయని తెలిపారు. అతి త్వరలో మిగతా వాటిని కూడా పూర్తి చేస్తామని వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి సంబంధించి ఎలాంటి సమస్యలు సర్పంచ్లు తన దృష్టికి తెచ్చిన వెంటనే స్పందిస్తున్నానని ఆయన వెల్లడించారు. అదేవిధంగా ప్రజా పాలనలో భాగంగా 99 రోజుల కార్యక్రమాన్ని మున్సిపాలిటీ పరిధిలో విజయవంతంగా నిర్వహిస్తున్నామని అన్నారు. అనంతరం కళ్యాణ లక్ష్మి చెక్కులు, అంగన్వాడీ విద్యార్థులకు యూనిఫాంలు, దివ్యాంగులకు ట్రై సైకిళ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో కృష్ణారెడ్డి, మున్సిపల్ చైర్మన్, డిపిఓ సురేష్ మోహన్, పిడి డి.ఆర్.డి. ఏ శ్రీలత, డిసిపి శిరీష, ఆర్డీవో సరిత ఎంపీడీవో బన్సీలాల్, ఏసిపి లక్ష్మీనారాయణ, తాసిల్దార్ నాగయ్య, సర్పంచులు, అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల భద్రతకు విద్యుత్ శాఖ ముందడుగు.
## పొలాల్లో ప్రమాదకర వైర్ల సరిదిద్దింపు.
## హర్షం వ్యక్తం చేస్తున్న పలువురు రైతులు.



లోకల్ గైడ్/ తాండూర్: పెద్దేముల్ మండల పరిధిలోని కందనెల్లి ఫీడర్ కింద ఉన్న పలువురు రైతు పొలాల్లో వివిధ చోట్ల విద్యుత్ స్తంభాలు కిందకు వంగిపోవడం, విద్యుత్ వైర్లు నేలను తాకే పరిస్థితి నెలకొనడంతో రైతులు కొంతకాలంగా తీవ్ర ఆందోళనకు గురయ్యారు. వ్యవసాయ పనుల సమయంలో ఎప్పుడైనా ప్రమాదం సంభవించే అవకాశం ఉండటంతో భయభ్రాంతులకు గురయ్యారు. ఈ మేరకు, విద్యుత్ సమస్యపై విద్యుత్ అధికారులను సంప్రదించగా, సమస్యను గుర్తించిన విద్యుత్ శాఖ అధికారులు... వెంటనే స్పందించి పరిష్కారానికి చర్యలు చేపట్టారు. పాత, దెబ్బతిన్న స్తంభాలను తొలగించి, వాటి స్థానంలో కొత్త స్తంభాలను ఏర్పాటు చేశారు. అలాగే కిందకు వంగిన విద్యుత్ వైర్లను సరిచేసి, నేలను తాకకుండా భద్రంగా పైకి ఎత్తి కట్టారు. దీంతో రైతులకు పెద్ద ఊరట లభించింది. వ్యవసాయ పనులు భద్రంగా కొనసాగించడానికి వీలు కలిగిందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సమయానికి స్పందించి సమస్యను పరిష్కరించిన విద్యుత్ శాఖ అధికారులకు పలువురు రైతులు ధన్యవాదాలు తెలిపారు.

## అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి.

- స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్.

- ప్రగతి ప్రణాళిక అమలపై మండల స్థాయి అమీక్ష సమావేశం.



లోకల్ గైడ్/బంట్వారం: అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అధ్యక్షతన ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రకటించిన 99 రోజుల కార్యాచరణ, సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి పనుల పురోగతిపై అధికారులు నివేదికలు సమర్పించాలన్నారు. ముఖ్యంగా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని స్పీకర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లు, మండల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశపు అత్యంత ప్రీమియం కుటుంబ వినోద కేంద్రం - షాట్ అమ్యూజ్‌మెంట్ సెంటర్ హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో తన రెండవ కేంద్రాన్ని ప్రారంభించింది



కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 16( లోకల్ గైడ్ ప్రతినిధి)భారతదేశపు అత్యంత ప్రీమియం కుటుంబ వినోద కేంద్రం - షాట్ అమ్యూజ్‌మెంట్ సెంటర్ హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో తన రెండవ కేంద్రాన్ని ప్రారంభించింది - షాట్ భారతదేశపు అత్యంత ప్రీమియం కుటుంబ వినోద కేంద్రం, ఇందులో 40కి పైగా ఆర్కేడ్ మరియు వి ఆర్ గేమ్‌లు, అత్యాధునిక బౌలింగ్, దేశంలోనే అత్యుత్తమ లేజర్ ట్యాగ్ టెక్నాలజీ, ప్రత్యేకమైన ఇన్-హౌస్ రెస్టారెంట్ మరియు మరెన్నో ఉన్నాయి. హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో షాట్ అమ్యూజ్‌మెంట్ సెంటర్ రెండవ శాఖ ప్రారంభోత్సవంలో యువకులు ఆటలు ఆడుతున్నారు. హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో షాట్ అమ్యూజ్‌మెంట్ సెంటర్ 2వ శాఖ ప్రారంభోత్సవంలో ఎడమ నుండి కుడికి - సౌప్తిక్ ఛటర్జీ (మార్కెటింగ్ హెడ్), రుతుజా పాటిల్ (సీనియర్ మేనేజర్, మార్కెటింగ్), స్మీత్ షా (చీఫ్ ఆపరేషన్స్ ఆఫీసర్, కో).

## పెరుగుతున్న ఊపిరితిత్తుల, వంశపారంపర్య క్యాన్సర్ల ముప్పు

ముందస్తు స్క్రీనింగ్,

అత్యాధునిక చికిత్సలు అవసరం

సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ వైద్య నిపుణులు డాక్టర్ హరీష్ కంచర్ల...వెల్లడి



ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్16(లోకల్ గైడ్ న్యూస్):ఒకప్పుడు ఊపిరితిత్తుల క్యాన్సర్ అంటే కేవలం ధూమపానానికి మాత్రమే సంబంధించిందనిభావించేవారు. కానీ, ప్రస్తుతం ధూమపానం చేయని వారిలో, యువతలో, ఈ వ్యాధిఎక్కువగా నిర్ధారణ అవుతుండటం వైద్య నిపుణులలో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది అన్నారు. దీనితో పాటు,జన్యుపరమైన కారణాల వల్ల వచ్చే వంశపారంపర్య క్యాన్సర్లు కూడా క్రమంగా పెరుగుతున్నాయి అని తెలిపారు. ఇవితరచుగా వ్యాధి తీవ్రమయ్యే దశ వరకు గుర్తించబడవు. కావున మారుతున్న జీవనశైలి, పర్యావరణ కారకాలుజన్యు ఉత్పరివర్తనలు ఈ వ్యాధుల పెరుగుదలకుకారణమవుతున్నాయని తెలియజేశారు. సోమాజిగూడలోని యశోద హాస్పిటల్స్ వైద్య నిపుణులు చెప్పారు. దీనివల్లఅవగాహన, ముందస్తు గుర్తింపు, సరైన సమయంలో చికిత్స అందడం గతంలో కంటే ఇప్పుడుమరింత కీలకంగా మారిందని తెలిపారు. ఆంకాలజీ విభాగంలో వస్తున్న అధునాతన పద్ధతులు క్యాన్సర్ నిర్ధారణ, చికిత్సలో, ముఖ్యంగాఊపిరితిత్తుల క్యాన్సర్ విషయంలో గణనీయమైన మార్పులు తీసుకువచ్చింది అన్నారు. నెక్స్ట్-జనరేషన్ సీక్వెన్సింగ్(చీ+ూ) పాలిమరేజ్ చైన్ రియాక్షన్ (ూజ=) వంటి అత్యాధునిక రోగనిర్ధారణ సాధనాలు ఇప్పుడుక్యాన్సర్ వ్యాప్తికి కారణమయ్యే జన్యు ఉత్పరివర్తనలను ఖచ్చితంగా గుర్తించడానికి వీలు కల్పిస్తున్నాయి అన్నారు. ఈ సాంకేతికతలు ముందస్తు గుర్తింపులో సహాయపడటమే కాకుండా, వ్యక్తిగతీకరించిన చికిత్సప్రణాళికలను రూపొందించడంలో మార్గనిర్దేశం చేస్తాయని తెలియజేశారు. 'లిక్విడ్ బయాప్సీ' అని పిలువబడే ఒక సాధారణరక్త పరీక్ష, మినిమల్లీ ఇన్వాసివ్,సమర్థవంతమైన స్క్రీనింగ్ సాధనంగా ఉద్భవిస్తోంది అన్నారు. ఇదిజన్యుపరమైన ముప్పు ఉన్న కుటుంబ సభ్యులకు ముందస్తు స్క్రీనింగ్ నివారణ సంరక్షణనుఅందించడానికి సహాయపడుతుందని తెలిపారు. తీవ్రమైన దశలోఉన్న ఊపిరితిత్తుల క్యాన్సర్ చికిత్స పద్ధతులు ఇప్పుడు సాధారణ కీమోథెరపీకి మించిఅభివృద్ధి చెందాయి. నేడు, టార్గెటెడ్ థెరపీ ఇమ్యునోథెరపీలు పేషేంట్ల జీవన ప్రమాణాలనుమెరుగుపరుస్తూ కొత్త ఆశలను చిగురింపజేస్తున్నాయి అన్నారు. టార్గెటెడ్ థెరపీ నిర్దిష్ట జన్యు ఉత్పరివర్తనాలపైదృష్టి సారిస్తుంది, కాగా ఇమ్యునోథెరపీ క్యాన్సర్ కణాలతో మరింత సమర్థవంతంగా పోరాడటానికి శరీరరోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తుంది. సాంప్రదాయ చికిత్సలు పరిమితంగా ఉన్న తీవ్రమైన దశలలోఈ చికిత్సలు విశేషంగా ప్రయోజనకరంగా ఉంటాయి. ఈ విషయం గురించి సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ డాక్టర్. డాక్టర్ హరీష్ కంచర్ల (కన్సల్టెంట్-సీనియర్‌మెడికల్ ఆంకాలజిస్ట్, హెమటో-అంకాలజిస్ట్) మాట్లాడుతూ, "ఊపిరితిత్తుల క్యాన్సర్ రోగులప్రొఫైల్లో గణనీయమైన మార్పును మేము చూస్తున్నాము, ధూమపానం చేయని వారు,యువకులు కూడా ఎక్కువగా ఈ వ్యాధి బారిన పడుతున్నారని అన్నారు. ముఖ్యంగా వంశపారంపర్య క్యాన్సర్లలోజన్యుపరమైన కారకాలు కీలక పాత్ర పోషిస్తాయి. ఎన్టీఎస్ పీసీఆర్ వంటిఅధునాతన నిర్ధారణ పద్ధతులు, టార్గెటెడ్ థెరపీ, ఇమ్యునోథెరపీ వంటి చికిత్సలు అందుబాటులోకిరావడంతో, మేము ఇప్పుడు మరింత వ్యక్తిగతీకరించిన, సమర్థవంతమైన చికిత్సలనుఅందించగలుగుతున్నాము అని తెలియజేశారు. ముఖ్యంగా, సాధారణ రక్త పరీక్షల ద్వారా ముందస్తు స్క్రీనింగ్ చేయడం వలనలక్షణాలు కనిపించకముందే ముప్పు పొంచి ఉన్న వ్యక్తులను గుర్తించవచ్చు, ఇది చికిత్స ఫలితాలనుగణనీయంగా మెరుగుపరుస్తుంది." అని అన్నారు. సమగ్రమైన, వ్యక్తిగతీకరించిన చికిత్సను అందించడానికి అత్యాధునిక సాంకేతికతలనునిపుణులైన క్లినికల్ నైపుణ్యంతో సమన్వయం చేస్తూ యశోద హాస్పిటల్స్ క్యాన్సర్ సంరక్షణలోఅగ్రగామిగా కొనసాగుతోందని తెలిపారు. వంశపారంపర్య క్యాన్సర్ల పట్ల అవగాహన పెంచాలని హాస్పిటల్ సూచిస్తోంది. కుటుంబంలో క్యాన్సర్ చరిత్ర ఉన్న వ్యక్తులు సకాలంలో స్క్రీనింగ్, జన్యుపరమైన కౌన్సెలింగ్‌చేయించుకోవాలని ప్రోత్సహిస్తోంది, ఇది ముందస్తు గుర్తింపు, నివారణలో కీలక పాత్ర పోషిస్తుంది. మరింత సమాచారం కోసం, దయచేసి సంప్రదించండి:సంజీవ్ కుమార్ పిఅసిస్టెంట్ మేనేజర్ 7337356726యశోద గ్రూప్ గురించియశోద గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ గత మూడు దశాబ్దాలుగా వైవిధ్యమైన వైద్య అవసరాలు కలిగిన ప్రజలకునాణ్యమైన ఆరోగ్య సేవలను అందిస్తోంది. సమర్థవంతమైన నాయకత్వం,బలమైన యాజమాన్యంకింద,యశోద గ్రూప్ అత్యున్నత ప్రమాణాలతో కూడిన వైద్య చికిత్సను అందించే 'సెంటర్ ఆఫ్ఎక్సలెన్స్'గా ఎదిగింది. పేషెంట్ల అవసరాలకు అనుగుణంగా, అరుదైన క్లిష్టమైన ప్రక్రియల కోసంసైతం విప్లవాత్మక సాంకేతికతను ఉపయోగిస్తూ, యశోద గ్రూప్ ప్రతి వైద్య విభాగంలోనూ అత్యాధునికరోగనిర్ధారణ,చికిత్సా సేవలను అందిస్తోంది. హైదరాబాద్లోని యశోద హాస్పిటల్స్కు సోమాజిగూడ, సికింద్రాబాద్, మలక్పేట్, హైటెక్ సిటీలలో 4స్వతంత్ర ఆసుపత్రులు ఉన్నాయి, వీటిలో మొత్తం 4000 బెడ్ల సామర్థ్యం ఉంది. నాణ్యత, అద్భుతమైనసేవలు, పేషెంట్ల పట్ల సానుభూతిని నిరంతరం కొనసాగిస్తూ, యశోద గ్రూప్ ప్రపంచ స్థాయి ఆరోగ్యసేవలను తక్కువ ధరలకే అందిస్తోందని తెలిపారు. ఇందులో భాగంగానే అత్యాధునిక మినిమల్లీ ఇన్వేసివ్ చికిత్సలను. సైతం సామాన్యులకు అందుబాటులోకి తీసుకువస్తోంది అన్నారు.

## ప్రజా ఆస్తిపై పంజా.. న్యాయం కోసం గలమెత్తిన కౌన్సిలర్లు.

- అర్ధరాత్రి సమయంలో మున్సిపల్ ఎదుటే అక్రమ నిర్మాణాలు!
- వెంటనే అక్రమ నిర్మాణాన్ని అడ్డుకోవాలి.
- అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలి .
- మున్సిపల్ కమిషనర్ కు బీఆర్ఎస్ కౌన్సిలర్ల వినతి.



లోకల్ గైడ్/తాండూర్: తాండూరు మున్సిపల్ కార్యాలయం ఎదుట ఉన్న సర్వే నంబర్ 130లో సుమారు 36 గుంటల ప్రభుత్వ భూమిపై అక్రమ ఆక్రమణలు, అనుమతి లేని నిర్మాణాలు జరుగుతున్నాయని బీఆర్ఎస్ కౌన్సిలర్లు గలమెత్తారు. ఈ మేరకు 12 మంది బిఆర్ఎస్ కౌన్సిలర్లు మున్సిపల్ కమిషనర్ కు గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ...ఈ భూమి పూర్తిగా ప్రభుత్వానికి చెందినదని స్పష్టమైన ఆధారాలు ఉన్నప్పటికీ, "ఆమీర్ అబ్దుల్లా" అనే వ్యక్తి చట్టాన్ని ఉల్లంఘిస్తూ ఆ భూమిని ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా, సుమారు 300 గజాల విస్తీర్ణంలో మెయిన్ రోడ్డుకు ఆనుకుని షట్టర్లు నిర్మించడం జరుగుతోందని తెలిపారు. అదే స్థలంలో మరో అక్రమ భవనం కూడా నిర్మాణంలో ఉందని వెల్లడించారు. ఈ అక్రమ కార్యకలాపాలు మున్సిపల్ కార్యాలయం ఎదుటే జరుగుతుండటం విచారకరమని అన్నారు. ఇది మున్సిపల్ వ్యవస్థ ప్రతిష్టకు అవమానకరమని అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో, సర్వే నంబర్ 130లోని మొత్తం ప్రభుత్వ భూమిని వెంటనే స్వాధీనం చేసుకోవాలని, అదేవిధంగా అక్రమ నిర్మాణాలను నిలిపివేసి సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఇప్పటికే నిర్మించిన షట్టర్లను సైతం కూల్చివేయాలని కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. కాగా అక్రమాలకు పాల్పడిన సంబంధిత వ్యక్తిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా, ఈ వ్యవహారంలో అధికారుల నిర్లక్ష్యం ఉన్నట్లయితే వారిపై కూడా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఇర్షాద్ ,జావిద్, పటేల్ సుప్రీత, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేటలో “అరైవ్ అలైవ్” కార్యక్రమం

## డ్రైవర్లకు కంటి పరీక్షలు, హెల్మెట్లు పంపిణీ




సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ)ఏప్రిల్ 16:రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా సిద్దిపేటలో “అరైవ్ అలైవ్” రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ మరియు , ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూషన్ సంయుక్త ఆధ్వర్యంలో రెడ్డి ఫంక్షన్ హాల్‌లో వాహన డ్రైవర్ల కోసం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు డీజీపీ (ఆర్గనైజేషన్ ఏ హోం గార్డ్స్) ౫ాఘ్ఆ ౫ుఽఆుౌ హాజరుకాగా, గౌరవ అతిథిగా సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఞుంప్తృఎఆ ౢావఆబుఖుఞ్రీ పాల్గొన్నారు.కార్యక్రమంలో భాగంగా డ్రైవర్లకు రోడ్డు భద్రతా నియమాలపై ప్రత్యేక వీడియోలను ప్రదర్శించారు. అనంతరం కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా కళ్ళజోళ్లను పంపిణీ చేశారు. ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లు అందజేశారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను రక్షించే ఞూ= విధానంపై వైద్యులు ప్రత్యక్ష ప్రదర్శన ఇచ్చి అవగాహన కల్పించారు. కార్యక్రమం చివరలో డ్రైవర్లతో రోడ్డు భద్రతా ప్రమాణం చేయించారు.ఈ సందర్భంగా సీపీ రష్మీ పెరుమాళ్ మాట్లాడుతూ, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, అలసటతో వాహనాలు నడపడం, కంటి సమస్యలు వంటి కారణాల వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని తెలిపారు. డ్రైవర్లు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, వాహనాన్ని సురక్షిత స్థితిలో ఉంచుకోవాలని సూచించారు.అదనపు డీజీపీ స్వాతి లక్రా మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలు కుటుంబాలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని పేర్కొన్నారు. హైవేలపై మరింత అప్రమత్తంగా ఉండాలని, హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ వినియోగం తప్పనిసరి అని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ కుశాల్కర్, ఏసీపీలు రవీందర్, సదానందం, నర్సింలు, సుమన్ కుమార్, ఇన్స్పెక్టర్లు, పోలీస్ సిబ్బంది, ఎల్.వి. ప్రసాద్ ఆసుపత్రి వైద్య బృందం మరియు పెద్ద సంఖ్యలో డ్రైవర్లు పాల్గొన్నారు.

## కొందుర్గు ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### షాద్ నగర్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, ఎంపీడీవో, తహసిల్దార్ తదితర నేతలతో సమీక్ష



( లోకల్ గైడ్ షాద్ నగర్)నిరుపేద విద్యార్థుల జీవితాల్లోవెలుగులు నింపేందుకు, వారి విద్యా ప్రమాణాలను అంతర్జాతీయ స్థాయికి చేర్చేందుకు షాద్ నగర్ నియోజకవర్గంలో ఒక బృహత్తర ప్రాజెక్టుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిన విషయం అందరికీ తెలిసిందేనని అయితే ప్రతి ఒక్కరు ఈ నిర్మాణ పనుల్లో భాగస్వాములై బాధ్యతగా నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజక వర్గంలోని కొందుర్గు గ్రామంలో సువిశాల విస్తీర్ణంలో రూ. 200 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులపై మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, ఎంపీడీవో అనురాధ, ఎమ్మార్వో అజమ్ అలీ, మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, మాజీ ఎంపిటిసి మల్లేష్, మండల నాయకులు గోవర్ధన్, కాంట్రాక్టర్ విక్రమ్, స్థానిక నాయకులు కుమార్ గౌడ్,



బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంద్రాతి బాలరాజు గౌడ్, పార్లమెంటరీ నాయకుడు పురుషోత్తం రెడ్డి, సర్పంచ్ పురుషోత్తం రెడ్డి తదితరులు ఎమ్మెల్యే శంకర్ వెంట సమీక్షకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. నియోజకవర్గ విద్యా చరిత్రలో ఒక మైలురాయిగా నిలవనుందనీ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా శంకుస్థాపన చేసి ఈ ప్రాంత అభివృద్ధికి బాటలు వేశారని గుర్తు చేశారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఓ మినీ యూనివర్సిటీగా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కాబోతుందని అన్నారు. ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా వ్యవహరించి నిర్మాణ పనులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ తను తెలియజేయాలని కోరారు. ఇదంతా మనందరి బాధ్యత అని గుర్తు చేశారు. ప్రస్తుత గురుకుల వ్యవస్థలో ఒక్కో సామాజిక వర్గానికి ఒక్కో పాఠశాల ఉండగా, ఈ ఇంటిగ్రేటెడ్ సమీకృత విధానం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులందరూ ఒకే ప్రాంగణంలో, ఒకే గొడుగు కింద చదువుకోనున్నారనీ వివరించారు. ఇది విద్యార్థుల్లో కుల వివక్షను కూడా రూపుమాపుతుందని ఆశభావం చేశారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు అయితే తల్లిదండ్రులపై విద్యా ఆర్థిక భారం కనుమరుగు అవుతుందని అన్నారు. నేటి పోటీ ప్రపంచంలో నాణ్యమైన విద్య కోసం పేద తల్లిదండ్రులు తమ స్తోమతకు మించి అప్పులు చేసి ప్రైవేట్ పాఠశాలలకు పంపిస్తున్నారనీ ఈ ఇంటిగ్రేటెడ్ స్కూల్ అందుబాటులోకి వస్తే, రూపాయి ఖర్చు లేకుండా అత్యున్నత స్థాయి బోధన, భోజన, వసతి సౌకర్యాలు లభిస్తాయన్నారు. ఇది వేలాది కుటుంబాలకు ఆర్థికంగా పెద్ద ఊరటనివ్వనుందనీ నవ నిర్మాణ సారథి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు..

## రాష్ట్ర ఆర్టీసీ జేఏసి పిలుపుమేరకు నిర్మల్ డిపో గేటు ముందు

### కూర్చున్న ఆర్టీసీ కార్మికులు




నిర్మల్ జిల్లా ప్రతినిధి 16 లోకల్ గైడ్ :రాష్ట్ర ఆర్టీసీ జేఏసీ పిలుపుమేరకు నిర్మల్ డిపోలో గేటు ముందర సమావేశం ఏర్పాటు చేయడమైనది ఈ కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ ఎం థామస్ రెడ్డి గారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో పెట్టిన అంశాలు పరిష్కరించాలని చెప్పేసి డిమాండ్ చేశారు అలాగే కార్మికులకు రావలసిన జీతభత్యాల సవరణ వెంటనే చేయాలని లేని పక్షంలో సమ్మె జరుగుతుందని చెప్పేసి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో డిపో జేఏసీ నాయకులు అలాగే రాష్ట్ర అధ్యక్షులు ఏఆర్ రెడ్డి గారు జిల్లా కార్యదర్శి గంగాధర్ గారు జిల్లా అధ్యక్షులు ఈవిఆర్ కిషన్ గారు డిపో జేఏసీ నాయకులు పోశెట్టి గారు జి రాజేశ్వర్ గారు రమేష్ గారు రమణ గారు మరియు ఉద్యోగులు పాల్గొన్నారు

## ఉమ్మడి పాలమూరు జిల్లా

## పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయకపోతే ఉద్యమ బాట పడతాం

- పెండింగ్ ప్రాజెక్టుల సాధన జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ రాజేందర్ రెడ్డి

- మహబూబ్నగర్ ప్రెస్ క్లబ్లో మీడియా సమావేశం

మహబూబ్నగర్ ఏప్రిల్ 16 (లోకల్ గైడ్ ప్రతినిధి జీవి గౌడ్)ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయకపోతే ఉద్యమబాట పడతామని ‘ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పెండింగ్ ప్రాజెక్టుల సాధన జేఏసీ’ చైర్మెన్ జి.రాజేందర్ రెడ్డి హెచ్చరించారు.గురువారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలోని ప్రాజెక్టుల పేరు మీద ఎన్నికల సమయంలో అన్ని రాజకీయ పార్టీలు పాలమూరు ప్రజలను మభ్యపెడుతూ మోసం చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. నల్లగొండ రాజకీయ నాయకులు కొత్తగా డిండి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం పథకం తెచ్చి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నీటిని తరలించుకపోతామంటే ప్రజా ఉద్యమమే జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఈ పథకం ద్వారా నల్లగొండ జిల్లాలో 3 లక్షల 36 వేల 540 ఎకరాలకు నీరు పారుతుందని, మహబూబ్ నగర్ జిల్లాలో 24,400 ఎకరాలకే నీటిని పారించి జిల్లా రైతాంగాన్ని మోసం చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు.రాష్ట్రం ఏర్పడిన తర్వాతి మొదటి పాలకులు పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు కు శ్రీశైలం నుండి నీళ్ళు తీసుకురావాలనే ఆలోచనతో ఉమ్మడి మహబూబ్ నగర్, రంగారెడ్డి జిల్లాల ప్రజలను మోసం చేశారని ఆయన విమర్శించారు. నార్లాపూర్, ఏదుల, కరివెన, లక్ష్మీదేవపల్లి పనులు 50 శాతం కూడా పూర్తి కాలేదని, ఉద్దండాపూర్ రిజర్వాయర్ పనులు10 శాతం కూడా కాలేదని ఆయన విమర్శించారు. 40 టిఎంసీ ల నీటితో శ్రీశైలం రిజర్వాయర్ వెనుక జలాల నుండి 3 దశల్లో నీటిని ఎత్తిపోసి, దాదాపు 4 లక్షల ఎకరాలకు అందించే కల్వకుర్తి ఎత్తిపోతల పథకం 2005 మొదలుపెట్టి నేటి వరకు పూర్తి చేయలేదని ఆయన ఎత్తి పొడిచారు. వెంటనే ఈ నీటి దోపిడీ అరికట్టి ఉమ్మడి జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరారు. పాలమూరు అధ్యాయన వేదిక కన్వీనర్ ఎం.రాఘవాచారి మాట్లాడుతూ, జిల్లాలో ప్రాజెక్టులను పూర్తి చేయక, సాగునీరు అందక పాలమూరు జిల్లా ఎడారిగా మారే ప్రమాదం దాపురించిందని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. త్వరలో ఉద్యమ కార్యాచరణ రూపొందించనున్నట్లు ఆయన తెలిపారు. ముందుగా ఉమ్మడి జిల్లా పెండింగ్ ప్రాజెక్టుల సాధన జెఎసి చైర్మెన్ గా రాజేందర్ రెడ్డి ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో తిమ్మప్ప, ఖలీల్, చెన్నకిష్టయ్య, వీరబ్రహ్మచారి, హానీఫ్ అహ్మద్, గౌస్, తదితరులు పాల్గొన్నారు.

## వీ ఎం హోమ్ రెసిడెన్షియల్ పాఠశాల ఉత్తమ విద్యతోపాటు క్రీడారంగంలోనూ రాణించడం అభినందనీయం- రాష్ట్ర షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ మంత్రి అట్లూరి లక్ష్మణ్ కుమార్.



రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): వి ఎం హోం రెసిడెన్షియల్ పాఠశాల ఉత్తమమైన వివిధ తో పాటు క్రీడల్లో విద్యార్థులు ప్రతిభ చూపటం అభినందనీయమని రాష్ట్ర షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ మంత్రి అట్లూరి లక్ష్మణ్ అన్నారు. సరూర్ నగర్ లోని వీ.ఎం.హోమ్ రెసిడెన్షియల్ పాఠశాలను గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రికి పాఠశాలలోని ఎన్ సి సి విద్యార్థులు గౌరవ వందనంతో స్వాగతం పలికారు. పాఠశాలలోని క్రీడా ప్రాంగణం నందు క్రికెట్ కోర్టును మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతిష్టాత్మకమైన ఈ పాఠశాలలోని ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర



సిబ్బంది అంకిత భావంతో పని చేస్తూ ఉండడం అభినందించదగ్గ విషయం అని పేర్కొన్నారు. ఈ పాఠశాల విద్యార్థులు విద్యారంగం లోను, క్రీడా రంగంలోను మంచి ఫలితాలను సాధిస్తూ రాష్ట్ర స్థాయిలో అభినందనలు పొందడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులతో మంత్రితో ముఖాముఖిగా మాట్లాడి విద్యాపరమైన విషయలలో ఉపాధ్యాయుల పనితీరును, అందుతున్న వసతులను తెలుసుకోన్నారు. అదేవిధంగా పాఠశాల తరగతి గదులను, కంప్యూటర్ ల్యాబ్ ను, లైబ్రరీ సందర్శించారు. వీ.ఏం. హోమ్ విద్యార్థినీ, విద్యార్థినిలతో కలిసి సంహ పంక్తి భోజనం చేసిన అనంతరం భోజనం పట్ల, మెనూ పట్ల మంత్రి సంతృప్తి చెందారు. ఇక్కడ పని చేస్తున్న ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బందికి సంబందించిన సమస్యలను మంత్రికి వివరించగా సమస్యల పట్ల మంత్రి సానుకలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో వి.ఏం.హోమ్ పాఠశాల కార్యదర్శి/డిడి సోషల్ వెల్ఫేర్ జే రామారావు, పాఠశాల ప్రిన్సిపాల్ సి నరసింహారెడ్డి, పాఠశాల సూపరింటడెంట్ శ లక్ష్మీపార్వతి, మరియు ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

## సూర్యాపేట సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన ఖమ్మం నగర కాంగ్రెస్ కమిటీ మాజీ'



లోకల్ గైడ్ ‘ ఖమ్మం’ అధ్యక్షులు, సీనియర్ నాయకులు మహ్మద్ జావేద్ గారి పార్థివ దేహానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు నివాళి అర్పించారు. ఖమ్మం పట్టణం రెడ్ హిల్స్ లోని మహ్మద్ జావేద్ గారి స్వగృహానికి వెళ్లిన మంత్రి గారు కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా జావేద్ గారు కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తు చేసుకోని మంత్రి గారు బాధతప్తులయ్యారు.

## ఖర్గేపై వ్యాఖ్యలపై ఆగ్రహం: దుబ్బాకలో పోలీసులకు ఫిర్యాదు



ఏప్రిల్ 16:లోకల్ గైడ్ : జాతీయ దళిత నాయకుడు, మల్లికార్జున్ ఖర్గే పై దాడి చేసి చంపేస్తామని అస్సాం ముఖ్యమంత్రి హిమాంత్ బీస్వా శర్మ చేసినట్లు ఆరోపిస్తూ దుబ్బాకలో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.జాతీయ మాలమహానాడు నాయకుడు కాల్వ నరేష్ మాట్లాడుతూ, ఈ వ్యాఖ్యలు దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని, భావోద్వేగాలను రెచ్చగొట్టే విధంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి వ్యాఖ్యలు సమాజంలో ఉద్రిక్తతలకు దారితీసే ప్రమాదం ఉందని అన్నారు.కాబట్టి అస్సాం సీఎం హిమాంత్ బీస్వా శర్మపై ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని దుబ్బాక సీఐకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.ఈ ఘటనపై సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# అశ్వారావుపేట రక్తపథం!

## రైతు వేదిక వద్ద ఘోర రోడ్డు ప్రమాదం!

ఎరైవ్ ఎలైవ్ అంటూ ప్రభుత్వ ప్రచార ఆర్భాటమే!

నిలువునా రాలిపోతున్న ప్రాణాలకు దిక్కెవరు?

నిరంతరం ప్రమాదాలు జరిగే చోట నివారణ చర్యలు ఏవి?



అశ్వారావుపేట, లోకల్ గైడ్ : అశ్వారావుపేట రింగ్ రోడ్డు నుండి అగ్రికల్చర్ కాలేజీ వరకు ఉన్న ఆ రోడ్డు ఇప్పుడు మృత్యుమార్గంగా మారింది. ప్రజలకు సుఖమయ ప్రయాణాన్ని పంచాల్సిన బాట రక్తపు మడుగుతో నిండిపోయింది. నేడు రైతు వేదిక వద్ద కెమిలాయిడ్స్ కంపెనీకి చెందిన ట్రాక్టర్‌ను లారీ అతివేగంతో ఢీకొనడంతో ముగ్గురి ప్రాణాలు గాలిలో కలిశాయి. ఇద్దరు మృత్యువుతో పోరాడుతున్నారు. ఈ ఘోరానికి కారకులు ఎవరు? అతివేగమా? లేక అధికారుల నిర్లక్ష్యమా? ?ప్రచారానికి ఉన్న చిత్తశుద్ధి ప్రాణాల మీద లేదా??ప్రభుత్వం ఓ పక్క అరైవ్ అలైవ్ అంటూ కోట్లు ఖర్చు చేసి ప్రచారాలు చేస్తోంది. పెద్ద పెద్ద వేదికల మీద రక్షణ సూత్రాల గురించి ఉపన్యాసాలు దంచుతున్నారు. కానీ, క్షేత్రస్థాయిలో ఆచరణ మాత్రం శూన్యమని ప్రజలు తీవ్ర స్థాయిలో విమర్శిస్తున్నారు. ?రింగ్ రోడ్డు నుండి ఏజీ కాలేజీ వరకు వాహనాలు యమపురి వేగంతో వెళ్తున్నా నియంత్రించే నాథుడే లేదని,రోడ్డు పొడవునా ఎక్కడా ఒక్క ప్రమాద సూచిక గానీ, వేగ నియంత్రణ బోర్డు గానీ కనిపించదని, ?నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా అక్కడ కనీసం స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలనే కనీస ఆలోచన అధికారులకు రాకపోవడం గమనార్హం అని ప్రజలు వాపోతున్నారు. ??ప్రభుత్వం ప్రజా పాలన 99 రోజుల పల్లె ప్రగతి అంటూ అద్భుతమైన ప్రణాళికల గురించి ఊదరగొడుతోందని, ప్రజాప్రతినిధులు, అధికారులు ఊరూరా తిరుగుతూ ఉపన్యాసాలు ఇస్తున్నారని, కానీ, కళ్లెదుటే ప్రజలు ప్రాణాలు కోల్పోతుంటే ఆ ప్రగతి ఎవరి కోసం? అని బాధితులు ప్రశ్నిస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఇదే రోడ్డుపై అనేకమంది మరణించినా, యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం ప్రజల ఆగ్రహానికి కారణమవుతోంది. ?ప్రమాదం జరిగినప్పుడు హడావుడి చేయడం, సంతాపాలు తెలపడం ఒక తంతుగా మారిందని, పోయిన ప్రాణాలను ప్రభుత్వం తిరిగి తీసుకురాగలదా? అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. రింగ్ రోడ్డు నుండి అగ్రికల్చర్ కాలేజీ వరకు వెంటనే స్పీడ్ బ్రేకర్లు నిర్మించాలని, ప్రమాదకర ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు, లైటింగ్ ఏర్పాటు చేయాలని, అతివేగంగా వెళ్లే వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, ?అధికారులు ఇకనైనా ఏసీ గదుల నుండి బయటకు వచ్చి, ఈ మృత్యు మార్గాన్ని పరిశీలించి తగిన రక్షణ చర్యలు చేపట్టాలని అశ్వారావుపేట ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో ఈ రక్తపాతం ఇలాగే కొనసాగుతూనే ఉంటుంది.

## దళిత శోభమ్మ దాడిపై మంత్రి ఆరా..! దాడిపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆగ్రహం.

షాద్ నగర్ రూరల్ సీఐ శ్రీనివాస్ తో చర్యలకు ఆదేశాలు.

దోషులు ఎంతటివారైనా కఠినంగా శిక్షించండి.

జిల్లేడు చౌదరిగుడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడితో మాట్లాడిన మంత్రి లక్ష్మణ్.



జిల్లేడు చౌదరి గూడెం, ( లోకల్ గైడ్ ): రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం జిల్లేడు చౌదరిగూడ మండలంలోని ఎదిర గ్రామంలో దళిత శోభమ్మ పై హత్యా ప్రయత్నం చేసి విచక్షణ రహితంగా దాడి చేసిన దోషులు ఎంతటి వారైనా సరే కఠినంగా శిక్షించాలని ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. ఎదిర గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షురాలు దళిత శోభమ్మపై అదే గ్రామానికి చెందిన మైలారం అంజయ్య, మైలారం బందయ్య, వడ్డే అశోక్, గోడుగోని పల్లి మొగులయ్యలు పథకం ప్రకారం వ్యవసాయ పోలం వద్దకు పిలిచి అర్ధరాత్రి ఆమె పై విచక్షణారహితంగా కాలు చేతులు కట్టి చంపేందుకు దాడిచేసిన ఘటన సంచలనం రేకెత్తించడంతో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్వయంగా ఈ ఘటనపై అరా తిశారు. మంత్రి ఈ సందర్భంగా షాద్ నగర్ రూరల్ సిఐ శ్రీనివాస్ తో ఫోన్లో మాట్లాడారు. సంఘటనకు సంబంధించిన విషయాలను ఆరా తీశారు. దోషులు ఎవరైనా సరే ఫిర్యాదు ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఉపేక్షించవలసిన అవసరం లేదని మంత్రి ఆదేశించారు. అదేవిధంగా జిల్లేడు చౌదరి గూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజుతో కూడా మంత్రి లక్ష్మణ్ మాట్లాడారు. సంఘటనపై వాస్తవాలు అడిగి తెలుసుకున్నారు. బాధితుల పక్షాన అండగా నిలబడాలని, న్యాయం జరిగేంత వరకు వారికి సహకరించాలని మంత్రి లక్ష్మణ్ రాజుకు తెలియజేశారు. సంఘటనపై స్పందించిన మంత్రి అడ్లూరు లక్ష్మణ్, స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ కు మండల పార్టీ అధ్యక్షుడు రాజు కృతజ్ఞతలు తెలిపారు.

## అట్రాసిటీ కేసుల్లో జాప్యం వద్దు బాధితులకు తక్షణ న్యాయం అందించాలి!

- జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశం

పెండింగ్‌లో ఉన్న 40 కేసులపై అధికారులతో సమీక్ష




భద్రాద్రికొత్తగూడెం, లోకల్ గైడ్ : జిల్లాలో నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల విచారణలో వేగం పెంచి, బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠతో కలిసి నిర్వహించిన జిల్లా స్థాయి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశంలో ఆయన అధ్యక్షత వహించారు. ?ఈ సందర్భంగా కలెక్టర్ కీలక ఆదేశాలు జారీ చేశారు. ?జిల్లాలో ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న 40 అట్రాసిటీ కేసుల పురోగతిని సమీక్షించిన కలెక్టర్, దర్యాప్తు ప్రక్రియను నిర్దిష్ట కాలవ్యవధిలో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఎటువంటి జాప్యం లేకుండా కోర్టులో చార్జ్‌షీట్లు దాఖలు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. బాధితులకు చట్టపరమైన రక్షణ కల్పించడంతో పాటు, ప్రభుత్వం నుండి అందాల్సిన ఆర్థిక పరిహారం మరియు పునరావాస సదుపాయాలు సకాలంలో అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. అట్రాసిటీ కేసుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని, శాఖల మధ్య సమన్వయంతో కేసులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. బాధితుల గోప్యత, భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ?అవగాహనతోనే మార్పు వస్తుందని,?కేసుల పరిష్కారంతో పాటు, సమాజంలో మార్పు రావాలని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామ మరియు మండల స్థాయిలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ఎస్సీ, ఎస్టీ హక్కులపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని అధికారులకు సూచించారు. అణచివేత చర్యలు పునరావృతం కాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ?భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ మాట్లాడుతూ, అధికారులు ప్రతి కేసును అత్యంత సున్నితంగా పరిగణించాలని కోరారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు కేసుల పురోగతిని పర్యవేక్షించాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారిణి శ్రీలత, పోలీసు ఉన్నతాధికారులు, కమిటీ సభ్యులు సామ్యా నాయక్, లకావత్ వెంకటేశ్వర్లు, లక్ష్మీ రాంబాయి, కోలూరి రామ్మూర్తి మరియు ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## 'మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం' పైనే నా తొలి సంతకం



చెన్నై : ఏప్రిల్ 23న తమిళనాడు పోలింగ్ జరగనుంది. ఈ నేపథ్యంలో అక్కడ డిఎంకె, ఎన్‌డిఎ కూటముల మధ్య ఎన్నికల ప్రచారం హోరాహోరీగా సాగుతోంది. బుధవారం ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, డిఎంకె చీఫ్ ఎం.కె స్టాలిన్ సేలంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన డిఎంకె ప్రభుత్వం చేపట్టిన మహిళా సంక్షేమ పథకాల గురించి చెప్పారు. 'నేను సంతకం చేసిన మొదటి ఫైల్ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణానికి సంబంధించినది. ప్రతి మహిళా ప్రయోజనాలను పొందాలని నేను కోరుకుంటున్నాను. మహిళలకు ప్రయోజనం చేకూర్చే మొత్తం ఎంతైనా సరే.. నేను మహిళల సంక్షేమం కోసం అది చేస్తాను' అని అన్నారు. మహిళా సిధికారత, వారి సామాజిక- ఆర్థిక పరిస్థితులను మెరుగుపరిచే పథకాల అమలుపై డిఎంకె ప్రభుత్వం దృష్టి సారించిందని స్టాలిన్ ఈ సందర్భంగా ప్రస్తావించారు. కాగా, ఈ ఎన్నికల ప్రచారంలో డిఎంకెతోపాటు కమల్‌హాసన్ పార్టీ మక్కల్ నీది మయ్యమ్ (ఎంఎన్‌ఎం), కూటమిలో భాగస్వామ్య పార్టీ అయిన దేశీయ ముర్పోక్కు ద్రావిడ కజగం పార్టీల నేతలు కూడా పాల్గొన్నారు.

## డీలిమిటేషన్ కాపీలను దగ్ధం చేసిన స్టాలిన్



చెన్నై : డీలిమిటేషన్ కి వ్యతిరేకంగా తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ నిరసన వ్యక్తం చేశారు. గురువారం నామక్కల్ లో నల్లజెండాను ఎగరవేసిన అనంతరం డీలిమిటేషన్ కాపీలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా స్టాలిన్ మాట్లాడారు. " ఈ నిరసన బిజెపి ప్రభుత్వాన్ని కూలదోస్తుంది. ప్రతిఘటన జ్వాల తమిళనాడు అంతటా వ్యాపించనివ్వండి. ఇది పచ్చి మితవాద బిజెపి అహంకారాన్ని కూలదోయాలి" అని మండిపడ్డారు. 1950,1960ల్లో చేపట్టిన హిందీ వ్యతిరేక ఉద్యమాన్ని గుర్తు చేశారు. డీలిమిటేషన్ నిరసనను హిందీ వ్యతిరేక ఉద్యమంతో పోల్చారు. "అప్పుడు తమిళనాడుపై హిందీని రుద్దడాన్ని వ్యతిరేకిస్తూ చెలరేగిన ప్రతిఘటన జ్వాల ఢిల్లీని దహించి వేసింది. తమిళనాడు నిరసనలకు ఢిల్లీ తలొగ్గింది. ఇప్పుడు సొంతగడ్డపైనే తమిళులను శరణార్థులుగా మార్చాలని చూస్తున్న నల్లచట్టం ప్రతులను తగలబెట్టి ఆ జ్వాలను మళ్లీ రగిలించాలి. ఈ జ్వాల ద్రవిడ భూమి అంతటా వ్యాపించి, బిజెపి అహంకారాన్ని మోకరింపచేస్తుంది" అని అన్నారు. దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యాన్ని గణనీయంగా తగ్గించనున్న డీలిమిటేషన్ బిల్లుకు వ్యతిరేకంగా నేడు రాష్ట్ర వ్యాప్తంగా నిరసన తెలియజేయాలని స్టాలిన్ ప్రజలకు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. మూడురోజుల పాటు నివాసాల్లో, వాణిజ్య సంస్థల్లో నల్ల జెండాలు ఎగరవేయాలని కోరారు. డీలిమిటేషన్ బిల్లును ఆమోదించేందుకు పార్లమెంటు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలన్న కేంద్రంలోని మోడీ ప్రభుత్వ కఠిన హెచ్చరిక నేపథ్యంలో ఈ నిరసనకు పిలుపునిచ్చారు.

## 'నారీ శక్తి' ప్రతి రంగంలోనూ అద్భుతాలు సృష్టిస్తోంది
### - డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్




అమరావతి : భారతదేశ గతిని మారుస్తున్న 'నారీ శక్తి' ప్రతి రంగంలోనూ అద్భుతాలు సృష్టిస్తోందని డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ అన్నారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు బిల్లుపై పార్లమెంట్‌లో చర్చ సందర్భంగా .... పవన్ గురువారం ట్వీట్ చేశారు. చదరంగం గతుల్ని మార్చి చరిత్ర సృష్టించిన ఆర్.వైశాలీ విజయాన్ని ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఫిడే ఉమెన్స్ క్యాండిడేట్స్ టోర్నమెంట్‌లో గెలిచి, ప్రపంచ ఛాంపియన్‌షిప్ బరిలో నిలిచిన తొలి భారతీయ మహిళగా వైశాలి నిలవడం గర్వకారణమని పేర్కొన్నారు. క్రీడల్లోనే కాకుండా.. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పాలన, రీతూ కరిధాల్ శాస్త్ర సాంకేతికత, పివి.సింధు, మీరాబాయి చాను, నిఖత్ జరీన్ వంటి వారు ఒలింపిక్ వేదికలపై భారత్ గర్వపడేలా చేస్తున్నారని పవన్ కల్యాణ్ ప్రశంసించారు. ఈ సాధికారత వెనుక రాజ్యాంగ నిర్మాతలు దక్షాయణి వేలాయుధన్, హంసా మెహతా, దుర్గాబాయి దేశ్ ముఖ్ వంటి మహనీయుల కృషి ఉందని పవన్ గుర్తుచేశారు. వారి పునాదుల వల్లే నేడు మహిళలకు సమానత్వం, గౌరవం లభిస్తున్నాయని తెలిపారు. ఇదే స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'నారీ శక్తి వందన్ అధినియం-2026' బిల్లు.. శాసనసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించడం ద్వారా పాలనలో వారి భాగస్వామ్యాన్ని సుస్థిరం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జనసేన పార్టీ 2019 ఎన్నికల నుంచే ఈ రిజర్వేషన్లకు కట్టుబడి ఉందని, మహిళా సాధికారత తమకు కేవలం నినాదం కాదని, ఒక నిబద్ధత అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. మహిళ ఎదిగితే దేశం ఎదుగుతుందనే సిద్ధాంతాన్ని తాను బలంగా నమ్ముతానని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. మహిళలకు రిజర్వేషన్లు కల్పించడం అనేది వారికి కొత్త హక్కులు ఇవ్వడం కాదని, వారికి దక్కాల్సిన గౌరవాన్ని తిరిగి ఇవ్వడమేనని ఆయన అభిప్రాయపడ్డారు. బలమైన మహిళలతో బలమైన కుటుంబాలు, తద్వారా పటిష్టమైన దేశం నిర్మితమవుతుందని పవన్ అన్నారు. ఇకపై నారీ శక్తి అనేది కేవలం ఒక నినాదంగా కాకుండా, భారత నాగరికతకే ఒక బలమైన శక్తిగా నిలుస్తుందని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

## ఈ రోజు మన గౌరవం మీద దాడి జరిగింది: పొన్నం




హైదరాబాద్: పార్లమెంట్ సాక్షిగా బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య మాట్లాడిన మాటలు తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బ తీసేలా ఉన్నాయని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును దేశ విభజనతో పోల్చుతూ తేజస్వి సూర్య పార్లమెంట్‌లో నిలబడి మాట్లాడటం మన గౌరవం మీద దాడి జరిగినట్లేనని పొన్నం ధ్వజమెత్తారు. ఈ మేరకు గాంధీభవన్ నుంచి ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడుతూ.. 'ఇది మాట కాదు. ఇది తెలంగాణ ప్రజలకు జరిగిన అవమానం. ఇది మన పోరాటంపై దాడి. ఇది మన ఆత్మగౌరనానికి అయిన గాయం. మనకు తెలంగాణ ఎలా వచ్చింది?, రక్తంతో కాదు... రాజ్యాంగంతో వచ్చింది. హింసతో కాదు... ప్రజాస్వామ్యంతో వచ్చింది. అలాంటి పవిత్రమైన ఉద్యమాన్ని...దేశ విభజనతో పోల్చే హక్కు ఎవరికీ లేదు' అని హెచ్చరించారు. పార్లమెంట్ అంటే గౌరవం ఉండాలి. అది చౌకబారు రాజకీయాల వేదిక కాదు. ఈ వేదిక నుండి నేను స్పష్టంగా చెబుతున్నాను. ఆ వ్యాఖ్యలను వెంటనే లోక్‌సభ రికార్డ్స్ నుండి తొలగించాలి. ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలి. ఇది పార్లమెంటరీ నియమావళి ఉల్లంఘనగా పరిగణించాలి. అవసరమైతే సభ్యత్వంపై కూడా చర్యలు తీసుకోవాలి' అని డిమాండ్ చేశారు పొన్నం. తెలంగాణను అవమానిస్తుంటే రాష్ట్ర నుంచి కేంద్ర ప్రభుత్వంలో మంత్రులుగా ఉన్న కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లు ఎందుకు నోరు మెదపలేదని ప్రశ్నించారు. తెలంగాణను కించపరిచే వారికి తగిన బుద్ధి చెప్పాలని పొన్నం పేర్కొన్నారు.

# హద్దులెరుగని జ్ఞానం




'మాకు గోడలు లేవు, గోడలు పడగొట్టడమే మా పని' అంటాడు శ్రీశ్రీ. మానవ జీవనప్రస్థానం గోడలు లేని దశ నుంచి గోడలు కట్టుకునే దశకు చేరుకుని ప్రస్తుతానికి అక్కడే స్థిరపడింది. గోడలు లేని దశ గురించిన స్పృహ మనిషిలో అంతరించి గోడలు కట్టుకోవడమే స్వాభావికమూ, స్థిరమూ, సత్యమనే భావన బలపడింది. గోడలు కట్టుకో వడం రకరకాల రూపాలలో జరుగుతుంది. వర్ణం, కులం, ప్రాంతం, దేశం, భాష మొదలైనవి కొన్ని మాత్రమే! దేశాల విషయానికి వస్తే, గోడలను సరిహద్దుల పేరుతో పిలుచుకుంటాం. కానీ, ప్రకృతినే గమనిస్తే, సరిహద్దులు లేనిదే ప్రకృతి అనీ, సరిహద్దులు గీసుకోవడం వికృతి అనీ ఇట్టే బోధపడుతుంది. భూమి, నీరు, వెలుగు, గాలి, ఆకాశమనే పంచ భూతాలు సరిహద్దులనెరుగవు; ఎక్కడి నుంచి ఎక్కడికైనా నిరాఘాటంగా వ్యాపిస్తాయి. మొదట్లో మనిషి కూడా అలా వ్యాపించినవాడే. కాలగతిలో సరిహద్దులు నిర్మించు కోవడానికి అలవాటుపడ్డాడు. ఆ విధంగా సరిహద్దులు లేని దశ నుంచి సరిహద్దుల దశకు చేరుకోవడం మనిషి భౌతిక, బౌద్ధిక వికాసంలో మెరుపులీనే మైలురాయి కావడం విచిత్రం; అదే అతని చరిత్రలో ఒక విరోధాభాస. అదే సమయంలో, తన మేధనూ, మేధాగతమైన జ్ఞానాన్నీ సరిహద్దులను దాటించి పరస్పరం పంచుకున్న, పంచుకుంటున్న అనుభవమూ మనిషికి ఉంది. అయినాసరే, తనే కల్పించుకున్న కృత్రిమ సరి హద్దులే నిజమని నమ్మి ఆ ఇరుకులో కూరుకుపోవడమే అతనిలోని వైరుధ్యం. 'జ్ఞాన'మనే మాటనే తీసుకోండి. తెలుగులో ఎరుక, తెలివి, తెలివిడి మొదలైన పర్యాయపదాలు ఉన్నప్పటికీ, వాటికన్నా ఎక్కువగా జ్ఞానమనే మాటే ప్రాచుర్యంలోకి వచ్చింది. నిజానికి ఈ మాట నేటి మనదేశపు సరిహద్దులకు బయట ఆరువేల సంవత్స రాల క్రితం మాట్లాడిన ప్రోటో--ఇండో యూరోపియన్ భాష నుంచి పుట్టింది. వ్యుత్పత్తి పదనిఘంటువు ప్రకారం, 'తెలుసుకోవడ'మనే అర్థమిచ్చే 'గ్నో' అనే ప్రోటో--ఇండో యూరోపియన్ మూలపదం నుంచి 'టు నో', 'నాలెడ్జ్', 'ఎకనాలెడ్జ్', 'కాగ్నిషన్', 'డయో గ్నొసిస్', 'ఇగ్నొరెంట్', 'ఇగ్నోర్', 'నొబిలిటీ' వంటి మాటలు రూపొందాయి. ఇదే సంస్కృతంలో 'జ్ఞ'గా మారి 'జ్ఞాన'మనే మాటను పుట్టించింది. పర్షియన్ల అవెస్తాలో జ్ఞానమనే అర్థంలో 'జయింతి'గా, ఓల్డ్ చర్చి స్లావోనిక్‌లో గుర్తించడమనే అర్థంలో 'జ్నటి'గా, తెలుసుకోవడమనే అర్థంలో రష్యన్‌లో 'నాట్'గా, గ్రీకులో 'నాత్స్'గా, తెలిసినదనే అర్థంలో ఐరిష్‌లో 'గనాత్'గా మారింది. అలాగే, అతి ప్రాచీనకాలం నుంచీ, ఆధునిక కాలం వరకూ జ్ఞానప్రసారం కూడా అన్ని రకాల సరిహద్దులనూ దాటి జరుగుతూనే ఉంది. మనదేశానికి సంబంధించే చెప్పు కుంటే, సున్నాను, జ్యోతిశ్శాస్త్రాన్ని ఇచ్చిన ఆర్యభట్టు; శస్త్రచికిత్సలో మార్గదర్శి అయిన సుశ్రుతుడు, రామన్ ఎఫెక్ట్ ద్వారా ప్రసిద్ధుడైన సీవీ రామన్ మొదలుకొని -- ప్రాచీన గ్రీసుకు చెంది, తర్కాన్ని, శాస్త్రవిజ్ఞానాన్ని ఇచ్చిన అరిస్టాటిల్; క్షేత్రగణితాన్ని ఇచ్చిన పైథాగరస్; వైద్యశాస్త్రాన్ని ఇచ్చిన హిపోక్రటెస్ -- యునైటెడ్ కింగ్‌డమ్‌కు చెంది, గురుత్వాకర్షణ సిద్ధాంతాన్ని, కలన గణితా(కేల్క్యులస్)న్ని ఇచ్చిన న్యూటన్, పరిణామ సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన చార్ల్స్ డార్విన్, కంప్యూటింగ్‌ను ఇచ్చిన అలాన్ ట్యూరింగ్-- జర్మనీకి చెంది, సాపేక్ష సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన ఆల్బర్ట్ ఐన్‌స్టీన్, క్వాంటమ్ సిద్ధాంతాన్ని ఇచ్చిన మాక్స్ ప్లాంక్ వరకూ, సరిహద్దులకు అతీతంగా యావత్ప్రపంచ దీప స్తంభాలుగా నిలిచి జ్ఞానకాంతిని విశ్వవ్యాప్తం చేసిన మేధాభాస్కరులు ఎందరెందరో! అత్యాధునిక శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన ఫలితాలు, పరికరాలతో సహా అన్ని రంగాలలో అన్ని దేశాలవారూ ప్రసాదించిన జ్ఞానభిక్షను అందుకుంటూ, పంచుకుంటూ జీవితాన్ని అన్నివిధాలా తేజోవంతం చేసుకుంటూనే; అనేకానేక సరిహద్దుల సంకెళ్ళతో తనను తాను బంధించుకుంటూ సరిహద్దులెరుగని ప్రాపంచిక జ్ఞానానుభవాన్ని గుర్తించలేక పోవడమూ మనిషికే చెల్లింది. ప్రకృతి మరే జీవజాలానికీ ఇవ్వని వరాలను మనిషి కిచ్చింది; కానీ వాటికి తనవైన శాపాలను జోడించుకుంటూ జీవితాన్ని ముళ్ళకంపగా మార్చుకునే అవివేకతలో కూడా మనిషికి మరే జీవీ సాటిరాదు. ప్రకృతి గీసిన హద్దుల్లో జీవించడమే తప్ప స్వయంగా హద్దులు గీసుకోవడం చేతకాని జీవులే మనిషి కన్నా సుఖంగా జీవిస్తున్నాయనిపిస్తుంది. సరిహద్దులెరుగని వసుధైక భావన దిశగా మనిషి పునఃప్రస్థానం ఇంకా ఎప్పటికి?!

# మణిపూర్‌లో మళ్లీ అశాంతి



నివురు గప్పిన నిప్పులా ఉన్న మణిపూర్‌లో మళ్లీ అశాంతి, ఉద్రిక్త పరిస్థితులు నెలకొనటం ఆందోళనకరం. గత మంగళవారం బిష్ణుపూర్ జిల్లాలోని అవాంగ్ లైకై గ్రామంలో దుండగులు ఒక ఇంటిపై బాంబు దాడి చేయగా, ఇద్దరు చిన్నారులు మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన తల్లి పరిస్థితి విషమంగా ఉంది. ఈ సంఘటన గురించి తెలిసిన వెంటనే బిష్ణుపూర్ జిల్లాలో వేలాదిమంది రోడ్ల మీదికి వచ్చి, ఆందోళనలకు దిగారు. చురాచాందపూర్ వైపు వెళు తున్న రెండు ఆయిల్ ట్యాంకర్లకు, ఒక ట్రక్కుకు నిప్పంటించారు. ఎక్కడికక్కడ వాహనాలను నిలిపివేసి, రహదారులను స్తంభింపచేశారు. ఆ రహదారిలోనే ఉన్న సిఆర్‌పిఎఫ్ క్యాంపును వేలాదిమంది చుట్టుముట్టారు. వారిని అదుపు చేసే పేరుతో పోలీసులు జరిపిన కాల్పులు ఇద్దరిని బలిగొన్నాయి. 19 మంది ఆందోళనకారులు గాయపడ్డానికి కారణమయ్యాయి. ఈ సంఘటన తరువాత పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. మరో నాలుగైదు జిల్లాల్లో జనం భారీఎత్తున రోడ్ల మీదికి వచ్చి, ఆందోళన చేపట్టారు. భద్రతా దళాలు మోహరించి ఉన్నప్పటికీ ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిస్థితులను అదుపుచేయటానికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బిష్ణుపూర్ జిల్లాలో కర్ఫ్యూ ప్రకటించింది. నిరసనలు చెలరేగిన ఐదు జిల్లాల్లో ఇంటర్నెట్ సేవలు నిలిపివేసింది. పోలీసు బలగాలను మోహరించింది. ఒక ఇంటిపై జరిగిన బాంబు దాడి ఇంతటి తీవ్ర నిరసనకు, ఉద్రిక్తతకు దారి తీయటానికి ఆ రాష్ట్రంలోని నెలకొని ఉన్న అభద్ర వాతావరణమే కారణం. మైదాన ప్రాంతంలో నివసించే మైతీయులకు గిరిజన తెగ గుర్తింపు ఇవ్వొచ్చని 2023లో సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడంతో కొండలపై నివసించే కుకీ తెగ ప్రజలు కలత చెందారు. తమ హక్కులకు భంగం కలుగుతుందని, తమ భూములకు రక్షణ లేకుండా పోతుందని నిరసనలు తెలిపారు. ఇది మైతీయులకు ఆగ్రహం కలిగించింది. రెండు తెగల మధ్య చాలా కాలంగా ఉన్న విభేదాలు తీవ్రస్థాయికి చేరాయి. కుకీ గ్రామాలపై మూకుమ్మడి దాడులు, దహనకాండ, తరిమివేత, హత్యలు, అత్యాచారాలూ అడ్డూ అదుపూ లేకుండా సాగాయి. అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఈ దుర్మార్గ కాండను చూస్తూ ఉండిపోయింది తప్ప- ఆపటానికి ప్రయత్నం చేయలేదు. ఆ ఏడాది మే 3న ఇద్దరు కుకీ మహిళలను నగంగా ఊరేగించిన అమానవీయ సంఘటన ప్రపంచాన్ని నిర్ఘాంతపరిచింది. మైతీయులు మెజార్టీగా ఉన్న ప్రాంతాల్లో కుకీలను వెంటాడి తరమటం, బాధితులు సహాయం కోరినా ప్రభుత్వం పట్టనట్టు ఉండిపోవటం ... చాలా విమర్శలకు దారి తీసింది. ఈ దుర్మార్గాల గురించి వీడియోలు వెల్లడయ్యాక కానీ, ఆ రాష్ట్రంలో ఏం జరిగిందో బయటి ప్రపంచానికి తెలియలేదు. సభ్య సమాజం నివ్వెరపోయి, ఇది చాలా దారుణమని నిరసిస్తే- ఇవి చాలా సాధారణ సంఘటనలే అన్నట్టుగా అప్పటి బిజెపి ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ వ్యాఖ్యానించి, అభాసు పాలయ్యారు. ఇంత జరిగినా ప్రధాని మోడీ వెంటనే స్పందించలేదు. మణిపూర్‌ని సందర్శించలేదు. కుకీలు క్రైస్తవాన్ని అనుసరించటమే బిజెపి పాలకుల పట్టనితనానికి ఒక కారణమనే విమర్శలు వచ్చాయి. ఆ తరువాత కూడా మణిపూర్ మంటలను ఆర్పటానికి, బాధితులకు బాసటగా నిలవటానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోలేదు. దీంతో, ఆ రెండు తెగల మధ్య నెలకొన్న విభేదాలు సమసిపోలేదు. తరచూ ఏదో ఒక చోట దాడి, ఆస్తి దహనం వంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. మత చిచ్చుతో లబ్ధి పొందాలని సంఘ పరివార శక్తులు, కొండ ప్రాంతాల్లోని ఖనిజాలను కొల్లగొట్టాలని కార్పొరేట్ శక్తులూ మణిపూర్ మంటలకు ఆజ్యం పోస్తున్నాయి. మూడేళ్ల క్రితం దాదాపు ఐదు వేల గ్రామాలు ద్వేషాగ్నికి ఆహుతై పోగా, జనం చెల్లాచెదురై పోయారు. ఇళ్లను, ఆస్తులను కోల్పోయిన వేలాదిమంది శరణార్థి శిబిరాల్లో తలదాచుకుంటున్నారు. ఇంకొందరు రాష్ట్రం విడిచి, వేర్వేరు ప్రాంతాలకు వెళ్లిపోయారు. ఇలాంటి పరిస్థితిని చక్కదిద్ది, శాంతి సామరస్యాలను, సహ జీవన సంస్క ృతిని నెలకొల్పాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలది. నిర్వాసితులైన వారికి నీడ కల్పించాలి. మనుషుల మధ్య విభజన రేఖలు గీసి, విద్వేషాలకు, విధ్వంసాలకు కారణమవుతున్న ఉన్మాద శక్తులను కఠినంగా శిక్షించాలి. భద్రతా దళాల మోహరింపుతోనే శాంతి చేకూరదు. విద్వేషాలకు కారణమైన పరిస్థితులను చిత్తశుద్ధితో చక్కదిద్దాలి. లేకుంటే మళ్లీ ఏదో ఒక రూపంలో ఉద్రిక్తతలు తలెత్తుతూనే ఉంటాయి.

# మోసపూరితం




చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించే చట్టాన్ని సవరించేందుకు పార్లమెంటు ప్రత్యేక సమావేశాన్ని అయిదు రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు జరుగుతున్న సమయంలో ఏర్పాటు చేయడం కమలనాథుల కపట నీతికి నిదర్శనం. ఉభయ సభల సభ్యులు ఎన్నికల్లో తలమునకలైవున్న సందర్భంలోనే ఈ ప్రత్యేక సమావేశం జరపాలనడం సర్కారుకు ఆ రిజర్వేషన్లపట్ల చిత్తశుద్ధి వున్నట్టు కాదు. నిజంగానే మహిళలకు 33 శాతం రిజర్వేషన్లను 2029 ఎన్నికల్లోనే అమలు చేయాలని నరేంద్ర మోడీ సర్కారు అభిమతమైతే ఆ బిల్లు ఆమోదించిన 2023 సెప్టెంబర్ లోనే ఆ పని చేసివుండవచ్చు. కానీ అప్పుడు తాజా జనాభా లెక్కల ప్రాతిపదికపై డీలిమిటేషన్ జరిపాకనే కొత్త చట్టం అమలు చేస్తామని చెప్పినది ఈ పాలకులే కదా! చట్టాన్ని వెంటనే అమలు చేయాలని ఆనాడు ప్రతిపక్షాలు పట్టుబట్టినా పాలక పార్టీ అందుకు తిరస్కరించింది కదా! అంతేగాక ఆనాడు జనగణన, డీలిమిటేషన్ గురించి అంత గట్టిగా చెప్పినవారు ఇప్పటివరకు ఆ పని పూర్తి చేయనేలేదు. దాదాపు మూడేళ్లవుతున్నా డీలిమిటేషన్ కమిషన్ ను నియమించలేదు. జనగణన పూర్తి స్థాయిలో ప్రారంభమే కాలేదు. అవేమీ చేయకుండా ఇప్పుడు పార్లమెంటు ప్రత్యేక సమావేశం అంటున్నారంటే హఠాత్తుగా వారికేమైనా బోధివృక్షం కింద జ్ఞానోదయం జరిగిందా! ఏతావాతా పరిశీలిస్తే జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో పాలక ఎన్‌డిఎ, దాని మిత్రులు రాజకీయ లబ్ధి పొందడం కోసమే ఇదంతా చేస్తున్నారని స్పష్టమవుతోంది. మహిళా రిజర్వేషన్ చట్ట సవరణ బిల్లుకు మద్దతు ఇవ్వాలని కోరుతూ అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆదివారంనాడు లేఖ రాయడం మరో విచిత్రం! 2029 లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు మహిళా రిజర్వేషన్‌తో నిర్వహించడం అనివార్యమని లేఖలో ప్రధాని పేర్కొన్నారు. ఏప్రిల్ 16 నుంచి పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లుపై చర్చ ప్రారంభించనున్నట్టు వివరించారు. 'మహిళా రిజర్వేషన్ చట్ట సవరణ బిల్లును ఆమోదించే విషయంలో అందరూ ఒకేతాటిపైకి రావాలని కోరేందుకు ఈ లేఖ రాస్తున్నాను. వ్యక్తులు, పార్టీలకు అతీతంగా, మహిళలు, భవిష్యత్తు తరాల పట్ల బాధ్యతను చాటుకునే సందర్భమిది.' అని మోడీ లేఖలో పేర్కొనడం సరే! కేంద్ర ప్రభుత్వం అన్ని రాజకీయ పార్టీలతో సంప్రదింపులు జరిపిందని ప్రధాని ప్రస్తావించినా అది నిజం కాదని కాంగ్రెస్ నేత మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్ల బిల్లు విషయంలో ప్రతిపక్షాలకు అనేక అభ్యంతరాలున్నప్పటికీ బాధ్యతాయుతంగా వ్యవహరించడంతో 2023లో ఏకగ్రీవంగా ఆమోదం పొందిన విషయం మరువరాదు. మహిళా రిజర్వేషన్ చట్ట అమలుకు సంబంధించిన విషయాలు చర్చించేందుకు అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని ప్రతిపక్షాలు కోరుతున్నా ప్రభుత్వం ఇప్పటివరకు ఆ పని చేయలేదు. మరోవైపున 2011 జనాభా ప్రకారం డీలిమిటేషన్ చేయాలనీ, నియోజకవర్గాల సంఖ్య పెంచాలనీ ప్రభుత్వం సరికొత్త ప్రతిపాదనలను ముందుకు తేవడం అభ్యంతరకరం. నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించిన ఎలాంటి వివరాలు వెల్లడించకుండా వాటిని ఏ ప్రాతిపదికన చేస్తారో వివరించకుండానే ఎకాయెకిన చట్ట సవరణకు పూనుకోవడం సర్కారుకు తగని పని. మహిళా రిజర్వేషన్ ప్రక్రియకు జనగణన, నియోజకవర్గాల పునర్విభజన అంశాలతో ముడిపెట్టకుండానే అమలు చేయాలి. ఎందుకంటే నియోజకవర్గాల పెంపు విషయంలో వివిధ రాష్ట్రాలకు అభ్యంతరాలుండడం సహజం. అంతేగాక జనాభా వృద్ధిరేటు విషయంలోనూ రాష్ట్రాల మధ్య చాలా తేడాలున్నాయి. ఇటువంటి అనేక చిక్కులు తలెత్తుతాయి. అసెంబ్లీల ఎన్నికల ఫలితాలు మే నాలుగున వచ్చినా పోలింగ్ ప్రక్రియ ఏప్రిల్ 29తో ముగుస్తుంది. కాబట్టి ఆ తేదీ తరువాత ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించి అన్ని వివరాలు వెల్లడించి రాజకీయ పక్షాల మధ్య ఏకాభిప్రాయం సాధించాలి. అలాగే రాష్ట్ర అసెంబ్లీల నియోజకవర్గాల విభజన, సంఖ్యను పెంచడం వంటి ప్రతిపాదనలున్నందున రాష్ట్ర ప్రభుత్వాలతోనూ సంప్రదింపులు జరపాలి. విస్తృత చర్చల అనంతరం ఏకాభిప్రాయం ద్వారా మహిళా రిజర్వేషన్లను అమలు చేయాలి. సంకుచిత రాజకీయ ప్రయోజనాల కోసం కాకుండా విశాల సమాజ హితం కోసం కేంద్ర ప్రభుత్వం కృషి చేయాలి. అందుకు ప్రజా ఒత్తిడి అవసరం.

## 9 వ రోజు ఆర్టీజన్ కార్మికుల మెరుపు సమ్మె.




నారాయణపేట ఏప్రిల్ 16:(లోకల్ గైడ్ తెలంగాణ)తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ ఆర్టీజన్ కార్మికులు తమ డిమాండ్ల సాధన కోసం సమ్మె లో గురువారం మెరుపు సమ్మె కోనసాగించారు. ట్రేడ్ యూనియన్ లో మద్దత్తు వేసుకున్నప్పటికీ ఎలాంటి భయాలకు పోకుండా మొక్క విశ్వాసం తో తమ లక్ష సాధన కోసం చావో ,రేవో ప్రభుత్వం నేరవేర్చే వరకు సమ్మె విరమించేది లేదని కార్మికులు భీష్మించుకుని కూర్చున్నారు. ప్రభుత్వం భయం పెట్టినా మా న్యాయమైన డిమాండ్లు నేరవేరే లకు ప్రభుత్వం తో శాంతి యూతంగా పోరాడతామని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో టి.వి.ఏ.ఈ. జె.ఏ.సి. డివిజన్ చైర్మన్ నర్సిములు , ఉమ్మడి జిల్లా కన్వినర్ దిల్ దార్.. కో ఛైర్మన్.లక్ష్మీకాంత్, వినోద్ కుమార్, రమేష్ , శ్రీధర్, బాల్ రాజు , ప్రచార కార్యదర్శి జె. వెంకటెష్ , .గుండప్పా, మహమ్మద్ , శశికాంత్ దూలం, తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ పంజాగుట్ట పోలీస్ స్టేషన్లో అడ్వకేట్ సుబ్బారావు పై అమానుషంగా ప్రవర్తించిన సిఐ , అతని సిబ్బందిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి .

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఏప్రిల్ 16 .( లోకల్ గైడ్.). తెలంగాణ ఎస్సీ/ ఎస్టీ అడ్వకేట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పెద్దగుట్ట పోలీస్ స్టేషన్లో బాధితుల పక్షాన కంప్లైంట్ ఇవ్వడానికి పద్దకుడు పంజాగుట్ట పోలీస్ స్టేషన్ కి వెళ్ళిన సుబ్బారావు అని న్యాయవాదిపై పంజాగుట్ట సిఐ బ బ్రీత్ అనలైజర్ టెస్ట్ చేయడం అడ్వకేట్లకు అవమానకరం అడ్వకేట్ ల రక్షణ చట్టం వచ్చి వారం రోజులు కడవకముందే పోలీసుల దురుసు ప్రవర్తనపై తెలంగాణఎస్సీ ఎస్టీ అడ్వకేట్ అసోసియేషన్ తీవ్రంగా ఖండిస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో రోజురోజుకు పోలీసుల ప్రవర్తన మితిమీరి పోతుంది .సామాన్య పౌరులైన అడ్వకేట్లైన ఎవరిపైనైనా వారి యొక్క పోలీసులు ప్రవర్తిస్తున్నారు కాబట్టి అడ్వకేట్స్ పై అవమానకరంగా వ్యాఖ్యలు చేసిన పంజాగుట్ట సిఐ అతని సిబ్బందిపై చట్టరీత్యా చర్య తీసుకోవాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ రాష్ట్ర అధ్యక్షులు మంద నగేష్ డిమాండ్ చేశారు.

## ఎయిర్పోర్టులో విదేశీ కరెన్సీ పట్టివేత

శంషాబాద్, ఏప్రిల్ 16;( లోకల్ గైడ్);శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో విదేశీ కరెన్సీ పట్టివేత ఘటన గురువారం వెలుగు చూసింది. ఎయిర్పోర్ట్ కస్టమ్స్ వివరాల ప్రకారం..క్యాథేఫసిక్ విమానంలో హాంకాంగ్ వెళుతున్న ప్రయాణికుని వద్ద 45 లక్షల విదేశీ కరెన్సీ నీ శంషాబాద్ ఎయిర్పోర్ట్ కస్టమ్స్ అధికారులు గుర్తించారు.ప్రయాణికుని లగేజీ బ్యాగేజ్ ను స్కానింగ్ చేయడంతో విదేశీ కరెన్సీ బయటపడింది.కరెన్సీ ని స్వాధీనం చేసుకున్న అధికారులు విచారణ చేపట్టారు.

## అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో గృహ అగ్నిప్రమాదాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించబడింది.




లోకల్ గైడ్ కామారెడ్డి జిల్లా ఏప్రిల్ 16కామారెడ్డి జిల్లా అగ్నిమాపక అధికారి ఆర్. సిద్ధాకర్ , ఇన్‌చార్జ్ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ ఆర్. రవీందర్ రెడ్డి,అగ్నిమాపక సిబ్బంది కలిసి ఎన్‌జీఓస్ కాలనీని సందర్శించి ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమానికి మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ఇందు ప్రియా కాలనీవాసులు హాజరయ్యారు. గృహ అగ్నిప్రమాదాల నివారణ, వాటిని సమర్థంగా ఎదుర్కొనే విధానాలపై అవగాహన కల్పించబడింది. ముఖ్యంగా ఎల్పీజీ గ్యాస్ వంట గది అగ్నిప్రమాదాలు నూనెతో సంభవించే అగ్నిప్రమాదాలపై ప్రత్యేకంగా వివరించారు."స్టాప్, డ్రాప్ అండ్ రోల్" పద్ధతి, చిన్న అగ్నిప్రమాదాలను నియంత్రించేందుకు బ్లాంకెట్ ఉపయోగించే విధానం వంటి భద్రతా చర్యలను ప్రదర్శించారు. అలాగే ఎల్పీజీ సిలిండర్లను సురక్షితంగా వినియోగించే విధానం, అగ్నిప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన తక్షణ చర్యలపై ప్రాయోగిక సూచనలు అందించారు.కాలనీ నివాసులు చురుకుగా పాల్గొని అగ్నిమాపక శాఖ చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అభినందించారు.అదేవిధంగా ఫైర్ సర్వీస్ వీక్ 2026 సందర్భంగా జిల్లాలోని ఇతర ఫైర్ స్టేషన్ల అధికారులు సిబ్బంది తమ తమ పరిధిలో కూడా ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని జిల్లా అగ్నిమాపక అధికారి సుధాకర్ తెలిపారు.

## ఇంటర్మీడియట్ ఫలితాలలో న్యూక్లియస్ కళాశాల ప్రభంజనం సాధించింది



నంద్యాల:లోకల్ గైడ్ :జూనియర్ ఎంపీసీ విభాగంలో అత్యధికంగా బి ధరణి మరియు కే సాయి ధరణి 470 మార్కులకు గాను 466 మార్కులు సాధించారు. జి పూజిత, టి నవనీత్ కుమార్, ఎస్ అలీషా, పాల్ చక్రధర్ 465 మార్కులు సాధించారు. ఎస్ వెంకట పవన్ జి నాగేశ్వర్ కె విష్ణువర్ధన్ పి సునందన 464 మార్కులు సాధించారు. మొత్తం మీద 31 మంది విద్యార్థులు 460 పై మార్కులు సాధించారు.జూనియర్ బైపీసీ విభాగంలో ఎస్ ఫౌజియ సయ్యద్ సన 455 మార్కులకు గాను 451 మార్కులు సాధించారు. కే వెంకట బిందుప్రియ 449 మార్కులు అలాగే ఎం రిజ్వానా, ఎన్ బాల మౌనిక, పి అర్షియా 448 మార్కులు సాధించారు.మొత్తం మీద 14 మంది విద్యార్థులు 445 మార్కులు పైగా సాధించారు.జూనియర్ ఎం ఇ సి విభాగంలో 500 మార్కులకు గాను పవిత్ర అవెంజలిన్ 495 మార్కులు సాధించి స్టేట్ టాపర్ గా నిలిచారు. మరియు లిఖిత 494 కావ్య కుసుమ 492 సంకీర్తన, చరణ్ 491 మార్కులు సాధించారు.మొత్తం మీద ఐదు మంది విద్యార్థులు 490 పైగా మార్కులు సాధించారుజూనియర్ సీఈసీ విభాగంలో 500 మార్కులకు గాను అత్యధికంగా మయేషా తబసుమ్, కుముదిత 493 మార్కులు సాధించి స్టేట్ టాపర్లు గా నిలిచారు. వివేక్ 486 మార్కులు సాధించారు. మొత్తం మీద నలుగురు విద్యార్థులు 480 మార్కులు పైగా సాధించారు. సీనియర్స్ ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను బి పూజిత , ధరణి లక్ష్మి 989 మార్కులు, డి భాను 987, జి తన్మయి రెడ్డి 986, ఎస్.అస్వక్ 985, ఎస్ అబ్దుల్ వహీద్, వి వెంకట నాగ తేజ,సి మధుసాహితి 982 మార్కులు సాధించారు. మొత్తం మీద ఎంపీసీ విభాగంలో 980 మార్కులు పైగా పదిమంది విద్యార్థులు సాధించారు.సీనియర్ బైపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను ఎస్ రమ్మియా 985, బి మౌనిక 982, కే సురేష్ 979, ఎస్ ఆయేషా 978, ధనుష్క 976 మార్కులు సాధించారు. మొత్తం మీద 970 కి పైగా మార్కులు 8 మంది విద్యార్థులు సాధించారు. సీనియర్ ఎంఈసీ విభాగంలో 1000 మార్కులకు గాను ఆర్ పి ఉత్తేజ్ 965, ఎస్ రోషిని 954 మార్కులు సాధించారు.సీనియర్ సిఈసి విభాగంలో 1000 మార్కులకు గాను జ.ా.= గాయత్రి 950 మార్కులు సాధించారు. ఈ విధంగా అత్యధిక మార్కులకై కృషి చేసిన విద్యార్థులను, కళాశాల అధ్యాపకులను, నాన్ టీచింగ్ సిబ్బందిని కళాశాల కరస్పాండెంట్ మురళీధర్ రెడ్డి, డైరెక్టర్ వాసుదేవరెడ్డి అభినందించారు.

# అభివృద్ధి, సంక్షేమం ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యత...

--- రాష్ట్ర ప్రణాళిక సంఘం చైర్మేన్ జిల్లేల చిన్నారెడ్డి.

రైతులు పంట మార్పిడి పాటించాలి.

--- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి.



వనపర్తి లోకల్ గైడ్ ఎప్రిల్ 16(అంబటిస్వామిప్రతినిధి)అభివృద్ధి, సంక్షేమం తో పాటు ప్రజల భద్రత కూడా ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యత, అందులో భాగంగానే రహదారి భద్రత వారోత్సవాలు నిర్వహణ ఉంటుందని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల్ల చిన్నారెడిథ అన్నారు. గురువారం గోపాల్ పేట తహసీల్ధార్ కార్యాలయ ఆవరణలో 99రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మండల స్థాయి కార్య క్రమంతో పాటు అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమం ప్రారంభానికి ముందు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ పై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందించిన సందేశాన్ని చదివి గ్రామ ప్రజలకు వినిపించారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం కొలువుతీరిన తర్వాత రెండున్నర ఏళ్లలో ప్రజలకు అందించిన సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చదివి వినిపించారు. ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం తో పాటు ప్రజల భద్రత కూడా ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యతని, అందులో భాగంగానే ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో రహదారి భద్రత వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈరోజు సీఎం రేవంత్ నిర్ణయం మేరకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల



కార్యచరణలో భాగంగా జిల్లాలోని అన్ని మండలాల్లో సభలు నిర్వహించుకోవడం జరుగుతుందని చెప్పడానికి సంతోషిస్తున్నానన్నారు. రోడ్డు భద్రత నియమాలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి తమ ప్రాణాలను నిలుపుకోవాలని సూచించారు. అదేవిధంగా, అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాల లబ్ధి చేకూర్చి అభివృద్ధి ఫలాలను అందజేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగం అభివృద్ధికి బాగా ఖర్చు చేస్తుందని, ప్రతి ఒక్కరు తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని ఆయన సూచించారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు ఎంత ఎత్తుకు ఎదిగిన సొంత ఊరిపై మమకారం కలిగి ఉండాలని, సొంత ఊరికి సేవ చేయాలని సూచించారు. అదేవిధంగా రైతులందరూ పంట మార్పిడి విధానాన్ని అవలంబించాలని సూచించారు. కృత్రిమ ఎరువుల అత్యధికంగా వాడకుండా సేంద్రియ ఎరువులను ఉపయోగించి వ్యవసాయం చేయాలని సూచించారు. ప్రస్తుతం పామాయిల్ కు మంచి డిమాండ్ ఉందని రైతులు పంట వేయడానికి ముందుకు రావాలని తెలియజేశారు. పామాయిల్ పంట వేసేవారికి ప్రభుత్వం మంచి ప్రోత్సాహం అందిస్తుందని తెలిపారు. అవినీతి అత్యాశకు పోకుండా ఉన్నంతలో ఆనందంగా జీవితాన్ని గడపాలని విజ్ఞప్తి చేశారు. గ్రామాల్లో బెల్ట్ షాపులు లేకుండా చేయడానికి అందరూ బాధ్యతలు తీసుకోవాలన్నారు.రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు రైతు భరోసా, రైతు రుణమాఫీ, మహిళా శక్తి, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పెన్షన్, ఉచిత చీరల పంపిణీ వంటి కార్యక్రమాలతో ప్రజల మన్ననలను అందుకుంటుందన్నారు. గోపాలపేట్ మండలంలో 3897 మంది రైతులకు గాను మొత్తం రూ. 30.02 కోట్ల రుణమాఫీ చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా 12,637 మంది రైతులకు గాను 23,275 ఎకరాలకు రూ.13.96 కోట్లు పెట్టుబడి సాయం కింద రైతు భరోసాను అందించడం జరిగిందన్నారు. మండలంలో మొత్తం 10,534 రేషన్ కార్డులు ఉండగా, వాటిలో కొత్తగా 962 రేషన్ కార్డులను జారీ చేసినట్లు తెలియజేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా ఈ రెండున్నర ఏళ్లలో ప్రభుత్వం ప్రజలకు ఎలాంటి సంక్షేమ కార్యక్రమాలు అందించింది, ఏ విధమైన అభివృద్ధి చేసింది అనే విషయాలను ప్రజలకు వివరించడమే కాకుండా, ఇంకా ప్రజలకు కావాల్సిన అవసరాలను తెలుసుకునేందుకే ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, గృహ జ్యోతి, రేషన్ కార్డులు, స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టిన పనులను ప్రజలకు వివరించారు. గోపాల్ పేట మండలం విషయానికి వస్తే మండలంలో 408 మందికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. మొత్తం 5088 మంది రైతుల నుంచి 2025-26 ఖరీఫ్ పంట కొనుగోలు చేసి రూ.51.73 కోట్లు రైతుల ఖాతాలో వేయడం జరిగిందన్నారు. 5139 మంది మహిళలకు ఏకరూప చీరలను పంపిణీ చేయడం జరిగింది అన్నారు. 627 మహిళా స్వయం సహాయక సంఘాలకు 1.63 కోట్ల రూపాయల వడ్డీలేని రుణాలు చేయడం జరిగిందన్నారు. పేద ప్రజలు కరెంటు బిల్లు భారాన్ని మోయకుండా ఇబ్బందులను తొలగిస్తూ గృహ జ్యోతి పథకంతో 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందించడం జరుగుతుందని తెలియజేశారు. గ్రామంలో 4316 మంది లబ్ధిదారులు గృహజ్యోతి ఫలాలను పొందుతున్నట్లు తెలిపారు. అరైవ్ అలైవ్ కార్యక్రమం లో భాగంగా ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని గుర్తు చేశారు. హెల్మెట్ ధరించి బైక్ నడపాలని చెప్పారు. ఈ సంవత్సరం జిల్లాలో రోడ్డు ప్రమాదాల కారణంగా 26 మంది మరణించిన విషయాన్ని తెలుపుతూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. రైతులు పంట మార్పిడి విధానాన్ని అవాలంభించాలని సూచించారు. డిఎస్పి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నియమాలను పాటించాలని సూచించారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతను తెలియజేస్తూ కొందరు ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లను పంపిణీ చేయడం జరుగుతున్నట్లు తెలిపారు.

### ---ఆటో డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షా శిబిరం--

అలైవ్ అరైవ్ కార్యక్రమంలో భాగంగా తహసిల్దార్ కార్యాలయంలో ఆటో డ్రైవర్లకు కంటి పరీక్ష శిబిరాన్ని ఏర్పాటు చేయగా ముఖ్య అతిథులు సందర్శించి అందరూ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా పలువురు ద్విచక్ర వాహనదారులకు పోలీసు శాఖ, జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో హెల్మెట్లను పంపిణీ చేశారు. అనంతరం రోడ్డు భద్రత నియమాలను పాటిస్తామని ప్రజలందరితో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా పాలికేపాడు గ్రామంలో బెల్ట్ షాపులను లేకుండా చర్యలు తీసుకుంటున్న సర్పంచ్ బంగారయ్యను ముఖ్య అతిథులు సన్మానించారు . అదేవిధంగా బాల్యవివాహాల నిర్మూలన కోసం ఆర్డీఎస్ ఆధ్వర్యంలో రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో డిటిఓ మానస, మండల ప్రత్యేక అధికారి, డివైస్ ఓ సుధీర్ రెడ్డి, గోపాల్ పే ట సర్పంచ్ స్వప్న, నాయకులు యాదయ్య, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ పంజాగుట్ట పోలీస్ స్టేషన్లో అడ్వకేట్ సుబ్బారావు పై అమానుషంగా ప్రవర్తించిన సిఐ , అతని సిబ్బందిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఏప్రిల్ 16 .( లోకల్ గైడ్.).హైదరాబాద్ పంజాగుట్ట పోలీస్ స్టేషన్ లో అడ్వకేట్ సుబ్బారావు పై ఉమానుషంగా ప్రవర్తించిన సిఐ ,అతని సిబ్బందిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఎస్సీ,ఎస్టీ అడ్వకేట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మంద నాగేష్ డిమాండ్ చేశారు.పంజాగుట్ట పోలీస్ స్టేషన్లో బాధితుల పక్షాన కంప్లైంట్ ఇవ్వడానికి పంజాగుట్ట పోలీస్ స్టేషన్ కి వెళ్ళిన సుబ్బారావు అని న్యాయవాదిపై పంజాగుట్ట సిఐ బ బ్రీత్ అనలైజర్ టెస్ట్ చేయడం అడ్వకేట్లకు అవమానకరం అడ్వకేట్ ల రక్షణ చట్టం వచ్చి వారం రోజులు కడవకముందే పోలీసుల దురుసు ప్రవర్తనపై తెలంగాణఎస్సీ ఎస్టీ అడ్వకేట్ అసోసియేషన్ తీవ్రంగా ఖండిస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో రోజురోజుకు పోలీసుల ప్రవర్తన మితిమీరి పోతుంది .సామాన్య పౌరులైన అడ్వకేట్లైన ఎవరిపైనైనా వారి యొక్క పోలీసులు ప్రవర్తిస్తున్నారు కాబట్టి అడ్వకేట్స్ పై అవమానకరంగా వ్యాఖ్యలు చేసిన పంజాగుట్ట సిఐ అతని సిబ్బందిపై చట్టరీత్యా చర్య తీసుకోవాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ రాష్ట్ర అధ్యక్షులు మంద నగేష్ డిమాండ్ చేశారు.

## జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ స్టేడియం పక్కన నిర్మాణంలో ఉన్న ఇండోర్ స్టేడియం పనులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ గురువారం ఉదయం

పరిశీలించారు.



లోకల్ గైడ్ :కామారెడ్డి జిల్లా ఏప్రిల్ 16.ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించి, జరుగుతున్న పనుల నాణ్యతను అంచనా వేసి, ప్రాజెక్టును నిర్ణీత గడువులో పూర్తి చేయడానికి అవసరమైన మార్గదర్శకాలను సంబంధిత అధికారులకు అందించారు.అలాగే అక్కడ నిర్వహిస్తున్న కబడ్డీ సమ్మర్ కోచింగ్ క్యాంపును సందర్శించి, విద్యార్థులతో కలిసి కబడ్డీ ఆడి వారిని ప్రోత్సహించారు.ఈ ఇండోర్ స్టేడియంలో 4 షటిల్ బ్యాడ్మింటన్ కోర్టులు, యోగా హాల్, ఇండోర్ గేమ్స్ సదుపాయాలు, జిమ్, రైఫిల్ షూటింగ్, స్క్వాష్ కోర్ట్ వంటి ఆధునిక సౌకర్యాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. జిల్లాలో యువతకు క్రీడలు, వినోద కార్యక్రమాలను ప్రోత్సహించేందుకు మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని కలెక్టర్ తెలిపారు. ఇందిరాగాంధీ స్టేడియాన్ని అన్ని రకాల క్రీడా సదుపాయాలతో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఆర్డీవో ఎన్.వై. గిరి, పబ్లిక్ హెల్త్ డీఈ సంతోష్, కాంట్రాక్టర్ ఏజెన్సీ సభ్యుడు వెంకటరమణ, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ యూనివర్సిటీ పాలకమండలి సభ్యునిగా మహమ్మద్ ఘూజి నియామకం



లోకల్ గైడ్ కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 16:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలోని అన్ని విశ్వవిద్యాలయాలకు పాలకమండలి సభ్యులను నియమిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ గారి పేరు మీదుగా రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి డాక్టర్ యోగిత రాణ ఉత్తర్వులను జారీ చేశారు. ఈ ఉత్తర్వుల్లో భాగంగా కామారెడ్డి జిల్లా చెందిన మహమ్మద్ ఘూజిని ఎవశ్రీఖఅస్త్రుఖు ఖఅఅజవతీంఓఎ పాలకమండలి (ఈసీ) సభ్యునిగా నియమిస్తూ జీవో విడుదలైంది.ఈ సందర్భంగా మహమ్మద్ ఘూజి తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి =వఝుత్ష్ట్ర =వఽఎఎ గారికి, ముఖ్యంగా ప్రభుత్వ సలహాదారు గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణ రాష్ట్రం పేరుతో స్థాపించబడిన తెలంగాణ యూనివర్సిటీ ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఉండటం గర్వకారణమని ఆయన అన్నారు. విశ్వవిద్యాలయ అభివృద్ధి కోసం అన్ని రంగాలలో కృషి చేస్తూ, యూనివర్సిటీని ఉన్నత స్థానంలో నిలిపేందుకు అధికారులతో సమన్వయంగా పనిచేస్తానని తెలిపారు.అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వానికి, తెలంగాణ యూనివర్సిటీకి మంచి పేరు తీసుకురావడానికి తన శాయశక్తులా కృషి చేస్తానని మహమ్మద్ ఘూజి స్పష్టం చేశారు.

## బండ్లగూడలో రైల్వే ట్రాక్ విస్తరణతో ఇళ్లు కోల్పోతున్న

-బాధితులకు సహాయం చేయాలి..ఎమ్మెల్సీ అంజి రెడ్డి



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): పఠాన్ చేరు నియోజకవర్గంలోని బండ్లగూడ గ్రామంలో రైల్వే ట్రాక్ పక్కన నివాసముంటున్న పలువురు కుటుంబాలు తమ సమస్యలను తెలియజేస్తూ ఎమ్మెల్సీ అంజి రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ.. రామచంద్రపురం నుండి పఠాన్ చేరు వరకు జరుగుతున్న రైల్వే ట్రాక్ విస్తరణ పనుల కారణంగా తమ ఇళ్లను కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే సంవత్సరాలుగా ఆ ప్రాంతంలో నివసిస్తూ జీవనోపాధి కొనసాగిస్తున్న తమకు ప్రత్యామ్నాయ నివాసం లేకుండా నిరాశ్రయులుగా మారే పరిస్థితి వచ్చిందని వారు తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమకు న్యాయం చేయాలని, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పథకం లేదా ఇందిరమ్మ ఇళ్ల కింద ఇళ్లను కేటాయించాలని కోరారు. బాధితుల సమస్యలను శ్రద్ధగా విన్న ఎమ్మెల్సీ అంజి రెడ్డి వెంటనే స్పందిస్తూ, ఈ విషయంపై రైల్వే శాఖ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. బాధితులకు న్యాయం జరిగేలా ప్రభుత్వంతో పాటు సంబంధిత శాఖలతో చర్చించి తగిన చర్యలు తీసుకునేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా, ప్రజలు ఇళ్లను కోల్పోయే పరిస్థితులలో ప్రభుత్వం మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి పునరావాసం కల్పించడం అత్యవసరమని ఆయన పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు తగిన న్యాయం జరిగే వరకు తన వంతు సహాయం కొనసాగిస్తానని ఎమ్మెల్సీ అంజి రెడ్డి స్పష్టం చేశారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\